# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, నవంబరు 20, 2002

11వ శా. స. **IX** స. వాల్యూం -- IX సంబరు -- 2

శక సంవత్సరము - 1924, కార్తీకం - 29

**THURSDAY, THE 20th NOVEMBER , 2002**

**11 L.A. IX S. VOL-- IX No. - 2**

29- KARTIK , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( తొమ్మిదవ సమావేశము : ఎనిమిదవరోజు )
**బుధవారము, నవంబరు 20, 2002**
సభ ఉ. గం. **8.30** ని. లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు– వ్రాతపూర్వక సమాధానములు
3. జీరో అవర్
4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
5. సభా సమక్షంలో పెట్టిన పత్రము
6. ప్రభుత్వ బిల్లులు
    1. 2002, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

2. 2002, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (రెండవ సవరణ) బిల్లు
3. 2002, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు

( ప్రవేశపెట్టబడినవి )

7. సంతాప ప్రతిపాదన
మాజీ శాసన సభ్యులు శ్రీ ఎల్. నారాయణగారి మృతి పట్ల

8. రవాణా శాఖా మంత్రి స్టేట్‌మెంట్
అనంతపురం జిల్లాలో జరిగిన బస్సు దుర్ఘటన గురించి

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడని అంశము
'' స్మార్ట్ గవర్నెన్స్''ను అమలు చేయుటలో ప్రభుత్వ వైఫల్యం గురించి

10. ప్రకటన
ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

------

## సభా కార్యక్రమము

(సభ ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

( కాంగ్రెసు, బీజేపీ, టీఆర్‌ఎస్ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడ్డారు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- 92వ రాజ్యాంగ సవరణ అమలు జరపాలి. ఎస్‌సి ఎస్‌టిలకు ప్రమోషన్సులో రిజర్వేషన్సు ఇవ్వాలి. హైదరాబాదులో వాళ్లు ధర్నా చేస్తున్నారు.

డా.పి. శంకరరావు :- భారత దేశంలో అన్ని రాష్ట్రాలూ దీన్ని అమలు చేస్తున్నాయి.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం):– 92వ రాజ్యాంగ సవరణ అమలు చేయాలి.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– రాత్రంతా వాళ్లు చలిలో వణుకుతూ ఉన్నారమ్మా.

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్):– ప్రభుత్వం స్పందించాలి. హైదరాబాదును దిగ్బంధం చేశారు.

డా. ఎం. తిప్పేస్వామి (పలమనేరు):– 24 గంటలైంది. ఎస్‌సి, ఎస్‌టిలు నిన్నటి నుంచి చలిలో వణుకుతూ వున్నారు. దయవుంచి ప్రభుత్వానికి చెప్పండి. వారికి ప్రమోషన్సులో రిజర్వేషన్సు ఇవ్వాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– 92వ రాజ్యాంగ సవరణను ఇంప్లిమెంటు చేయాలి.

శ్రీ డి. నాగేందర్ :– వేరే రాష్ట్రాలలో ఇంప్లిమెంటు చేస్తున్నారు. దళితులపై ఈ రాష్ట్ర ప్రభుత్వ సవతి తల్లి ప్రేమ నశించాలి.

డా.ఎం. తిప్పేస్వామి :– ఈ ప్రభుత్వానికి దళితుల పట్ల గౌరవం లేదు. వెంటనే ప్రమోషన్సులో రిజర్వేషన్సు కల్పించాలి.

( శ్రీ నోముల నరసింహయ్య తమ తమ స్థానాలలో నిలబడ్డారు.)

MADAM SPEAKER: Adjournment motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding deviation to the "original concessional agreement" allowed to the management of Kakinada Sea Port Limited to the detriment of the interests of the State, has been disallowed.

There is another adjournment motion given notice of by Sri N. Indrasena Reddy and others regarding non-implementation of Government of India guidelines by the State Government on the rule of reservation for SC and ST employees' promotions in the Government Departments. The same is disallowed.

There is also another adjournment motion given notice of by Sri K. Chandrasekhara Rao and others regarding allocation of 560 tmc of assured water in Krishna river for the projects of Telangana region and the same is disallowed.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి :– రాత్రి నుంచి వచ్చిన వేలాది మంది రాత్రంతా చలిలో వణుకుతున్నారు. కనీసం వారిని కన్నెత్తి చూడలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):– అధ్యక్షా, మొన్ననే ఈ హౌసులో డిస్‌కషన్ జరిగింది. రాజ్యాంగం 92వ సవరణ ప్రకారం దళితులకు ప్రమోషన్సులో రిజర్వేషన్సు కల్పించాలని.

MADAM SPEAKER: Are you going into the subject?

(Interruptions)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఈ అడ్జర్నుమెంటు మోషను దీనికి సంబంధించిందే కాబట్టి ప్రభుత్వం దీనికి జవాబు చెప్పాలి. కాబట్టి ఒక స్టేట్‌మెంటు ఇస్తే ఇబ్బంది లేకుండా ఉంటుంది. దాదాపు 10-15 వేల మంది నిరాహార దీక్షలు, ధర్నాలు చేస్తున్నారు.

మరో అడ్జర్నుమెంటు మోషను కాకినాడ పోర్టుకి సంబంధించింది. దీనిని ఇంతకు ముందు ఇదే హౌసులో "We will take the House into confidence" అని చెప్పారు. అది చేయకుండా చూశారు. నేను సబ్జెక్టు లోకి పోవడం లేదు. చాలా ప్రాముఖ్యత కలిగిన సమస్య ఇది. కానిస్టిట్యూషను 92 వ సవరణకు సంబంధించి స్టేట్‌మెంటు ఇస్తే సరిపోతుంది. దీనికి సంబంధించి అడ్జర్నుమెంటు మోషనులో గాని, వేరే ఏదైనా రూపంలో గాని, మీ ఇష్టం వచ్చిన ఫాంలో గాని, 304లో గాని తీసుకోమని 3 రోజుల క్రితం నోటీసు ఇవ్వడం జరిగింది. మాకు 304గా లిస్ట్ అయింది. దీనికి సంబంధించిన నోటీసు ఇచ్చింది పోయిన సోమవారం నాడు. గడచిన వారం రోజులుగా లిస్టు అవుతోంది గానీ, it has not seen the light of the day. స్మార్ట్ గవర్నమెంటును తీసి వేసి, దాని కంటే ప్రాముఖ్యత కలిగింది కాబట్టి కాకినాడ పోర్టు అంశాన్ని మా 304గా తీసుకోమని చెప్పాము. ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు. మీ దృష్టికి తెస్తే "I will call all the Floor Leaders and talk to them" అని చెప్పారు. ఒక్క తెలుగుదేశం వారు తప్ప మిగిలిన ఫ్లోర్ లీడర్సు అందరూ ఒప్పుకున్నారు. అందరూ ఒప్పుకున్నాక కాకినాడ పోర్టు కు సంబంధించి 304 రాకపోవడం తప్పు. ఈ రోజైనా ఈ గవర్నెన్స్ ను తీసివేసి, మా కోటాగా 304 గా తీసుకోవాలి. 400 కోట్ల నుంచి 500 కోట్ల రూపాయలకు సంబంధించిన విషయం ఇది. హౌసును కాన్ఫిడెన్సులోకి తీసుకుంటామని పోయిన డిసెంబరు సెషనులో చెప్పారు. కాబట్టి ఈ హౌసును కాన్ఫిడెన్సులోకి తీసుకోవాలి. దీనికి సంబంధించి 304లో డిస్కస్ అనుమతించమని కోరుతున్నాను.

ఉ.8.40

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి లకు 92వ రాజ్యాంగ సవరణను అమలు చేయాలని, ప్రమోషన్సులో రిజర్వేషన్సు పాటించాలని మేము అడ్జర్నుమెంటు మోషను ఇచ్చాం. ఈరోజు వేలాది మంది చలిలో అసెంబ్లీకి దగ్గరలో జగ్‌జీవన్‌రాం విగ్రహం వద్ద ఉన్నారు. మొట్టమొదటిసారిగా కేంద్రప్రభుత్వం ఇంతకు ముందు ఏ గవర్నమెంటూ చేయని విధంగా చేసింది. దానిని ఇంప్లిమెంటు చేయమని చెబుతున్నాం. ఇది కొత్త విషయం కాదు. అన్ని దళిత సంఘాలూ వచ్చి కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డెసిషన్‌ను ఇంప్లిమెంటు చేయాలి. ఇంతకన్న ఇంపార్టెంటు ఇష్యూ వేరే ఏం లేదు. వేలాదిమంది రోడ్సు మీద ఉన్నపుడు ఇంకో సమస్య చర్చించడం మంచిది కాదు. వారు నిద్రాహారాలు లేకుండా ఉన్నారు. ముందు దీనిని తీసుకుని, ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చ చేయాలని డిమాండు చేస్తున్నాం. వెంటనే టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్ధిపేట):- అధ్యక్షా, వారిచ్చిన దానిని సమర్థిస్తున్నాను. తప్పకుండా ప్రభుత్వం దీనిని పరిగణనలోకి తీసుకోవాలి. చర్చించవలసిన అవసరం ఉంది. We are governed by the Constitution of India. ఇంద్రసేనారెడ్డి గారు, మరొకళ్లు ఇచ్చినా it has to be. చాలా ప్రాముఖ్యం కలది. కాబట్టి తప్పకుండా రియాక్టు అయి, ప్రభుత్వం స్టేట్‌మెంటు ఇవ్వవలసిన అవసరం ఉంది.

MADAM SPEAKER: I know what is important and what is not important.

SRI K. CHANDRASEKHARA RAO: I don't want to waste the time of the House. Once it comes to the House it becomes the property of the House. Every member has a right to comment on that.

మేము ఇచ్చిన అడ్జర్నుమెంటు మోషను కృష్ణా జలాలకు సంబంధించి ట్రిబ్యునల్ ముందుకు ప్రభుత్వం పోతున్నదని స్పష్టంగా వచ్చింది. శాసనసభ సమావేశాలు జరుగుతున్నపుడు ఖచ్చితంగా సభను కాన్ఫిడెన్సు లోకి తీసుకోవాలి. శాసనసభను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వానికి కంప్లయింటు ఇస్తామంటే ప్రభుత్వం ఏకపక్ష విధానం అవుతుంది. శాసనసభ సమావేశం జరుగుతోంది కాబట్టి కృష్ణాజలాల విషయంలో ట్రిబ్యునల్‌కు పోకముందే శాసనసభలో చర్చ జరగాలని డిమాండు చేస్తున్నాము. ప్రభుత్వం స్పందించాలి.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్)ః– అధ్యక్షా, దళితులకు సంబంధించిన విషయంలో నేనిప్పుడే వారి వద్దకు వెళ్లి వచ్చాను. ప్రభుత్వం డెలిగేషను తీసుకోలేదు. వారు వివక్షతకు గురి అవుతున్నారు. ప్రమోషన్సులో వారికి రిజర్వేషన్సు ఇచ్చే విషయంలో మనం ఆలోచించి వారికి వర్తింపచేయడానికి ఒక స్టేట్‌మెంటు ఇవ్వమని కోరుతున్నాను.

SRI Y. RAMAKRISHNUDU: Madam, at the outset, I would like to say that if any issue has to be discussed on the Floor of the House we are ready to discuss it provided we follow the rules and traditions. Following the rules and traditions, we have no objection to discuss any issue. రెండవది, ఈ రూల్ ఆఫ్ రిజర్వేషనుకు సంబంధించినంత వరకూ, ముఖ్యమంత్రి గారు, హోం మినిస్టరు గారు రాత్రి పదిన్నర అయిపోయింది వచ్చేసరికి, అందువల్ల వీలు పడలేదు. Already we have sent a message to the agitators to send a delegation and to represent to the Government. We will take representation and we will take the views of the Hon'ble Members. We will get it examined in detail. We will get it examined in detail because it needs to be examined. We are also concerned with it. It needs to be examined. We will see what best we can do for the weaker sections.

(Interruptions)

శ్రీ పి. లక్ష్మయ్య (పర్చూరు)ః– అన్నిటి కంటే ముందున్నాం అని చెబుతారు ఈ ప్రభుత్వం. మేము కొత్తది అడగటం లేదు.

డా. కె. లక్ష్మణ్ ః– మిగతా రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు.

SRI P.LAKSHMAIAH: Let the Government take immediate action.

DR. M.THIPPESWAMY: This is our right. They must implement it.

SRI Y. RAMAKRISHNUDU: I request the Hon'ble Members to hear what I am saying. There is an enabling provision made by the Government of India for the States. It was left to the States to provide all types of reservations in promotions. So, I told categorically that it needs to be examined in detail and we will get it examined and we will come before the House. Then they can raise certain issues. We will also positively look into them. Definitely we will examine and we will see what best can be done. We are not against it. ఇంకో విషయం చెప్పాలి. మనం చూస్తున్నాం. కాంగ్రెసు పార్టీ తరపున అడ్జర్నుమెంటు మోషను ఇచ్చారు. కాని వారు ప్రయారిటీస్ నిర్ణయించుకొనేటప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషనుకు ప్రయారిటీ ఇవ్వకుండా కాకినాడ పోర్టుకిచ్చారు. అదే విధంగా వాళ్ల గవర్నమెంటు ఉన్నపుడు "merit cannot be casuality for the case of promotions" అని చెప్పారు. వాళ్లు నిర్ణయం తీసుకోలేదు. ఈ రోజు రిజర్వేషన్సు గురించి వాళ్లు మాట్లాడే పరిస్థితి వస్తే వేరే చెప్పే పరిస్థితి లేదు. Government is for that. We will get it examined in detail. We will see what best we can do. Whatever decision is taken, we will implement it.

**ఉ 8 . 50**

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, చాలా క్యాజుయల్‌గా గవర్నమెంట్ రిప్లయి చెబుతోంది . గవర్నమెంట్ ఈ విధమైన పద్ధతితో మాట్లాడడం చాలా తప్పు . ఎడ్జర్నమెంట్ మోషన్ మేము కాకినాడ పోర్టుపై ఇచ్చాము దీనిపై ఇవ్వలేదని మంత్రిగారు మాట్లాడుతున్నారు . మంత్రిగారూ, ఈ హౌస్‌లో నాలుగు రోజుల క్రితం జరిగిన విషయాలు మీకు తెలుసా అని అడుగుతున్నాను . నాలుగు రోజుల క్రితం హౌస్‌లోనే వున్నారు . అయితే హౌస్‌లో వుండి చెవులు మూసుకుని వున్నారా ? ఈ హౌస్ లో 4 రోజుల క్రితం చాలా క్యాటగరికల్‌గా, చాలా గట్టిగా, కానిస్టిట్యూషన్ లో 92వ సవరణ ప్రకారం దళితులకు సంబంధించిన రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని చాలా గట్టిగా 304 లో అడిగాము . ప్రభుత్వం ఆ రోజు రెస్పాండ్ కాలేదు . ఇప్పుడయినా అడుగుతున్నాము . వారంతా చలికి వెరవకుండా వేలాదిమంది ధర్నా చేస్తున్నారు . కాబట్టి ఇప్పుడయినా దీనికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఇవ్వాలని అడుగుతున్నాను . రాజ్యాంగాన్ని ఇంప్లిమెంట్ చేయాలని అడుగుతున్నాను . ఇప్పటికి 15 రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ అయింది కాబట్టి ఇంప్లిమెంట్ చేయాలని అడుగుతున్నాము .

**( శ్రీ కె విద్యాధర రావు మాట్లాడడానికి ప్రయత్నించారు )**

ఎగ్జామిన్ చేయడానికి ఎన్నిరోజులు పడుతుంది ? 15 రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ అయింది . దేశమంతా ఇంప్లిమెంట్ చేసినా, ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది మనం ఇంప్లిమెంట్ చేయడానికి అని అడుగుతున్నాను . Is it not casual way of reply or a callous way of reply ? ఇప్పుడు కూడా అడుగుతున్నాము . రెండవ అంశం దీనికి సంబంధించిన స్టేట్‌మెంట్ వెంటనే ఇవ్వండి . రిజర్వేషన్ అమలుచేస్తున్నారా లేదా అనేది నిర్ద్వంద్వంగా చెప్పండి . దీనికి ఒక కాల పరిమితి పెట్టండి . డెలిగేషన్ ను పిలుస్తున్నారు అని అంటారు ఏమిటి ? డెలిగేషన్‌తో మాట్లాడవలసిన అవసరం ఏమిటి ? నిన్నటి నుండి ఏమి చేస్తున్నారు ? కానిస్టిట్యూషన్ ఇంప్లిమెంట్ చేయాలంటే డెలిగేషన్‌తో మాట్లాడుతాము అంటారు . All that we are asking is let the Constitution be implemented. రాజ్యాంగాన్ని చట్టపరంగా ఇంప్లిమెంట్ చేయడానికి డెలిగేషన్‌తో మాట్లాడవలసిన అవసరం లేదు .

రెండవది కాకినాడ పోర్టు కు సంబంధించి ఎడ్జర్నమెంట్ మోషన్ ఎందుకు ఇవ్వవలసి వచ్చింది అంటే గడచిన రెండు రోజులుగా శుక్రవారం నుండి అడుగుతున్నాము . But it has not seen he light of the day. దీనికి సంబంధించి వెంటనే స్టేట్‌మెంటు ఇవ్వాలి . Are there not precedents ? మాకు సంబంధించిన 304 ఎప్పుడో లిస్ట్ అయింది . పోయిన సోమవారం ఇచ్చినదానికి బుధవారం నాడు లిస్ట్ అయింది . ఈ హౌస్‌లో ఏమి మాట్లాడాలి, ఏ సబ్జక్టు మీద మాట్లాడాలి అనేది వాళ్ల పర్మిషన్ తీసుకుని వారు ఒప్పుకున్న సబ్జక్టు మీద మాట్లాడడానికి మేము వచ్చామా ?

SRI K.VIDYADHAR RAO:Madam Speaker, Hon'ble Leader of the Opposition has mislead the House. కాంగ్రెస్‌వారికి రాజ్యాంగం గురించి మాట్లాడే అధికారం ఎక్కడ ఉంది . రాజ్యాంగాన్ని కాలరాస్తూ, దళితుల అధికారాన్ని కాలరాస్తూ, రాజ్యాంగాన్ని ఇంప్లిమెంట్ చేయనివారు, దీని గురించి ఈరోజు మొసలికన్నీరు కార్చడానికి ఉన్నారు .

**( Interruptions from Congress Benches )**

I am not yielding. We have listened with lot of patience when the Leader of the Opposition was speaking. let us please show patience.

Madam Speaker, there are two issues involved in this. The subject matter was given notice under Rule-304. Madam, You are aware as to what the Rule-304 really communicates. The Leader of the Opposition is not aware of it, because he simply seems to change his stand.

Madam Shankar Rao was Minister here, Ponnala Laxmaiah was the Minister here. My good friend Mr. MV Mysura Reddy was also a Minister. At that time Sri Samarasimha Reddy went on record and told that merit cannot be casuality for Rule of Reservation.

Madam Speaker, we will not either violate or deviate from the Rule of Reservation. మేము క్యాబినెట్ మీటింగ్ పెట్టినపుడు, అధికారి డిలే చేసినందువలన, సుప్రీంకోర్టులో అపీల్ చేయడానికి డిలే అయిందని ముఖ్య మంత్రిగారు స్పష్టంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు . దీనిపై చర్య తీసుకోవాలని కూడా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు అని స్పష్టంగా చెప్పాము . అగ్రికల్చర్ ఆఫీసర్స్ నియామకంలో కంట్రాక్టు బేసిస్ మీద కూడా రిజర్వేషన్ పాటించాలని స్పష్టంగా ముఖ్యమంత్రిగారు చెప్పారు . క్యాబినెట్ డెసిషన్ తీసుకుని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పి ప్రభుత్వ వైఖరి స్పష్టం చేసిన తరువాత నాలుగు రోజుల క్రితం చర్చించాము . దీనిని మేమే రెయిజ్ చేశామని మొసలికన్నీరు కార్చడం ఎంతవరకు సమంజసం ? With regard to Rule of Reservation this Government is very clear. There shall be no deviation from that. We will definitely protect the interests of Scheduled Castes, Scheduled Tribes and Backward Classes. There is no going back from that. Now, the Hon'ble Minister for Legislative Affairs has gone on record to say " yes, there has been a direction and we will examine it and come out in a proper shape and see that it will be implemented. So, one can not suo-motu make a statement as demanded by the Hon'ble Leader of the Opposition. I would also like to appeal to my BJP friends to please understand about this Government's commitment for the welfare of the Scheduled Castes, Scheduled Tribes and Backward Classes.

( ఇంటరప్షన్స్ )

గౌరవ అపోజిషన్ లీడర్ ఇప్పుడు చెప్పారు . మా గవర్నమెంట్ మ్యాటరాఫ్ అర్జెంట్ ఇంపార్టెంట్ క్రింద 304 ఇచ్చామని అన్నారు . ఇప్పుడు ఇది ఇంపార్టెంట్ కాదు . దీనికంటే ఇంపార్టెంట్ కాకినాడ పోర్టు దీనిని మార్చుకుంటున్నాము అన్నారు. They have to decide their priorities. But they are in a confused state of mind They can not give notice for one subject and withdraw the same according to convenience. Just they can not change their stand as they like it.

Madam, Rule-304, permit matters having urgent public importance to be raised on the Floor of the House. Is Kakinada Port of recent occurrence ? Let him go through the rules first. Madam Speaker, the Leader of the Opposition does not know the priorities and always try to withdraw the notices as and when he likes.

Madam Speaker, you are aware, last time also notices were given on various issues and were subsequently withdrawn as per their convenience and were replaced by other issues. If they want to go into those details, I am prepared for the discussion. Certainly, that will expose the nature of the Congress Legislature Party.

డా పి శంకర రావు ః మా పేరు తీసుకున్నారు అధ్యక్షా .

శ్రీ పి లక్ష్మయ్య ః మా పేరు తీసుకున్నారు అధ్యక్షా . దానికి మీరే సాక్ష్యం .

మేడమ్ స్పీకర్ ః మీరంతా అక్కడ వున్నారు అని చెప్పారు .

శ్రీ పి లక్ష్మయ్య : 1997 లో సెంట్రల్ గవర్నమెంట్ రాజ్యాంగబద్ధంగా ఏమి చేయాలో డైరెక్షన్ ఇచ్చింది . ఈ హౌస్‌లో మీరు కూడా అధ్యక్షస్థానంలో వునారు . ఈ సమస్య వస్తే ఇక్కడ మంత్రిగారు ఏమి చెప్పారో అర్థం చేసుకోవాలి . మా మిత్రుడు విద్యాధర రావుగారు కేంద్రప్రభుత్వం నుండి రాజ్యాంగబద్ధంగా సంక్రమించవలసిన అవకాశాలు 97 నుండి ఉంటే ఈ రోజు మీ మంత్రిగారు 17 రాష్ట్రాలు ఇంప్లిమెంట్ చేసిన తరువాత కూడా మీరు చేయకపోతే, మీరు స్పందించడంలేదు అంటే తప్పుదోవ పట్టించే కార్యక్రమంలో వేరే రకంగా మార్చడానికి మీరు ఎంత సిద్ధహస్తులో తెలుస్తున్నది . ఈ విషయంలో ప్రతిసారి ఈ రకంగానే చేస్తున్నారు . 304 విషయంలో చర్చించాము . చర్చించిన తరువాత కూడా స్పందించకపోతే ఏమి న్యాయమంటారు చెప్పండి ?

శ్రీ కాగిత వెంకట రావు (మల్లేశ్వరం): గవర్నమెంట్ ఫరంగా చెప్పింది . డెసెలౌ చేశారు . దీనిపై ప్రాపర్‌గా ఎగ్జామిన్ చేసి తీసుకుంటామని చెప్పారు . డెలిగేషన్ కూడా ముఖ్యమంత్రిగారితో, మంత్రిగారితో మాట్లాడడానికి, సమాచారం ఇవ్వడం జరిగింది . గవర్నమెంట్ క్లియర్‌గా చెప్పారు . ఇప్పుడు ఎజెండా ప్రకారం పోదాము .

**ఉ. 9.00**

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : సెంట్రల్ గవర్నమెంట్ తీసుకొచ్చిన అమెండ్‌మెంట్‌కు సంబంధించి ఇచ్చిన సర్క్యులర్‌ను చూడండి.

డా. పి.శంకర్‌రావు : అధ్యక్షా, 16 రాష్ట్రాలు మొత్తం భారత దేశంలో దీనిని ఇంప్లిమెంట్ చేస్తున్నపుడు, అందరికీ ఆదర్శమని చెప్పుకునే ఈ ప్రభుత్వం ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదు ? 1961లో సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ అమెండ్‌మెంట్ తీసుకొచ్చారు. ఆ విషయం వీరికి తెలియాలి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : 1997లో కాంగ్రెస్ బలపరిచిన యునైటెడ్ ఫ్రంట్ దీనిని పక్కన పడేసింది, తొక్కి పడేసింది. వాజ్‌పాయ్‌గారు అధికారంలోకి వచ్చిన తరువాత బి.జె.పి. ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో 92వ అమెండ్‌మెంట్‌ను తీసుకొచ్చి సర్క్యులర్ ఇచ్చింది. చాలా రాష్ట్రాలు దీనిని ఇంప్లిమెంట్ చేసాయి కాని మన ప్రభుత్వం దీనిని ఇంప్లిమెంట్ చేయలేదు. కేంద్ర ప్రభుత్వం 92వ అమెండ్‌మెంట్‌కు అనుకూలంగా ఇచ్చిన సర్క్యులర్ పరిగణనలోకి తీసుకుని మేము ఇంప్లిమెంట్ చేస్తామని ప్రభుత్వాన్ని చెప్పమనండి. మాకు వేరే అస్యూరెన్స్ అవసరం లేదు. ఇందులో ఎగ్జామిన్ చేసేది ఏముంది ? కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది, మిగతా రాష్ట్రాలు ఇంప్లిమెంట్ చేస్తున్నాయి. మన రాష్ట్రం కూడా అమలు చేయాలని కోరుతున్నాము. లక్ష్మయ్య గారు క్రెడిట్ తీసుకోవాలని మా గవర్నమెంట్ చేసిందని చెబుతున్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ చేయలేదు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాతనే దళితులకు రిజర్వేషన్స్ విషయంలో టైమ్ ఎక్స్‌టెండ్ చేయడంలో కాని, ఇంప్లిమెంట్ చేయడంలో కాని చిత్తశుద్ధి చూపించింది. వారు అది గ్రహించాలని కోరుతున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి (కమలాపురం): స్పీకర్ మేడమ్, మంత్రిగారు ఎందుకు మా పేర్లు తీసారో నాకు అర్థం కాలేదు. ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ కల్పించడం అనేది ఇక్కడి సబ్జెక్ట్. దానికి సరియైన సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఈ జి.ఒ. ఇస్యూ చేసింది 21-1-02 నాడు. పెద్దల అమావాస్యకు పీర్ల పండుగకు ముడి వేస్తున్నారు వారు మా పేర్లు తీసి. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్స్ విషయంలో ఏమి చేసిందో మాకు వారు చెప్పవలసిన అవసరం లేదు. ఇది తాతకు దగ్గులు నేర్పినట్లుగా వుంది. తెలుగుదేశం కాని, బి.జె.పి. కాని మాకు చెప్పవలసిన అవసరం లేదు. ఎస్.సి./ఎస్.టి.లకు అర్హత కల్పించింది ఎవరనేది దేశం మొత్తం మీద వారికే తెలుసు. ఉద్యోగావకాశాలు కల్పించిన తరువాతనే ప్రమోషన్లు వస్తాయి. ఉద్యోగాలు వచ్చాయి

కాబట్టే వారు ప్రమోషన్లు అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ మార్చిన తరువాత ఈ ప్రభుత్వం ఏమి చేయాలో, ఏమి చెయ్యబోతోందో అది చెప్పాలి కాని, సమస్యను పక్కదారి పట్టించడం న్యాయం కూడా కాదు.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : నేను క్లారిఫై చేస్తాను, తరువాత మీరు మాట్లాడండి. ఎస్.సి., ఎస్.టి.లకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ కల్పించడం గురించి 4 అమెండ్‌మెంట్స్‌ను ఇవ్వడం జరిగింది. 77వ రాజ్యాంగ సవరణ 1995లో వచ్చింది. 81వ రాజ్యాంగ సవరణ 9-6-2000 నాడు, 82వ రాజ్యాంగ సవరణ 8-9-2000 నాడు, అదే మాదిరిగా 85వ రాజ్యాంగ సవరణ 4-1-2002 నాడు వచ్చాయి. ఈ 4 అమెండ్‌మెంట్స్ ఎనేబ్లింగ్ క్లాజులు. దీనిని కాన్‌స్టిట్యూషన్‌లో పెట్టడానికి అవకాశం కల్పించింది.

ఒక అమెండ్‌మెంట్ రిలాక్సేషన్ ఇవ్వడం గురించి, ఒక అమెండ్‌మెంట్ స్టేట్స్‌ని ఎనేబుల్ చేయడం గురించి, ఒక అమెండ్‌మెంట్ కాన్‌సీక్వెన్షియల్ సీనియారిటీ ఇవ్వడం గురించి, ఒక అమెండ్‌మెంట్ బాక్‌లాగ్ వేకెన్సీలు అన్నీ మిగతా వాటితో కలుపుకుంటూ, డిస్టింక్ట్ గ్రూప్‌గా వేరేగా పెట్టాలని ఇవ్వడం జరిగింది. దాని మీద మేమందరమూ కూర్చుని సవివరంగా చర్చించి we will take a decision on that. ఎందుకంటే చరిత్రను ఒకసారి చూసుకోవాలి.

ఈ రాష్ట్రానికి దామోదరం సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా వుండగా ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ ఇవ్వడానికి వీలు లేదని నిర్ణయం 1962లో తీసుకున్నారు. ఆ నాటినుంచి ఈనాటి వరకూ ప్రమోషన్స్‌లో రిజర్వేషన్లు ఇవ్వకుండా, ఎక్కడా లేనిది ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలని జి.ఒ. ఇష్యూ చేస్తే, దానిని ఒక యు.ఒ. నోట్ ద్వారా సూపర్‌సీడ్ చేసి అడ్డుకుని, దళితులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్లు కల్పించకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీయే. వారికి నైతిక హక్కు లేదని మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ దేశానికి స్వాతంత్ర్యం రాకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీయే అని చెప్పగలుగుతారు పుష్పరాజ్ గారు. సమర్థులు, ఘటనాఘట సమర్థులు పుష్పరాజ్ గారు కాని, విద్యాధర రావు గారు కాని, ఇంద్రసేనారెడ్డి గారు కాని.

**(ట్రెజరీ బెంచెస్‌చే అంతరాయం)**

నేను అడుగుతున్నాను, భారత రాజ్యాంగం ద్వారా దళితులకు రిజర్వేషన్లు కల్పించినపుడు వీరు పుట్టారా ? ఒకవేళ పుట్టి వుంటే కనీసం నిక్కర్లు అయినా వేసుకున్నారా అని అడుగుతున్నాను.

**(తిరిగి అంతరాయం)**

దళితులకు రిజర్వేషన్లు వచ్చాయి అంటే, మహాత్మా గాంధీగారి నాయకత్వంలో, జవహర్‌లాల్ నెహ్రూ గారి నాయకత్వంలో, అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో రాజ్యాంగ రచన కార్యక్రమం జరిగింది అవునా కాదా అనేది ఒప్పుకుంటారా లేదా ? సరే, అది మీ ఇష్టం. ఈ మధ్య కాలంలో ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కాని ఉద్యోగాలలో రిజర్వేషన్స్‌తోపాటు ప్రమోషన్స్‌లో కూడా రిజర్వేషన్లు కల్పించాలా లేదా అనే మాట కొంత వరకూ నలిగిన మాట వాస్తవం. సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఇది వెంటనే కావాలని అనుకున్నారు. ఉద్యోగాలలో కల్పించడం వరకూ కరెక్టే. కాని ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు అమలు పరచాలనే దాంట్లో అవును, కాదు అని కొంత నలిగిన మాట వాస్తవం, నేను కాదని అనడం లేదు. అయితే అప్పుడు ఫార్వర్డ్ క్లాసెస్‌కు సంబంధించిన ఉద్యోగస్తులు కోర్టుకు వెళ్లారు. మధ్యలో నలిగిన తరువాత కొంత ఆగిపోయింది. కాంగ్రెస్ పార్టీకి దళితుల పైన ప్రేమ వుందా లేదా అనే విషయాన్ని గురించి పుష్పరాజ్ గారు కాని, విద్యాధర రావు

గారు కాని, భారతీయ జనతా పార్టీ వారు కాని మాకు సర్టిఫికెట్ ఇవ్వవలసిన అవసరం లేదు. మీ సర్టిఫికెట్‌తో మేము బ్రతకడం లేదు. దానికి చరిత్ర వుంది, చరిత్ర చెబుతోంది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ ఒకే రకమైన పద్ధతులలో వున్నాము.

ఇప్పుడు సమస్యల్లా, విమర్శలు, ప్రతి విమర్శలూ కాదు. రాజకీయాలలోకి పోవద్దు. రోడ్ల మీద దళిత ఉద్యోగులు 1998వ సంవత్సరంలో చేసిన రాజ్యాంగ సవరణను మాకు ఇంప్లిమెంట్ చేయండని అడుగుతున్నారు. 15 రాష్ట్రాలలో ఇది ఆల్‌రెడీ ఇంప్లిమెంట్ అవుతోంది. మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రంలో కూడా పెద్దఎత్తున అమలు చేస్తున్నారు, నేను చెప్పవలసిన అవసరం లేదు. దీనికి పరిశీలన అవసరం లేదు. Straight away the Government can categorically assure the House on that. ఇప్పుడు లీగల్ కాంప్లికేషన్లు లేవు, కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ జరిగింది, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఉ.9.10

దశాబ్దాలుగా హైకోర్టుల్లో, సుప్రీమ్‌కోర్టులో నలిగిన వ్యవహారం ఇప్పుడు పూర్తిగా క్లియరైనది. రాజకీయాల్లోకి పోవాల్సిన పని లేదు. మీరు దీన్ని వెంటనే యింప్లిమెంట్ చేస్తారా ? లేదా? చేస్తామని మీరంటే ఎప్పటిలోపు చేస్తారో ఖచ్చితమైన తేదీ చెప్పండి. ప్రమోషన్స్‌లో తప్పక రూలాఫ్ రిజర్వేషన్‌ని పాటిస్తామని స్పష్టమైన హామీ సభకి ఇవ్వాల్సిన అవసరం ఉంది.

కాకినాడ పోర్టుకి సంబంధించి, విద్యాధరరావు గారు కన్ఫ్యూజ్‌అయ్యారో, మేము కన్ఫ్యూజ్ అయ్యామో వారే చెప్పాలి. మేము కన్ఫ్యూజ్ కావడమేమిటి అధ్యక్షా. 'స్మార్ట్ గవర్నెన్స్' ఈ రోజైనా మాట్లాడదాము. మీరు శాసన సభను చాలా తక్కువ రోజులు సమావేశపరుస్తున్నారు. మరో నాలుగురోజుల పాటు సమవేశాలను పొడిగించండి. మాకు అభ్యంతరం లేదు. కాకినాడ పోర్టుకి సంబంధించి నాలుగైదు వందల కోట్ల రూపాయలు కన్సెషన్స్ క్రింద ఇచ్చినట్లు మా దృష్టికి వచ్చింది. స్మార్ట్ గవర్నెన్స్ గురించి మేము నోటీస్ ఇచ్చాము. ఈ రోజు వరకు చర్చకు రాలేదు. This is of recent occurrence in our view. ఈ కార్యక్రమం జరిగింది. This is our right. 304 నిబంధన క్రింద చర్చించడం అనేది మా రైట్. వారి దయాదాక్షిణ్యాల క్రింద మేము ఇక్కడ లేము. గడచిన మూడు సంవత్సరాల్లో చాలాసార్లు ఈ విధంగా మార్చారా లేదా? అటువంటి అవకాశం ఈ హౌజ్ ఇచ్చిందా? లేదా? 304 నిబంధన క్రింద పోయిన వారంలో ఇచ్చాము. పోయిన వారం డిస్కషన్‌కి వస్తే సమస్య ఉండేది కాదు.

మేడమ్ స్పీకర్ :– అందరూ సహకరించి ఉంటే, 304 నిబంధన క్రింద ఉన్న అన్ని అంశాలు చర్చించేవారము. సమావేశాలు ముగియడానికి మరో రెండు రోజులు ఉన్నాయి. కాబట్టి you will get an opportunity.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అందరూ సహకరించారు. స్మార్ట్ గవర్నెన్స్ అంశాన్ని తీసుకొంటే, కాకినాడ పోర్టు అంశం will not see the light of the day at least till the next session. ఇక్కడ డిస్కస్ చేయడానికి అవకాశం రాలేదు కాబట్టి, స్మార్ట్ గవర్నెన్స్‌ని శుక్రవారము తీసుకోండి. ఈ రోజు మాత్రం ఈ అంశాన్ని తప్పక డిస్కొషన్‌కి తీసుకోవాలి. మా 304 నిబంధన క్రిందే తీసుకోవాలని అడుగుతున్నాము. దీనికి సంబంధించిన నోటీస్‌ని మూడు రోజుల క్రితమే ఇచ్చాము. ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్స్ యింపిమెంటేషన్స్‌కి సంబంధించిన స్టేట్‌మెంట్‌ని కూడా ఇప్పుడే ఇవ్వాలని కోరుతున్నాను.

డా. కె.లక్ష్మణ్ :– మేడమ్ స్పీకర్, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల ప్రతినిధులందరూ తమ న్యాయమైన కోర్కెల సాధన నిమిత్తం గత 24 గంటలుగా నిద్రాహారాలు మాని, చలికి వణుకుతూ నిరసన కార్యక్రమం చేస్తున్నారు. దీని ప్రాధాన్యత గుర్తించి ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్స్‌ని యింప్లిమెంట్ చేయాలని భారతీయ జనతాపార్టీ తరఫున అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఈ అంశాన్ని ప్రాధాన్యతాంశంగా గుర్తించి కాంగ్రెస్ పార్టీ సోదరులు ఇప్పుడు చెపుతున్నారు. అనాడు, కాంగ్రెస్ పార్టీ రూలాఫ్ రిజర్వేషన్స్‌ని తీసుకువచ్చినప్పుడు, ఇక్కడ కూర్చున్న వారు నిక్కర్లైనా

వేసుకొన్నారా అని అడిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో దశాబ్దాలుగా అధికారంలో ఉంది. ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్స్‌ని తీసుకువచ్చినప్పుడు, కొన్ని కారణాలవల్ల సుప్రీమ్ కోర్టులో నలుగుతున్నప్పుడు, అధికారంలో మీరు ఉండి కూడా రాజ్యాంగ సవరణ చేసి, ఈ వర్గాలకు న్యాయం చేయాలనే ఆలోచన, తపన మీకు కలిగిందా అని అడుగుతున్నాను. నేడు మీకు మాట్లాడే నైతిక హక్కు ఉందా? మమ్మల్ని ప్రశ్నించే హక్కు మీకు నేడు ఉందా అని అడుగుతున్నాను. ఎన్.డి.ఏ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుప్రీమ్ కోర్టులో లీగల్ కాంప్లికేషన్స్ ఉన్నాయని గ్రహించి రాజ్యాంగ సవరణ చేసి వెంటనే దానిని మూడు మాసాల్లో అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగింది. అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో మూడు మాసాలు గడిచినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాబట్టి వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఈ విషయమై స్పందించాలి. దీనిని రాజకీయం చేయాల్సిన అవసరం లేదు. దళితుల న్యాయమైన కోర్కెలను సాధించాలన్నదే మా తపన. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించాలి. రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలనే విధానానికి స్వస్తి పలకాలి. రాజకీయ లబ్ది కోసం, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడింది ఎవరో ఆ వర్గాలకు తెలుసు. ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలికి వారి న్యాయమైన కోర్కెలను తీర్చడానికి అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలి. ఈ విషయమై మొసలి కన్నీరు కార్చాల్సిన పని లేదు. కేంద్రంలో ఉన్న భారతీయ జనతాపార్టీ రాజ్యాంగాన్ని సవరించి ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్‌ని అమలుచేయాలని అనుకొంటున్నది. ఈ అంశాన్ని ప్రాధాన్యతగా గుర్తించే మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. దీనికి స్పందించి ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్స్‌ని అమలు చేస్తామని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, సోదర శాసనసభ్యులు మాట్లాడిన విషయాల్లో తప్పులు దొర్లాయి కాబట్టి రికార్డులను వెరిఫై చేయాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ :- నేను వెరిఫై చేస్తాను. అన్ని విషయాలు వెరిఫై చేయాల్సినదే.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :-ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్ అమలు చేయాలన్న దానిపై ఏదైతే ఆర్డరు ఇచ్చామో అప్పుడు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది.దీని విషయంలో కొందరు ఉద్యోగస్థులు సుప్రీమ్ కోర్టుని ఆశ్రయించడం జరిగింది. సుప్రీమ్ కోర్టు ఆ విధంగా ప్రమోషన్స్ ఇవ్వడం చెల్లదని చెప్పింది. సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన తరువాత చట్టం చేయడానికి.....

(అంతరాయం )

సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఎప్పుడు వచ్చింది. ఆ తేదీ తీసుకోండి. అది వచ్చిన తరువాత ఏమీ చేయడానికి వీలు లేక రాజ్యాంగ సవరణ చేశారు. గొప్ప ఘనకీర్తి వచ్చిందని మీరు అనుకోకండి. ఆ రోజు రిజర్వేషన్స్ ఇచ్చినప్పుడు మోకాలడ్డింది మీ 'హిందూ మహాసభ' కాదా అని అడుగుతున్నాను.

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు ఇష్యూని ట్విస్ట్ చేస్తున్నారు. రిజర్వేషన్స్‌లో ప్రమోషన్స్ ఇవ్వాలని అనుకొన్న తరువాత, కొంత మంది సుప్రీమ్ కోర్టుకి వెళ్లడం జరిగింది. సుప్రీమ్ కోర్టు దానిని కొట్టివేయడం జరిగింది. అప్పుడు రాజ్యాంగ సవరణ ఒక్కటే ఆప్షన్‌గా ఉంది. మైసూరారెడ్డి గారు దీన్ని కూడా ట్విస్ట్ చేయడంలో బహు సమర్థులు. కాంగ్రెస్ సమర్థించిన యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్, ఎప్పుడైతే సుప్రీమ్ కోర్టు రూలాఫ్ రిజర్వేషన్స్ ప్రమోషన్స్‌లో యింప్లిమెంట్ చేయరాదని కొట్టివేసిందో, అప్పుడే మీరు రాజ్యంగ సవరణ చేయకుండా ఊరుకొన్నారు. దీనికి మీరు బాధ్యులు కారా అని

అడుగుతున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేము అమెండ్‌మెంట్ తీసుకు వచ్చాము. దానిని యింప్లిమెంటేషన్ చేయమని సర్క్యులర్ ఇచ్చారు. అదే విధంగా మన రాష్ట్రంలో యింప్లిమెంట్ చేయాలని మేము కోరుతున్నాము. కాంగ్రెస్ వారు రాజకీయం చేసి లబ్ది పొందాలని అనుకొంటున్నారు. నేడు బి.జె.పి. వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు కాబట్టి దీని మంచి వీరికి వెళుతుందన్న దుష్టబుద్ధి, దుర్బుద్ధితో ఇక్కడ మాట్లాడుతున్నారు. మైసూరారెడ్డి గారు, లక్ష్మయ్య గార్లు మాట్లాడిన విషయాలు సరి చేసుకోవాలని కోరుతున్నాను. భారతీయ జనతాపార్టీ దీని విషయంలో ఖచ్చితంగా యింప్లిమెంట్ చేయాలని కోరుతున్నది. ప్రభుత్వం దీని విషయం ఆలోచిస్తామని చెపుతున్నది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ప్రకారంగా మూడు మాసాల్లో యింప్లిమెంట్ చేయాలని అన్నారు. ఇప్పటికి మూడు నెలలు కాలేదా అని అడుగుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, రిజర్వేషన్స్ విషయమై మా మంత్రి గారు చాలా స్పష్టముగా చెప్పారు. "We will definitely examine" అని చెప్పారు. ఈ డిబేట్‌ని చూస్తే, ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గురించి మీరంతా ఆ టైమ్‌లో నిక్కర్లు వేసుకొన్నారని అన్నారు. మేము ఒప్పుకొంటాము. స్వాతంత్ర్యం మహాత్మా గాంధీ నాయకత్వంలో వచ్చింది. స్వాతంత్ర్యోద్యమం జరిగిన తరువాత, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మహాత్మాగాంధీ గారు చాలా స్పష్టంగా చెప్పారు.

ఉ.9.20

ఏ ఉద్దేశ్యం కోసం ఐతే మనం కాంగ్రెసును పెట్టి ఉద్యమం నడిపామో, ఆ ఉద్దేశ్యం నెరవేరింది , ఇక దీనిని రద్దు చేద్దాం '' అని. ఆ విధంగా చెబితే ఈ మహానుభావులంతా కలసి దానిని పొలిటికల్‌గా మార్చి అదే విధంగా పార్టీ పెట్టారు. ఆ రోజు మొత్తం బ్రిటిష్ వారికి సహకరించిన వ్యక్తులు వీరు. ఆ రోజు ఇక్కడ నిజాం సర్కారుకు సహకరించిన వ్యక్తులు. టోపీలు మార్చి , పార్టీలో చేరి ఇప్పటి వరకు ఆ పరిపాలన కొనసాగిస్తూ వీళ్లు ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారు. బాబా సాహెబు యొక్క పేరును తీసుకునే హక్కు, నైతికత వీరికెవరికీ లేదు.

35 సంవత్సరాలు వారు పరిపాలన చేశారు. అత్యధిక సంఖ్యాకులు మీరు. అక్కడ ఢిల్లీలో, ఇక్కడ రాష్ట్రంలోనూ పరిపాలన చేశారు. దానిని చూసినట్లైతే , మీరు దళితులను ఎన్నడైనా సరే, ఎక్కడైనా సరే మనుషులుగా గుర్తించారా? వారిని ఓటర్లుగా, ఓట్ బ్యాంక్స్‌గా చూశారు తప్ప మరొకటి కాదు. వాళ్ల పరిస్థితి ఏమైనా మారిందా? మేము చాలా చేశామంటున్నారు మీరు. You find out. ఈ రోజు వారి పరిస్థితి ఏమిటి? సమాజంలో ఇంతవరకు ఈ విధంగా ఇన్ని సంవత్సరాలు పరిపాలన చేసిన మహానుభావులు ఏమైనా వారి పరిస్థితుల్లో పెద్ద మార్పులు మీరు తీసుకు వచ్చారా? ఒకసారి దానిని గూర్చి ఆలోచన చేయవలసిందిగా తెలియజేస్తున్నాను.

అలాంటి మీరు ఈ రోజు రిజర్వేషన్స్ గురించి మాట్లాడుతున్నారు. ఎప్పుడైనాసరే, దళితులకు సమానమైనటువంటి అవకాశం ఇచ్చిన పార్టీ మా పార్టీయేననీ, మా ప్రభుత్వమే అని , మేమే అవకాపశం ఇచ్చామని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఈ ఇష్యూలో కూడా చాలా స్పష్టంగా మమ్మల్ని గురించి, మా మినిస్టరు గురించి చెప్పడానికి, నోరు తెరవడానికి కూడా మీకు హక్కు లేదని తెలుపుతున్నాను. 1962 వ సంవత్సరంలో దీనికి సంబంధించి మెమోను ఇచ్చింది మీరే. ఆపింది కూడా మీరే . ఆ విధంగా ఇచ్చి దానికి లీగల్ లిటిగేషన్ తీసుకు వచ్చారు. అది సుప్రీం కోర్ట్ దాకా పోతే కనీసం నోరు ఎత్తని మీకు రిజర్వేషన్స్ గురించి మాట్లాడే హక్కు ఎక్కడదని అడుగుతున్నాను.This Government is very clear. వాళ్లు అడుగుతున్నది ఒకటే, రిప్రజెంటేషన్స్ ఇస్తామంటున్నారు. ఇవ్వమనండి . దీనికి లీగల్ కాంప్లికేషన్స్ రాకుండా ఏ విధంగా

న్యాయం చేయాలో పరిశీలించి ఒక పద్ధతి ప్రకారం పోదాము. There is a lot of litigation. There are lot of complications. అదేమీ కాకుండా ఏ విధంగా న్యాయం చేయాలో ఆ విధంగా చేయడం జరుగుతుంది తప్ప , వాళ్లలాగా తప్పించుకునే ప్రభుత్వం మాది కాదు. We will definitely examine it. తప్పకుండా న్యాయం చేస్తాము. గతంలోనూ న్యాయం చేశాము ఈ నాడు కూడా చేస్తున్నాము. బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేస్తున్నాము. ఆ విధంగా న్యాయం చేస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వమే. మీ లాగా మేము, మా ప్రభుత్వం కూడా ముందు ఒకలాగా, వెనుక ఒకలాగా మాట్లాడుతూ, పూటకు ఒకటి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఒక తీరూ, ఓట్ల కోసం ఒక తీరుగా మాట్లాడము. ఆ విధంగా చేసే పార్టీ , ప్రభుత్వం మాది కాదని తమ ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ఎంత నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారో మంత్రి గారు. ఇంత అన్యాయంగా మాట్లాడటం తప్పండీ మంత్రి గారూ. నిన్న గాక మొన్న ముఖ్యమంత్రి సంతకాలతో జి.ఓ. 75 వెలువడింది . అలా వెలువడిన ఫైల్ ద్వారా జి.ఓ. తీసుకు రావడంతో 10 వేల ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులను ఫిలప్ చేసే విషయంలో రిజర్వేషన్స్ అవసరం లేదని ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు రిజర్వేషన్స్ అవసరం లేదని జి.ఓ తీసుకు వచ్చిన ప్రభుత్వం మీది. ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారో మంత్రి గారు. ఇది మీకు తగునా? ఇది న్యాయమా? బలహీన వర్గాలపైన, దళితులపైన, వెనుకబడిన కులాల, తరగతులపైన మీరు చూపించే ప్రేమ ఇదేనా? ఇది మొసలి కన్నీరు అవునా కాదా?

అధ్యక్షా, ఒక విషయాన్ని మనవి చేయాలి. సమర సింహారెడ్డి గారి గురించి చెప్పారు. కానీ ఆయన ఏమి చెప్పారు? ఆయన ఈ రోజు ఏ పార్టీలోఉన్నారు? అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమా? లేక ప్రభుత్వం ఏమైనా ఆయనకు ఆథరైజేషన్ ఇచ్చిందా? ఈ విషయాలను ప్రక్కన పెడితే, బిజెపి పార్టీ వారిని నేను ఒక విషయం అడుగుతున్నాను. '' వర్షిపింగ్ ఫాల్స్ గాడ్స్ '' అని అరుణ్ శౌరి రాసిన పుస్తకాన్ని వీళ్లు ఎప్పుడైనా చూశారా? '' వర్షిపింగ్ ఫాల్స్ గాడ్స్ '' అని అంబేద్కర్ గారిని విమర్శిస్తూ అరుణ్ శౌరి గారు పుస్తకాన్ని రాశారు. అరుణ్ శౌరి గారు ఈ రోజు మీ ప్రభుత్వంలో మంత్రి గారు కదా? వారు రాసిన పుస్తకాన్ని మీరు చూడలేదా?

( సభ్యులు శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి నుండి అంతరాయం )

అధ్యక్షా, ప్రభుత్వం గానీ, పార్టీలలో గానీ ఎవరైనా చిన్న వారు ఏదైనా మాట్లాడితే , అది మీ పార్టీ అయినా, ఎవరైనా వాళ్ల నుంచి మాకు సర్టిఫికేట్ కావాలా? నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిగా దళితుల కోసం ప్రయత్నం చేసిన వారు ఎవరని కొంచెం చరిత్ర పుటలు తిప్పి చూసుకుంటే వారికే తెలుస్తుంది.

( అంతరాయం )

ఇదివరకు చూడక పోతే ఇప్పుడు చూడండి. దళితులను ఎవరినైనా ఇప్పటికైనా ముఖ్యమంత్రిని చేయమని చెప్పండి. ఇప్పుడు ఒకరికి ఉప ముఖ్యమంత్రి గా దళితులకు పదవిని ఇస్తారా? ముఖ్యమంత్రిని చేయమని కాదు, కనీసం ఉప ముఖ్యమంత్రిగా అయినా సరే ఇవ్వమనండి. శ్రీహరి గారూ, మిమ్మల్ని ఉప ముఖ్యమంత్రిగా చేయవచ్చుకదా.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు వచ్చారు. నిజంగా మనం చాలా అదృష్టవంతులం . వారు ఈ విషయం గురించి ఈపాటికి వినే ఉంటారు. కాబట్టి నిర్ద్వంద్వంగా . Let us not go into politics at all. మేము సమయాన్ని వృధా చేయము. సమస్యల్లా రాజ్యాంగం నిర్వచించిన మేరకు, రాజ్యాంగ సవరణ మేరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 15 రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ చేసిన మేరకు చేయండి. కొత్తగా చేయమని మేము అడగడం లేదు. దీనికి డెలిగేషన్స్ , రిప్రజెంటేషన్స్, ఎగ్జామినేషన్స్ అవసరం లేదు. మిగిలిన 15 రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ చేసిన మేరకు ఇక్కడా చేయవలసిందిగా అడుగుతున్నాం .

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :– మేడమ్ స్పీకర్ , I want to just clarify. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ , ఎయిడెడ్ స్కూల్స్‌లో రిజర్వేషన్స్‌ను గురించి వాళ్లే ప్రస్తావన తెచ్చారు. జి.ఓ.75 గురించి .. G.O.No.75, because of certain legal complications.. అక్కడ ఆ గ్యాప్ పీరియడ్‌లో జి.ఓ. 75 ఇష్యూ చేశాము. అది సి.ఎమ్. నోటీసుకు రాగానే , క్యాబినెట్ నోటీసుకు రాగానే తీసుకురావడం జరిగింది. ఈ విషయం కాంగ్రెసు పార్టీగానీ, రాజశేఖరరెడ్డి గారు గానీ మా దృష్టికి తీసుకురాలేదు. మా అంతట మేమే అక్కడ పొరపాటు ఏమైనా జరిగిందా అని, ఒక వేళ పొరపాటు జరిగి వుంటే వెంటనే దానిని ఆపాలన్న ఉద్దేశ్యంతో , రెక్టిఫై చేసి ఎక్కడా కూడా ఒక చిన్న పొరపాటు కూడా జరగ కూడదని ఆ రోజు డైరెక్షన్ తీసుకోవడం జరిగింది. మీరెవరూ దీనిని మా దృష్టికి తేలేదు. సుప్రీం కోర్టు యొక్క డెసిషన్ తీసుకుని సరిచేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

కాంగ్రెసు పార్టీ వాళ్లం మాత్రమే ఈ రాష్ట్రంలో ఎస్సి ముఖ్యమంత్రిని చేశామని గొప్పగా చెబుతున్నారు. ఆ మహాను భావుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉన్నన్ని రోజులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో? ఆయన పదవి నుంచి దిగేదాకా వదలి పెట్టకుండా వీరు ఎన్ని ఇబ్బందులు పెట్టారో, వాళ్లకే తెలుసు. నానా రభసా చేశారు. అలాంటి వాళ్లు ఇప్పుడు ఇక్కడ మాట్లాడుతున్నారు. ఆయనను ఎన్ని రోజులు ముఖ్యమంత్రిగా కంటిన్యూ చేయించారో , ఎన్ని చిత్రహింసలు పెట్టారో , కదలనీయకుండా చేశారో చెప్పమనండి. ఈ రోజు వారు ఇక్కడ మాట్లాడుతున్నారు. మొట్టమొదటగా ఈ రోజు ఈ టిడిపి గవర్నమెంటే లోక్‌సభలో దళితుడిని స్పీకరుగా చేయడం జరిగింది. మొట్టమొదటి సారిగా అత్యధికంగా మా పార్టీ, మా ప్రభుత్వమే వారిని గుర్తించింది. మేము సమానత్వంతో అన్ని విధాలుగా వారిని ముందుకు తీసుకు వెళుతున్నాము. అలా చేసింది మా ప్రభుత్వం తప్ప వేరేది కాదు. మేము మీలాగా ఏదో ఒకటి చెప్పి ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఏనాడూ వాళ్లను వేరేగా చూడలేదు. మీరు ఏనాడూ వారిని మనుషులుగా చూడలేదు. రాష్ట్రంలో వీకర్ సెక్షన్స్‌ను వేరు చేసిన వారు మీరు. రిజర్వేషన్స్ గురించి ఏదో మేము చేశామని ఇప్పుడు అనడం అంత సమంజసం కాదు. చరిత్ర మీకే కాదు. మీకంటే ఎక్కువ చరిత్ర మాకు కూడా తెలుసు. కాకపోతే ఇక్కడ సమయం వృధా చేయకూడదని ఊరుకుంటున్నాం . మీ చరిత్ర అంతా కడిగి పెట్టాలంటే ఒక రోజంతా డిబేట్ పెట్టండి. అప్పుడు మీ సంగతి పడతామని కూడా తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, ఆయన నా పేరు చెప్పడం జరిగింది. మీరు సెపరేట్ డిబేట్ పెట్టండి . సంజీవయ్య గారికి ఇబ్బందులు వచ్చాయని ఆయన అంటున్నారు. ఆ ఇబ్బందులు కాంగ్రెసు పార్టీ వారు పెట్టారు అంటున్నారు. మీ కథ కూడా చెబుతాము. మాకు అభ్యంతరం లేదు. మీరు దళితుడిని లోక్‌సభ స్పీకరును చేశారు.
ఉ. 9.30

లోకసభ స్పీకర్‌ని ఒక దళితుడ్ని చేశామన్నారు, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను చేసింది కాంగ్రేస్ పార్టీ వాళ్లే అని ఆయనగారు మర్చిరా? తెలియదేమో? ఇప్పుడు వారి గవర్నమెంటులో పాపం బలహీనుడైన సుద్దాల దేవయ్యగారిని ఇంటికి పంపించారు. కేవలం ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు వుంది, కనీసం చార్జీ షీట్ కూడా పెట్టలేదు. డబల్ మర్డర్ కేసులో చార్జీ షీట్ ఉన్న మంత్రులను ఏ విధంగా కొనసాగిస్తున్నారు, ఈ విషయం కూడా డిస్కషన్‌లో పెట్టాలి , నాకు ఏమి అభ్యంతరం లేదు.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు, ఆరోపణలు, ప్రత్యారోపణలు ఏమిటండీ?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ సమస్యలో రాజకీయాలు చేయవద్దు , వాళ్లు పాపం చలిలో రోడ్ల మీద కూర్చొని ఉన్నారు. మిగిలిన రాష్ట్రాలలో ఇంప్లిమెంటు చేసింది, ఇంప్లిమెంటు చేయండని కోరుతున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మనకు రాజకీయాలు అక్కరలేదు, చరిత్ర అక్కరలేదు, ఇప్పుడు ఉన్న ఆవేదనతోటి మేము ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చాము. వేలాదిమంది హరిజనులు అక్కడ రోడ్ల మీద ఉన్నారు అక్కడ చలిలో, ఆకలితో అలమటిస్తున్నారు.

(కాంగ్రెస్ సభ్యులు సర్వశ్రీ శంకర్‌రావు, తిప్పేస్వామి, జి.కుతూహలమ్మ, సన్యాసి అప్పలనాయుడు, ఆనం వివేకనంద రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, డి.నాగేందర్, వరదరాజులరెడ్డి, సున్నం రాజయ్య, డి.గోపాల్, కె.వెంకటరెడ్డి, విజయశిఖామణి స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు.)

ఈ యొక్క ఉద్యోగస్థులకు ప్రమోషన్సులో రిజర్వేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ వున్నది. మా ప్రభుత్వమే స్పష్టమైన సర్క్యులర్ తీసుకొని వచ్చింది. అంతకుముందు ఉన్న ప్రభుత్వాలు లిటిగేషన్సుతో సర్క్యులర్ తయారు చేసి సుప్రీం కోర్టుకు పోవడం, సుప్రీం కోర్టులో దానిని కొట్టి వేసిన తరువాత రాజ్యాంగ సవరణ ఒక్కటే అవకాశం ఉన్నది. ఆ రోజు కాంగ్రెస్ పార్టీ వాళ్లు సమర్ధిస్తూ దానిని మాత్రం మార్చడానికి ప్రయత్నం చేయలేదు. భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే దానిని ఇంప్లిమెంటులోకి తీసుకొనివచ్చిన ఘనత ఎన్‌డిఎ ప్రభుత్వానికి, వాజ్‌పేయి గారికి మాత్రమే దక్కుతుందని మనవిచేస్తున్నాను. ఈ రోజు బి.జె.పి. లబ్దిపొందతుందని రాజకీయంగా అక్కడ, ఇక్కడ దుమ్మెత్తి పోసుకొనే పద్ధతి కాకుండా ఈ రోజు రోడ్ల మీద ఉన్నటువంటి గిరిజనులు, పేద దళితులు ఉన్నారు. వాళ్లకి ఉద్యోగాలలో ప్రమోషన్సులో వెంటనే అమలు చేయాలి. రాజకీయాలకు అతీతంగా అందరం తోడ్పడవలసిన అవసరం వుందని చెప్పి నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం వారు మూడు నెలలో ఇంప్లిమెంటు చేయాలని సర్క్యులర్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఆలోచన చేసిందో ఒక స్టేటుమెంటు రూపకంగా వచ్చి వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చెప్పాలని కోరుతున్నాను. మేము ఆవేదనతో ఇచ్చిన ఎడ్జెర్నమెంటు మోషన్‌ని పూర్తిగా స్టేట్‌మెంటు ఇచ్చి చర్చించాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము.

( కాంగ్రెస్ శాసన సభ్యులు పోడియం వదలి వారి వారి స్థానాలకు వెళ్లారు)

శ్రీ చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇవి అన్ని చూస్తావుంటే నాకు అనుమానం వస్తావుంది. ఈ హౌస్‌లో ఈ ఇష్యూ రైజ్ చేసింది భారతీయ జనతా పార్టీ . 1995లో అక్కడ ఎన్.డి.ఎ. ప్రభుత్వం కానిస్ట్యూషన్‌లో ఒక ఎనేబ్లింగ్ క్లాజ్ తెచ్చింది. ఎన్.డి.ఎ. గవర్నమెంటు తీసుకొని వస్తే అంతకు మునుపు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడకుండా 1962లో ఆపడం జరిగింది. మెరిట్‌లో రిజర్వేషన్ క్యాజువ్యాలిటి కాకూడదని వీళ్లు జి.ఒ. ఇష్యూ చేశారు. ఆ రోజు తెలుగుదేశం పార్టీ , మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాని మీద పోరాడితే కూడా జి.ఒ. ఇష్యూ చేయనీయకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు ఏ మాత్రం దీని పైన ఇంటరెస్టు ఉంటే మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ రైజ్ చేయాలి. ఎప్పుడు వాళ్లు రైజ్ చేయరు కాని నేను లోపలకు వస్తావుంటే వాళ్లు అందరు పోడియం దగ్గరకు వచ్చారు . దానిని బట్టి మీకు అర్ధం అవుతుంది. ఏదో క్రెడిట్ వస్తే మేము కూడా దాంట్లో రావాలి అని తప్ప, కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు చిత్తశుద్ధి లేదు, అందుకని ప్రజలు వాళ్లని నమ్మడం లేదు. ఇది వాస్తవం . ఇప్పుడు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ దళితుడ్ని ముఖ్యమంత్రిని చేశాము, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేశామని అన్నారు.

అయితే నారాయణ్‌గారి పేరు ప్రతిపాదించింది నేను, కాంగ్రెస్ పార్టీకి కూడా సపోర్టు చేసింది. మొట్టమొదటిసారిగా భారత దేశంలో స్పీకర్‌గా బాలయోగిగారిని పెట్టిన ఘనత కూడా ఈ తెలుగుదేశం పార్టీకే దక్కింది.

మిమ్ములను, మేము ప్రతిపాదించిన తరువాత వాళ్లు అందరు సపోర్టు చేస్తున్నారు. భారతదేశంలో అన్నీ రాష్ట్ర ప్రభుత్వాలకంటే సోషల్‌వెల్ఫేర్‌లో ఎక్కువ బడ్జెట్ పెట్టిన ఘనత ఈ తెలుగు దేశం పార్టీకే దక్కింది. ఈ రోజు బడుగు బలహీనవర్గాలకు ఒక సామాజిక న్యాయం, రాజకీయ చైతన్యం, రాజకీయ న్యాయం చేసింది ఈ తెలుగుదేశం పార్టీ చేసింది తప్ప ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ చేయలేదు. పొలిటికల్ రిజర్వేషన్ బడుగుబలహీనవర్గాలకు రాజకీయంగా విలువ ఇచ్చింది తెలుగుదేశంపార్టీ తప్ప, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఇవ్వలేదు. దళితుల ఓట్లు వేయించుకుంటున్నారు, బడుగుబలహీనవర్గాల ఓట్లు వేయించుకుంటున్నారు, మీరు ఎప్పుడు రాజకీయం చేసి అధికారాన్ని చెలాయించారు తప్ప ఇంకొకటి కాదు చెప్పి తెలియ చేసుకుంటున్నాను. ఇటీవల కాలంలో అన్నీ వర్గాలకి, కులాలకి ముఖ్యంగా బడుగుబలహీనవర్గాలకి అన్నీట్లో కూడా ప్రాధాన్యత ఇస్తున్నాము. ధైర్యాన్ని ఇచ్చాము, చైతన్యం తెచ్చాము. ప్రజలలో కూడా ఒకా సాటిస్ ఫ్యాక్షన్ వచ్చే విధంగా అందరిని కూడా భాగస్వామ్యంగా తీసుకొనిపోతున్నామని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. ఇటీవల కాలంలో బ్యాక్‌లాగ్ విషయంలో మొన్న క్యాబినెట్‌లో డిస్కషన్ చేశాము. 3 నెలల లోపల బ్యాక్‌లాగ్ ఇంప్లిమెంటు చేయకపోతే అధికారులపైన చర్య తీసుకుంటామని చెప్పి ఆదేశాలు ఇస్తున్నామని మీకు తెలియచేసుకుంటున్నాను.

ఉ.9.40

అదేమాదిరిగా ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో రిజర్వేషన్ ఇంప్లిమెంటేషన్ విషయానికి సంబంధించి సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్లటమే కాకుండా జి.ఓ.ను ఎబయన్స్‌లో పెట్టటం జరిగింది. హైకోర్టు దానిని కేన్సిల్ చేస్తే దానిని కూడా రిప్రజెంట్ చేశాము. గవర్నమెంట్ ఎయిడ్ ఇచ్చే అన్నింటిలో, కాంట్రాక్ట్‌లలో కూడా రిజర్వేషన్ పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే. ఈనాడు భారతదేశంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎన్ని ఉన్నాయో అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఇది మనకు గర్వకారణమని తెలియచేస్తున్నాను. ఎడ్యుకేషనల్‌గా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా వారిని ముందుకుతీసుకుపోతున్నాము. మీచేత మేము చెప్పించుకోవలసిన పనిలేదు. మేము కేబినెట్‌లో ఈ విషయం చర్చిస్తాము. ప్రమోషన్లలో రిజర్వేషన్స్ ఇంప్లిమెంట్ చేయటంలో తప్పకుండా మేము ముందుంటాము. ఊరికే అనవసరంగా రాజకీయం చేయటం మంచిది కాదు. రాజకీయం చేయవద్దు. దయచేసి మనందరం కలసి ముందుకుపోవాలి. ఇలాంటి చిన్నచిన్న వాటికోసం మీరు ఈవిధంగా చేస్తున్నారంటే, ముఖ్యమంత్రిగారు సభలోకి వచ్చారు కాబట్టి గొడవ చేస్తే ముఖ్యమంత్రిగారు చేస్తారని పోడియంవద్దకు రావటం న్యాయం కాదు, సభ్యతగా ఉండదు. తప్పకుండా చేస్తాము. ఏవిధంగా చేయాలో ఆవిధంగా ఇంప్లిమెంట్ చేస్తామని మనవిచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ సెషన్‌లో నాలుగు రోజుల క్రితం ఇదే సబ్జక్ట్ డిస్కషన్‌కు వస్తే, ఈ సెషన్‌లో మొట్టమొదటి 304 ఎస్.సి., ఎస్.టి.ల రిజర్వేషన్‌లగురించి, ప్రమోషన్లగురించి, బ్యాక్‌లాగ్ వేకెన్సీస్‌గురించి మేము ఇచ్చిన 304పై ప్రభుత్వం ఎం దుకు స్పందించలేదు? మేమిచ్చిన 304 వారికి కనపడలేదా? వినపడలేదా? ఆయనగారు మాట్లాడుతూ ఏమన్నారంటే, ఆయన బాలయోగిగారిని స్పీకర్‌గా చేసినాయనట, నారాయణ్‌గారినికూడా ఆయనే చేశానని అన్నారు. మంచిది, కాదని అనటంలేదు. మేము కూడా సపోర్ట్ చేశాము. బాలయోగిగారు చనిపోయిన తరువాత వీకర్ సెక్షన్‌కు చెందినవారైన ఎర్రంనాయుడుగారినో, కె.ఇ. కృష్ణమూర్తిగారినో మరలా స్పీకర్‌గా తీసుకురావటానికి అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు తీసుకరాలేదు? బాలయోగిగారు వెళ్లిన తరువాత ఒక పవర్ సెంటర్ వచ్చింది. ఎర్రంనాయుడు అయితే మరొక పవర్ సెంటర్ వస్తుందని వారిని చేయకుండా మానుకున్నారా? కారణం చెప్పండి. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత దళితులకు సంబంధించి గొప్పగొప్ప కార్యక్రమాలు చేశామని చెబుతున్నారు. వారి హయాంలోనే కారంచేడు జరిగింది, నీరుకొండ జరిగింది. ఒకటి కాదు, రెండు కాదు, దళితులకు మీరు చేసిన అన్యాయాన్ని చరిత్ర పుటలు ప్రస్ఫుటంగా చూపిస్తూనే ఉన్నాయి. దళితులలో చైతన్యం

కూడా ఈయనగారే తీసుకువచ్చారట. ఇందిరాగాంధీగారిని వీరు పూర్తిగా మరచిపోయారు. నేను నా కళ్లతో చూశాను. ఇందిరాగాంధీగారు దళితులలో చైతన్యం తీసుకురాక పూర్వం అగ్రవర్ణాలవారు కూర్చుని ఉన్నప్పుడు దళితులు ఆ వీధుల వెంబడి నడిచి వెళ్లాలంటే వారు చెప్పులు విడిచి చంకలో పెట్టుకుని వంగి నడుచుకుంటూ పోయిన సంఘటనలు నేను నా కళ్లతో చూశాను. అటువంటి పరిస్థితులను దాటిపోయామంటే ఇందిరాగాంధీగారు దళితులపట్ల చూపిన ప్రత్యేకమైన ప్రేమ, తీసుకువచ్చిన ప్రత్యేకమైన చట్టాలే కారణం. సాంఘికంగా, ఆర్థికంగా వారికి వెసులుబాటు కల్పించటానికి ఇందిరాగాంధీగారు చర్యలు తీసుకున్నారు. ఈ అన్ని విషయాలు డిస్కస్ చేద్దాం, ఒక సమావేశం ఏర్పాటుచేయండి, చర్చిద్దాం. మాకేవిధమైన అభ్యంతరం లేదు.

గడచిన కొన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో 1,20,000 కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇచ్చి, ఆ కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో రిజర్వేషన్ తీసివేసిన, తొక్కిపెట్టిన ఘనకీర్తి వీరిది కాదా? ఇది మాకు తెలియదా? ఎయిడెడ్ స్కూల్స్‌కు సంబంధించి కోర్టు జడ్జిమెంట్ వస్తే ఆ కోర్టు జడ్జిమెంట్‌ను సర్కమ్‌వెంట్ చేశారు. ఒక ఆర్డినెన్స్‌గాని, చట్టాన్నిగాని తీసుకురావటానికి వీలున్నప్పటికీ ఆవిధంగా తీసుకురాకుండా జి.ఓ.75 ఇష్యూచేసి మాకు తెలియకుండా జరిగిందని ముఖ్యమంత్రిగారు అంటున్నారంటే ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టించటం తప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రిగారి సంతకంతో జి.ఓ. ఇష్యూ అయినది, కాదని చెప్పమనండి. దళితులకు చెందిన వందలకోట్లు అన్యాక్రాంతం అవుతున్నాయి.

( కాంగ్రెస్ సభ్యుల నుండి ''షేమ్, షేమ్'' అని నినాదాలు)

ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయటం మీరు పూర్తిగా మానుకున్నారు. మాకు రెస్పాన్సిబిలిటీ లేదంటున్నారు. ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం తరఫునుండి రాయితీలు ఇస్తున్నాము. సేల్స్ టాక్స్‌లో రాయితీలు, ల్యాండ్ ఎలొకేషన్‌లో రాయితీలు, ఎలక్ట్రిసిటి బిల్స్‌లో రాయితీలు, సబ్సిడీలు ఎన్నో ఇస్తున్నాము కాబట్టి ప్రైవేటు సంస్థల్లో, ఫ్యాక్టరీలలో కూడా దళితులకు రిజర్వేషన్ ఇప్పించమని నారాయణన్‌గారు చెప్పిన మేరకు పోయిన అసెంబ్లీ సమావేశాల్లో గట్టిగా మాట్లాడాము, వాకౌట్ చేశాము. మరచిపోయారా? దానిగురించి ఎందుకు స్పందించటంలేదు. ఇప్పటికైనా స్పందిస్తారా? కేబినెట్‌లో కూర్చుంటాము, తీర్మానాలు చేస్తామని అంటున్నారు. రాజ్యాంగాన్ని ఎప్పుడు అమలుచేస్తారని అడుగుతున్నాము. రెండు వారాలో, నెల రోజులో టైమ్ లిమిట్ ఫిక్స్‌చేసి అప్పటిలోగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామనే ఒక్క మాట చెప్పమనండి. అంతటితో సమస్య సమసిపోతుంది కదా. అక్కడ వారు దీక్ష చేస్తున్నారు. ఆ దీక్షను విరమించాలి కదా? వారు రోజూ చలిలో ఇబ్బందులుపడుతున్నారు. రెండు వారాల్లోనో, నెల రోజుల్లోనో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామని, రాజ్యాంగాన్ని ఇంప్లిమెంట్ చేస్తామని స్పెసిఫిక్‌గా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా రియక్ట్ అయి దానిని కన్‌సిడర్ చేస్తామని, కేబినెట్‌లో డిస్కస్ చేస్తామని, ఎట్లా అమలుచేయాలో ఆలోచిస్తామని చెప్పారు, చాలా సంతోషం. దీక్షలో ఉన్నటువంటివారిని పిలిపించి వారి రిప్రజెంటేషన్ తీసుకుని దీక్షను విరమింపచేయాలని కోరుతున్నాను. టైమ్ లిమిట్ ఫిక్స్‌చేసేవిధంగా ఈ టైమ్ లోపల పూర్తిచేస్తామంటే కొంత విశ్వాసం రావటానికి అవకాశం ఉంటుంది. సమస్యను రాజకీయంచేసి తప్పుదోవ పట్టించకుండా చూడాలన్నదే నా కోరిక. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ మీరు ఇదెందుకు చేయలేదు, అదెందుకు చేయలేదు, వారెందుకు చేయలేదు, వీరెందుకు చేయలేదు అంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఒక హరిజనుని చేస్తామని ఇరుపక్షాలవారు హామీ ఇస్తారా? ఉత్తుత్తి మాటలు ఎందుకు? చేయనిదానికి, కానిదానికి అనవసరంగా మాట్లాడుకోవటం ఎందుకు? వారేమి చేస్తారో చెప్పమనండి.

శ్రీ నోముల నరసింహయ్య: ముఖ్యమంత్రిగారు సభలో మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. 21-01-02 నాడు గవర్నమెంట్ క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి మూడు నెలల లోపు దీనిని ఇంప్లిమెంట్ చేయమని చెప్పారు. ఒకటినుండి పదకొండవ నెలలో ఇప్పుడు ఉన్నాము. లీగల్ కాంప్లికేషన్స్ వస్తాయని పెద్దలు హోంమినిస్టర్‌గారు అన్నారు. లీగల్ కాంప్లికేషన్స్ లేవు. దళితులకు ప్రమోషన్స్ రావటానికి వీలుంది, వేరేవారికి ఇబ్బంది రాదు, లీగల్ కాంప్లికేషన్స్ లేవు. వారు చలిలో నిరాహారదీక్ష చేస్తున్నారు. మీరంతా కంప్యూటరైజ్ చేశారు. మీరు స్పెసిఫిక్‌గా రెండు, మూడు నెలల్లో చేస్తామని చెప్పండి, మీకు ఇబ్బంది కాదు. దయచేసి దీనిపై హామీ ఇవ్వమని కోరుతున్నాను.

ఉ. 9.50

శ్రీ కె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, ఇంప్లిమెంటేషన్ చేస్తామని ప్రభుత్వం ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయం. ఈ అంశాన్ని ఇతర స్టేట్లలో కూడా ఇంప్లిమెంట్ చేస్తున్నారు. కాని ఇక్కడ అమలు చేయడం లేదు. ఇక్కడ కూడా అమలు చేస్తామనిప్రభుత్వం చెబుతున్నది. చాలా సంతోషం. అయితే దానిని ఎప్పటిలోగా అమలు చేస్తారన్నది కూడా చెబితే బాగుంటుంది.ఆ ఎక్సర్‌సైజ్ అంతా పూర్తి చేయవలసివుంటుంది కాబట్టి ఆ ఎక్సర్‌సైజంతా పూర్తి చేయడానికి ఎంత టైమ్ పడుతుందో ఆలోచించి ఫలానా తేదీ లోపల దీనిని అమలు చేస్తామని టైమ్ చెబితే బాగుంటుంది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పారు. నేను దానికి పాజిటివ్‌గా స్పందించి చేస్తానని చెప్పాను. వారు 15 స్టేట్లలో దీనిని ఇంప్లిమెంట్ చేస్తున్నారని చెప్పారు. కాని నా దగ్గరున్న ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం మూడు స్టేట్లలో ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఆ మూడు స్టేట్లలో ఏవిధంగా అమలు చేస్తున్నారో, వారు ఎంత ఫాస్ట్‌గా చేస్తున్నారో అవన్నీ తెలుసుకుని అమలు చేస్తాము. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం మన రాష్ట్రంలో కూడా ఇంప్లిమెంట్ చేస్తామని చాలా స్పష్టంగా చెప్పాను. కాంగ్రెస్ పార్టీ వారు ప్రతి దానిని రాజకీయం చేస్తారు. వేరే రాష్ట్రాలలో అమలు చేస్తున్నప్పుడు మన రాష్ట్రంలో కూడా తప్పకుండా చేస్తాం. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్నప్పుం మన రాష్ట్రం వెనుక వుండేది లేదు. ఆవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం వుండదు. కేంద్రంలో మాకు మంత్రి పదవులు ఇస్తామన్నా వద్దని ఒక పద్ధతి ప్రకారం బయట నుండి సపోర్ట్ చేస్తున్నాము. రాజశేఖర రెడ్డి గారు దీనికి పవర్ సెంటర్ అంటూ ఏవోరాజకీయాలు అంటగడుతున్నారు. అలాంటివన్నీ కాంగ్రెస్ పార్టీలో వుంటాయి. మాకు అటువంటి సమస్య లేదు. మేము కేంద్రంలో పదవులు తీసుకోనందు వల్ల మాకు వచ్చే సమస్య ఏమీ లేదు. ఏదైనా వుంటే దానిని వారసత్వంగా కాంగ్రెస్ వారికి ఇస్తున్నాను. కాబట్టి మాకు వచ్చిన సమస్య ఏమీ లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఎంత టైమ్ లోపల చేస్తారో చెప్పమనండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ విషయంపై ఆందోళన చేస్తున్న వారిని పిలిపించి మాట్లాడుతాను. వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటాను. దానిని బట్టి నిర్ణయం తీసుకుంటాను.

డా. పి.శంకర రావుః టైమ్ చెప్పమనండి, టైమ్ చెప్పమనండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః అజెండాలో వున్న కార్యక్రమం ప్రకారం ఈ రోజు కార్యక్రమాలను ఈరోజు పూర్తి కావడానికి సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: All the questions are deemed to have been answered(Annexure-1).

Now tea break for ten minutes.

(The House then adjourned for tea break at 9.53 a.m.)

--------

(టీ విరామానంతరం సభ తిరిగి గం .10.13 ని.లకు సమావేశమైంది)
(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(సభ ప్రారంభం కాగానే శ్రీ కె. చంద్రశేఖర్‌రావు, డా. జి. చిన్నారెడ్డి, శ్రీ ఎన్. రఘువీరారెడ్డి తదితర గౌరవ సభ్యులు ఒక్కుమ్మడిగా లేచి నిలుచున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, మేము ఈరోజు ఉదయం వాయిదా తీర్మానానికి నోటీసు ఇచ్చాం. కృష్ణా జలాల వివాదానికి సబంధించి ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి కంప్లెయింట్ ఇవ్వబోతున్న తరుణంలో శాసన సభను విశ్వాసంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ అంశంపై డిఫినెట్‌గా శాసన సభలో చర్చ జరగాలి. మేము వాయిదా తీర్మానం ఇచ్చాం, రూల్ 304 క్రింద నైనా చర్చించాలన్నాం . కాబట్టి దయచేసి దీనిపై మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): మేము కాకినాడ పోర్ట్‌గురించి ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చాం .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎజెండా ప్రకారం పోదాం, లేకుంటే బిజినెస్‌ను కంప్లీట్ చేసుకోలేము....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర): సర్, మా రిక్వెస్ట్ ఏమిటంటే కాకినాడ పోర్ట్‌కు సంబంధించిన అంశం చాలా ఇంపార్టెంట్. దాదాపు నాలుగైదు వందల కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అయింది అక్కడ. ఏం చేసినా ఈ సభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని చేస్తామని గతంలో చెప్పినవారు ఇప్పుడు నాలుగైదు వందల కోట్ల రాయితీలు ఇచ్చారు.

(అంతరాయం)

ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించిన అంశానికి ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చాము, అది అయిపోయింది. ఇక కాకినాడ పోర్టుకు సంబంధించిన అంశాన్ని తీసుకోవలసిందిగా మూడు రోజులుగా అడుగుతున్నాం . వాయిదా తీర్మానం కూడా ఇచ్చాం . దయచేసి మీరు దీనిని తీసుకోండి. 304 వ నిబంధన క్రింద కాకపోయినా షార్ట్ నోటీస్ క్వశ్చన్‌గా నైనా అవకాశం ఇచ్చి ఇమిడియట్‌గా డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది. దీనిని ఇప్పుడు చర్చకు తీసుకోవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, దటీజ్ అవర్ ప్రయారిటీ.....

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, నాది ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్. తమరు రూల్ 63 చూడండి.I would like to invite your attention to Rule 63. What is an Adjournment notice? Question hour is valuable. అది పోగొట్టుకొంటున్నాం . I would like to invite your attention to Page 496 of Kaul and Shakdher. భారత దేశంలో మొదటి స్పీకర్ మాల్వంకర్ ఇచ్చిన రూలింగ్ చూడండి. An Adjournment Notice is really a very exceptional thing because Hon'ble Members will see that to allow the matter to be discussed in the House in respect of which no previous notice is given and which is not placed on Order Paper is doing injustice to a large number of absent Members. Therefore, the practice has been that nothing will be introduced extraneously in the Order Paper of the day unless the occasion is of such a character that something grave, something which affects the whole country, its safety, its interest and all that is happening and the House must pay its attention immediately. Then only an Adjournment Notice can be conceived. Adjournment Notices are not included in the Order Paper unless the extent of the matter, its importance, its gravity justifies it.

అధ్యక్షా, ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు, అది నిజమే. స్పీకర్‌గారు డిజలౌ చేసింది కూడా నిజమే. ఇక ఇది ఎప్పుడు చర్చకు వస్తుందో తమరు సెక్రెటరి ఆఫీసులో కనుక్కొంటే బాగుంటుంది. అంతేకాని సభను ఫ్రంట్ ఆఫీస్‌గా మారిస్తే, సభ కేరక్టరే మారిస్తే ఇది న్యాయం కాదు. క్వశ్చన్ అవర్ పూర్తిగా పోతోంది. నిన్ననే ఒక సీరియస్ మేటర్‌పై ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌క్రింద డిస్కస్ చేసాం . ఈరోజున కూడా హౌజ్ బిజినెస్‌ను పూర్తిగా స్థంభింపజేస్తే ఇది అప్రజాస్వామ్యానికి దారి తీస్తుంది, ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం జరుగుతుంది కనుక తమరు గట్టిగా వుండవలసింది, మన అందరి హక్కులు, గౌరవ సభ్యులు అందరి హక్కులు కాపాడే బాధ్యత కూడా తమదే అని తమ దృష్టికి, తమ ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, అశోక్ గజపతిరాజుగారు చెప్పిన దానితో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాం . కృష్ణా జలాల సమస్య రాష్ట్ర ప్రజలకు జీవన్మరణ సమస్య, ఇది రాష్ట్రాల మధ్య ఉమ్మడిగా వున్న సమస్య కాబట్టి తప్పనిసరిగా రాష్ట్ర శాసన సభలో చర్చ జరగడం చాలా సబబైనటువంటిది. అందువల్ల ప్రభుత్వం స్పందించాలి, మీరు కూడా అనుమతించాలి. ఇంతకన్నా ముఖ్యమైంది ఇంకొకటి లేదు. ఈనాడు ప్రభుత్వం ట్రిబ్యునల్‌కు పోయేముందు శాసన సభలో చర్చించకపోతే లాభంలేదు. Government is not above the Assembly. శాసన సభను గౌరవించాలి, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలి. I expect the Government to come forward.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎజెండాను పూర్తి చేయడానికి అందరూ కొఆపరేట్ చేయాలి....

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : ఒక్క ఇష్యూ అయినా రావాలి కదా?....

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను తమద్వారా గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేసేది ఏమిటంటే మేము రూల్ 304 క్రింద చర్చించడానికి పోయిన సెషన్‌లోనే నోచుకోలేదు, కనీసం ఈసారైనా నోచుకోవలసిన అవసరం ఉంది. ఎం.ఐ.ఎం . మిత్రులకు కూడా అవకాశం రాలేదు. మేము కోరేది ఒక్కటే. 304 వ నిబంధన క్రింద ఒకటి, రెండు అంశాలను మాత్రం పూర్తి చేసుకోగలిగాం . తరువాత మనం ఒక పార్టీకి ఒకరు చొప్పు న అవకాశం ఇవ్వాలనుకొని చిన్న నీటి వనరులకు సంబంధించిన అంశాన్ని చర్చించాం . ఏమైనా పార్టీకి ఒకరికి క్లారిఫికేషన్‌కు అవకాశం ఇచ్చి 304 వ నిబంధన క్రింద రావలసిన అంశాలు వచ్చేట్టు చూడండి. ఎందుకంటే 4,200 కోట్ల రూపాయల రుణం తీసుకువచ్చారు, శాసన సభను పరిగణనలోకి తీసుకోలేదు. ఈ

అంశంపై చర్చ జరగాలని ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇస్తే దానిని డిజలో చేసారు. దయచేసి అది వచ్చేట్టు చూడండి అని మా పక్షాన కోరుతున్నాం .....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలి. ప్రతిదానినీ ప్రిస్టేజ్‌గా తీసుకొని వారు టైం వేస్ట్ చేస్తున్నారు. మార్నింగ్ ఇచ్చిన ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ గురించి మాట్లాడుతున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు చివర చెప్పిన మాటను మొదటే చెప్పివుంటే గంటన్నర టైం వేస్ట్ అయి వుండేది కాదు. వారు చాలా కన్వీనియంట్‌గా ఈ సభను మిస్‌యూజ్ చేస్తున్నారు, సభను జరక్కుండా చేస్తున్నారు, అనేక ప్రధానమైన అంశాలు రాకుండా చేస్తున్నారు. వారు పనికట్టు కొని స్ట్రాటజీ మీటింగ్స్‌ను కూడా ప్రధానమైన అంశాలు రాకుండా చేయడానికే ఉపయోగిస్తున్నారు. అందువల్ల మీరు మా రెస్క్యూకు రావాలి. గత మూడు రోజులుగా మేము అప్పీల్ చేస్తున్నాం, రిక్వెస్ట్ చేస్తున్నాం, కాకినాడ పోర్ట్‌కు సంబంధించిన అంశాన్ని తీసుకొనడానికి అందరు ఫ్లోర్ లీడర్స్ ఒప్పుకొన్నారు ఎక్సెప్ట్ తెలుగుదేశం . ఒకరు వద్దంటే సరిపోతుందా? స్పీకర్‌గారి సమక్షంలో ఒక నిర్ణయం తీసుకొన్న తరువాత ఒకరు ఇంకేదో చెపితే దానిని వినకూడదు. మేము రిక్వెస్ట్ చేస్తున్నది ఏమిటంటే ఇంతమందిమి ఒప్పుకొన్న తరువాత డెమొక్రటిక్‌గా రూల్ 304 క్రింద ఈ అంశాన్ని చర్చించడానికి ఒప్పుకోండి. వారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ , సైటేషన్స్ అనీ టైంనుఅంతా తినేస్తున్నారు. దయచేసి టైంను వేస్ట్ చేయవద్దు. చివరికి మీరు ఒప్పుకోక తప్పదు. ఎందుకంటే 4, 5 వందల కోట్ల రూపాయలు దిగమింగుతుంటే మేము చూస్తూ ఊరుకోము. We have come here to protect the interests of the people. They cannot take the House for a ride.
ఉ 10.20

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎజెండా ప్రకారం పోదాం, షార్ట్ నోటీసు క్రింద వచ్చే అంశాలన్నీ కూడా పోస్టుపోన్ అవుతున్నాయి, అదే విధంగా పోస్ట్ అయిన 304 లను కూడా వాయిదా వేస్తూ పోతే ఎలా?

శ్రీ ఎన్. రఘువీర్‌రెడ్డి: సార్, ఈరోజు రాత్రి పది గంటల వరకు కూర్చుని పోస్ట్ అయిన ఎజెండా అంతా పూర్తి చేద్దాం . కాకినాడ పోర్టు, మైనారిటీస్ విషయాలు, స్మార్ట్ గవర్నెన్స్ , కృష్ణా నది జలాలు తదితర అంశాలన్నింటినీ రాత్రి వరకు కూర్చుని చర్చిద్దాం . అందులో తప్పేముంది? We have come here to protect the interests of the people. They cannot take the House for a ride. మిగిలిన అంశాలన్నింటిపై కూడా ఈరోజు చర్చ జరుగుతుందని మీరు ఇప్పుడే చెప్పండి.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు. )

మేడమ్ స్పీకర్: దయచేసి సభ్యులందరూ వినాలి. ఎజెండాలో ఏదైతే వుందో దాన్ని డిస్కస్ చేయాలి. ఇంతకుముందు నుంచి కూడా నేను ఈ విషయాన్ని చెబుతూనే వున్నాను. స్పీకర్ దగ్గర మాట్లాడినవన్నీ కూడా ఎజెండాలోకి రావు. ఈరోజు వున్న ఎజెండాను పూర్తి చేస్తే రేపు వేరే వాళ్లకు అవకాశం వస్తుంది. Day after tomorrow, you will get an opportunity to discuss. దేనినైనా అడ్మిట్ చేసిన తర్వాత సభ్యులందరూ కోఆపరేట్ చేస్తే డిస్కస్ చేయవచ్చు. దయచేసి సభ్యులందరూ కూడా సహకరించాలి. దయచేసి వినండి. సిపిఎం, టిఆర్ఎస్ వాళ్లు ఇచ్చిన 304 లు కూడా వున్నాయి. ముందు ఈరోజుకు రూల్ 304, 74 లక్రింద పోస్ట్ అయిన వాటిని డిస్కస్ చేద్దాం . రేపు మిగతా విషయాలను టేకప్ చేద్దాం . డే ఆఫ్టర్ టుమారో రెండు 304లు, రెండు 74 లు వస్తాయి. దయచేసి అందరూ సహకరించండి, ఈరోజుకు పోస్ట్ అయిన 304, 74 లను డిస్కస్ చేద్దాం . మీరు ఏ ఇష్యూనైతే అడిగారో దాన్ని తప్పకుండా నేను డే ఆఫ్టర్ టుమారోకు పోస్ట్ చేస్తాను. రూల్ 304, 74 ల క్రింద ఇష్యూస్‌ను ఎలా చేయాలా, వద్దా అన్నది , it is the discretion of the Speaker. అయినా గాని మిమ్ములను అడిగే మీరు చెప్పిన విధంగానే పోస్ట్ చేసుకుంటూ వస్తూ అందరికీ అవకాశం ఇస్తున్నాను. రూలింగ్ పార్టీ వాళ్లు అడిగినా, వేరే పార్టీ వాళ్లు అడిగినా it is

the discretion of the Speaker. ఈరోజు ఎజెండాలో పెట్టుకున్న 304, 74 లను జీరో అవర్ కాగానే టేకప్ చేసి డిస్కస్ చేద్దాం . ఈవిధంగా ఈరోజు కార్యక్రమాన్ని ముగించుకుంటే డే ఆఫ్టర్ టుమారో రెండు 304 లు, రెండు 74 లను టేకప్ చేయడానికి అవకాశం వస్తుంది. దయచేసి ఛైర్‌తో సహకరించండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మా సమస్య పూర్తిగా అర్థమై కూడా ఈవిధంగా మీరు మాట్లాడడం న్యాయం కాదు. గడచిన నిన్న, మొన్న, ఆమొన్న నుంచి, మూడు రోజుల నుంచి అడుగుతున్నాం . స్మార్ట్ గవర్నెన్స్ మీద ఇచ్చిన 304 మా కోటాలో వచ్చింది. పోస్ట్‌పోన్ చేయడం, డిస్ఎలౌ చేయడం స్పీకర్‌గారి discretion అయినప్పటికీ, రోజుకు ఒకటి ఎలౌ చేస్తే మాకు ఈపాటికి మూడు 304లు, మూడు కాలింగ్ అటెన్షన్లు ఇచ్చే ఆనవాయితీ వుంది కదా. ఈరోజు ఎజెండాలో స్మార్ట్ గవర్నె న్స్‌పై పోస్ట్ అయిన 304 ఈరోజు ఇచ్చినది కాదు, అది beginning of the last week లో ఇచ్చిన 304. నిజానికి దానిపై అప్పుడే చర్చ జరిగి వుంటే ఇప్పుడు ఈ 304 మాకు వచ్చేది. ఆవిధంగా అది పూర్తి కాలేదు కాబట్టి ఆ తప్పు కేవలం మాదేనా? హౌస్‌ను ప్రాపర్‌గా నడిపించుకోవలసిన అవసరం, బాధ్యత మొదట ప్రభుత్వానిది తర్వాతనే మాది. సరే, దానికి వాళ్లను మేము తప్పుబట్టడం లేదు. ఏదేమైనా మా 304 పోయిన వారంలో రాలేదు , అది ఇప్పుడు పోస్ట్ అయింది. అదే 304 కాకుండా దానికంటే ఇంకా ప్రాముఖ్యత గల మరొక 304 అంశం మా దృష్టికి వచ్చింది. నాలుగైదు వందల కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది. స్మార్ట్ గవర్నెన్స్ కు సంబంధించి ఇచ్చిన 304కు బదులుగా కాకినాడ పోర్టుకు సంబంధించిన 304ను ఇవ్వమని మూడు రోజుల నుంచి అడుగుతున్నాం, లోపల అడిగాము, బయట అడిగాం . ఇంతకు ముందు ఎలౌ చేసే ఆనవాయితీ లేదా? అని అడుగుతున్నాను. గడచిన మూడు, నాలుగు సంవత్సరాలుగా, నేను ఇక్కడికి వచ్చిన తర్వాత ఇటువంటి ఆనవాయితీలు కోకొల్లలుగా వున్నాయి. ఇచ్చిన 304, 74 లకు బదులుగా మరొక 304, 74 లను పోస్టు చేసుకున్న పరిస్థితులు గతంలో చాలావరకున్నాయి. అదే ఆనవాయితీ ప్రకారమే అడుగుతున్నాం . కాకినాడ పోర్టు గురించి డిస్కస్ చేయడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? స్మార్ట్ గవర్నెన్స్‌కు బదులు కాకినాడ పోర్టు గురించి డిస్కస్ చేద్దామంటే మీకెందుకు అభ్యంతరం? ఫ్లోర్ లీడర్స్‌కు అభ్యంతరం లేకుంటే నాకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదని మీరన్నారు. మా విప్ సురేష్‌రెడ్డిగారు ఫ్లోర్ లీడర్స్ అందరినీ అడిగారు, ఒక్క తెలుగుదేశం పార్టీ తప్ప అందరూ కూడా దీని మీద చర్చించడానికి ఒప్పుకున్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు ఒప్పుకోలేదు కాబట్టి ఈ అంశాన్ని డిస్కషన్‌కు ఎలౌ చేయమని అన్నారట. నిన్న సాయంత్రం కూడా ఈ విషయం గురించి విచారిస్తే, చీఫ్ మినిష్టర్ గారి నుంచి ఇన్ఫర్మేషన్ రాలేదని అన్నట్లు తెలిసింది. హౌస్‌ను నడిపేది చీఫ్ మినిష్టర్ గారా? మీరా? చీఫ్ మినిష్టర్‌గారు చెప్పినట్లుగా, ఆయన ఆదేశాల మేరకు, ఆయన నిర్దేశించిన సమస్యలపైనే అంశాలపైనే హౌస్‌లో చర్చించుకోవాలంటే, ఆ సమస్యలను చర్చించడానికేనా మేము ఉన్నది ఇక్కడ? మాకు హక్కులు లేవా? ఇక్కడ మీరు మానోర్లు నొక్కేయడం న్యాయం కాదు. You should protect our interests. మమ్ములను మీరు కాపాడాలి.

మేడమ్ స్పీకర్ః రాజశేఖర్ రెడ్డిగారూ, గతంలో మార్పులు చేసిన మాట వాస్తవమే. దాని వల్ల కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి కాబట్టి ఆవిధంగా చేయడానికి వీలు కాదని మనమంతా అనుకున్నాం .

DR.Y.S.RAJASEKHARA REDDY: We are not a party to that.

MADAM SPEAKER: Please resume your seat. I will let you know. ఎజెండాలో 304 క్రింద ఏ ఇష్యూ అయితే వుందో దాన్నే డిస్కస్ చేస్తున్నాం . ఏవిధమైన మార్పులు లేకుండా గత బడ్జెట్ సెషన్ నుంచి చేస్తున్నాం . ముఖ్యమంత్రిగారు వచ్చేవరకు, చెప్పే వరకు ఆగాలని చెప్పలేదు. గౌరవ సభ్యులందరూ సహకరించినట్లయితే ఎజెండాలో వున్నటువంటి 304, రూల్ 74 ల క్రింద వుండే ఇష్యూలను డిస్కస్ చేయడానికి ఈరోజు అవకాశం వుంది. రేపు కూడా అదే విధంగా చేస్తే day after tomorrow, you will get the opportunity. మీరు ఇచ్చిన 304, 74 లు కూడా వస్తాయి. I will

definitely allow.  మిమ్మల్ని అడిగే తీసుకుంటున్నాను కాబట్టి I will allow you to discuss on the Floor of the House.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:  అధ్యక్షా, మా రిక్వెస్ట్ ఒకటే.  ఎప్పుడైనా సరే, శాసనసభలో ప్రాతినిధ్యం వున్న పార్టీలన్నీ మాట్లాడితేనే సభకు ఔన్నత్యం, హుందాతనం వుంటుంది.  లాస్ట్ సెషన్‌లో you were kind enough to post one matter. కాని దానిపై చర్చ జరగలేదు. .  ఈ సెషన్‌లో మిమ్ములను ప్రత్యేకంగా కలిసి అడిగాము.  మీ ఛేంబర్‌లో జరగవలసిన చర్చ ఇక్కడ జరుగుతున్నందుకు చాలా బాధగా వుంది.  ఏదైనా ప్రాపర్‌గా జరగవలసిన అవసరం వుంది.
ఉ.10.30

ఏది ఏమైనా మా రిస్కుకు రావాలని ప్రార్థిస్తున్నాని .  మీకు డిస్‌క్రిషనరి పవర్స్ ఉన్నాయి . ప్రతి పార్టీకి అవకాశం ఇవ్వండి?  పార్టీకి ఒకటి, ఒకటి పెట్టండి? కాని, మేము మౌన ప్రేక్షక పాత్ర వహించాలంటె ఎలా, రావద్దని అంటె, మేము రాము .  ఖచ్చితంగా మీరు మా రిస్కుకు రావాలి . రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకు సంబంధించిన పెద్ద సమస్య అది – దానిని తప్పకుండా డిస్కస్ చేయవలసిన అవసరం వుంది .  దయచేసి ఎజెండాలో ఇన్‌క్లూడ్ చేసి అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను .  ఈ వినింగు పెట్టండి?  కావాలంటె, మధ్యరాత్రివరకు పెట్టండి? అందరు సిద్ధంగా వున్నారు .

మేడమ్ స్పీకరు – ఎజెండాలో లేని సబ్జెక్ట్సు డిస్కస్ చేస్తే, రేపు , ఎల్లుండి ఎలా చేస్తాను – ఆలోచించి చెప్పుతాము . ఈరోజు ఎజెండాను డిస్కస్ చేయాలి కదా? ఉన్న 304, 74 ఉన్నాయి, అవి కంప్లీట్ చేయాలి .  కాబట్టి, జీరో అవర్‌కు పోదాము . ఎజెండాలోకి వచ్చిన తరువాత ప్రయారిటీస్ అంటె ఎట్లా?  దయచేసి కో ఆపరెట్ చేయండి?  ఎజెండాలో ఏది వుందో అది డిస్కస్ చేస్తాము .  రేపు ఎలా చేస్తాను .  మీకు అవకాశం దొరుకుతుందండి.  రేపు పోస్టు చేస్తానండి.

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, కోఆపరేట్ చేయండి,  చేయండి అని మా ప్రక్క తిరిగి అంటారు ఏమిటి అధ్యక్షా?  మేము కోఆపరేట్ చేయడానికి పూర్తిగా సిద్ధంగానే వున్నాం .  ఈవినింగుదాకా కూర్చుంటాము అధ్యక్షా, రాత్రి అంతా కూర్చుందాము అధ్యక్షా , రేపు కూడా కుటిన్యూ చేసుకుందాము అధ్యక్షా నంబర్ ఆఫ్ అవర్స్ పెంచారు – మా కోటాలో మాకు రావలసిని 304 మాకు ఇవ్వకుండా వున్నారు .  10 రోజుల క్రితం నోటీసు ఇచ్చాము .  ఇంతకు ముందు చాలా సార్లు మార్చుకున్నాము .  ఎప్పుడు కూడా మార్చుకోవడానికి అవకాశం లేదు అని ఎప్పుడు కూడా ఒప్పుకోలేదు అధ్యక్షా .  మాకు సంబంధించిన 304 – స్మార్టు గవర్నమెంటు గురించి డిస్కషన్ జరగాలని అడిగాము .  కాకినాడ పోర్టు చర్చ సాయంత్రం పెట్టండి.  ఈ వినింగు వరకు కూర్చుంటాము .  మాకు అభ్యంతరం లేదు .  కాబట్టి, తప్పనిసరి కాకినాడ పోర్టుకు సంబంధించిన 304 ను చర్చించాల్సిన అవసరం వుంది అని సవినయంగా మనవిచేస్తున్నాను .

(అధికార పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం )

శ్రీ నోముల నర్సింహయ్య – తమద్వారా విజ్ఞప్తి చేసేది ఏమిటంటె, గత సెషన్‌లో మా ముగ్గురికి సంబంధించిన 304లు రాలేదు .  ఇప్పటికి కూడా ముగ్గురికి సంబంధించినవి వున్నాయి .  ఇంకా మూడున్నర గంటల సమయం వుంది . ఈరోజు బిజినెస్ అంతా కంప్లీట్ చేసి, ఎట్టి పరిస్థితిలో అయినా కాకినాడ పోర్టుకు సంబంధించినది తీసుకోవాలి . ప్రజాప్రతినిధులకు, ప్రజలకు సంబంధించింది . కాబట్టి, దానిని కూడా తీసుకోండి .  నిన్న తమరికి ఎడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాము .  రు . 4,200 కోట్లకు సంబంధించింది, దానిని శాసనసభ పరిగణలోకి తీసుకోవాలి.  పోయిన సెషన్‌కు సంబంధించింది – ఇప్పటిదాకా రాలేదు . కాబట్టి, ఈరోజు రెండున్నర గంటల దాకా అయినాసరె కూర్చుని సబ్జెక్టు పూర్తి చేస్తె

బాగా వుంటుందని మా విజ్ఞప్తి . ఇది, తమరి చాంబరులో మళ్లీ ఒకసారి చర్చిస్తేతప్ప సభా సమయాన్ని వృధా చేయడం ఆగదు .

మేడమ్ స్పికరు – దయచెసి, కోపరేట్ చేయండి. ఇవాళ ఎజెండాలో వున్న 304,74 లు దయచేసి కంప్లీట్ చేసుకుందాము . ప్లీజ్ కోపరేట్ . అదే విధంగా 304 రేపు కంప్లీట్ చేసుకుందాము . డే ఆఫ్టర్ టుమారో తప్పకుండా అవకాశం వుంటుంది . నేను పోస్టు చేస్తాను అండి. 304 క్రింద పోస్టు చేస్తానండి.

శ్రీ జె .సి . దివాకరరెడ్డి (తాడిపత్రి)– వర్కింగు లంచ్‌పెట్టి చేయండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకరు– ఆ 304 నే నేను ఎలా చేస్తానండి? అవకాశం వుంద కాదా? దయచేసి, రెగ్యులర్ ఎజెండాలోకి వెళదాము. రెండు కూడా పూర్తి చేస్తాము ఇప్పుడు . రేపు, ఎల్లుండి కోపరేట్ చేస్తే తప్పకుండా కంప్లీట్ చేసుకోవచ్చు . డే ఆఫ్టర్ టుమారో తప్పకుండా వస్తుంది . దయచేసి కోపరేట్‌చేయండి? ఎజెండా పూర్తి చేసుకుందాము . ఇవాళ కోపరేట్‌చేయండి? డె ఆఫ్టర్ టుమారో మికు అవకాశం వుంటుంది . జీరో అవర్ తీసుకుందాము .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి ః నో మీరు మా నోళ్లు నొక్కె ప్రయత్నం చేస్తున్నారు అధ్యక్షా . మా రైటు అధ్యక్షా ... ఇది ఎక్కడి న్యాయం అధ్యక్షా? 10 రోజుల క్రితం ఇచ్చిన నోటీసు చర్చించాలి . మీరు మార్చుకోవడానికి వీలు లేదు అని కొత్త సంప్రదాయాలు పెడుతున్నారు అధ్యక్షా . ఇది వద్దు అధ్యక్షా . ఇది మాకు సంబంధించిన హక్కు – అయినప్పుడు ఆ హక్కును పరిరక్షించేబాధ్యత మీది కాదా అధ్యక్షా? మా నోళ్లు నొక్కే కార్యక్రమం చేస్తే ఎట్లా? ......

(అంతరాయం )

ఎట్లా తీసేశారు మీరు? మా రైటును మేము ఎట్లా ప్రొటెక్టు చేసుకోవాలి? ప్రొటెక్టు చేసుకునే అకాశం మీరు ఇవ్వరు? నొ – దిస్ ఈజ్ నాట్ కరెక్టు .

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు – అధ్యక్షా, వ్యవహారం చూస్తుంటె, ఈ హౌసు ఏ విధంగా నడవాలి, ఎట్లా నడవాలి, స్పీకరు ఎట్లా నడవాలి, గవర్నమెంటు ఎట్లా నడవాలి, మిగతా ప్రతిపక్ష పార్టీలు ఎట్లా నడవాలి, ఇది అంతా నేను చెప్పినట్లు నడవాలి అనేటటువంటి విధానంలో రాజశేఖరరెడ్డిగారు వుండడం మంచిది కాదు . 304 ఇచ్చినా కూడా మీ ఇష్టం – ఈవెన్ ప్రయారిటీస్‌ను సెలెక్టు చేసుకునేది కూడా మీ ఇష్టం . మేము కాదు అనడం లేదు . ప్రయారిటీస్ సెలెక్టు చేసుకున్న తరువాత, మీరు చెప్పిన తరువాత మిరు ఏది పూర్తి చేయాలంటె అది పూర్తి చేయాలి . స్పీకరుకు డిస్‌క్రిషన్ ఉన్నప్పటికి మనకు వుండె టైమ్ ప్రకారం – పొలిటికల్ పార్టీలు ఇచ్చిన ప్రయారిటీస్ ప్రకారం పోస్టు చేస్తున్నారు . ఎజెండాలోకి వచ్చిన తరువాత వేరేది చర్చించడానికి వీలు లేదు . నోటీసు ఇచ్చేవరకు అది పోస్టు అయ్యేవరకు మాకు రైటు వుంది . పోస్టు చేయడానికి స్పీకరుగారికి పవర్ వుంది . కాని, గవర్నమెంటు వెనుకంజ వేస్తున్నది అంటున్నారు – అది కాదు .
ఉ. 10.40

కావాలంటే ఎల్లుండి పోస్ట్ చెయ్యమనండి. మేము ఆన్సర్ చెయ్యడానికి రెడీగా ఉన్నాము. మిగతా ప్రతిపక్ష నాయకులకు ఛాన్స్ లేకుండా, గవర్నమెంట్‌కు ఛాన్స్ లేకుండా, ఏ మెంబరూ మాట్లాడకుండా, 'మేమే మాట్లాడాలి, మేము చెప్పేదే జరగాలి' అంటే ఎట్లా? హౌస్‌కి వచ్చిన ఎజెండాను ఎట్లా మారుస్తారు? Just tell me. How can you change it? It can be changed with the consent of the whole House. It cannot be changed with the consent of a single party. This we should know. We are ready to answer. It is very important issue for the State. We are ready to answer it. కాకినాడ పోర్ట్ విషయం పోస్ట్ చెయ్యండి, నర్సింహయ్యగారు, చంద్రశేఖర్‌గారు అడిగినవి పోస్ట్ చెయ్యండి. We are ready to answer. ఎంతసేపూ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ట్యాక్టిక్ ఏమంటే, ఎట్లా బిజినెస్ స్టాల్ చెయ్యాలి అనేదే. ఈ రోజు ఎజెండా కంప్లీట్ కాకపోతే రేపటికి పోతుంది, రేపు కాకపోతే ఎల్లుండికి పోతుంది. అనుకున్నది ఏదీ రాదు. మిగతా ఫ్లోర్ లీడర్స్‌కు కావలసినవి రావు. తమరు మా రెస్క్యూకి రావాలి. It is not a good tradition and I hope all other opposition leaders and floor leaders will support our stand and will support the stand of the Speaker. They have to come to the rescue of the House and protect the rights of other Members. They do not have any right over the agenda. The House alone has got right over the agenda. The Speaker has got right over the agenda. You do not have any right as on today.

MADAM SPEAKER: I can tell him.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్, ఈ హౌస్‌లో ఎజెండా నడుపుకునే విషయం అనేక సందర్భాలలో మనం చర్చించాము. కానీ చాలా సందర్భాలలో మనం స్పీకర్‌గారి రూమ్‌లో కొన్ని విషయాలు మాట్లాడుకుంటున్నాము. బి.ఎ.సిలో కొన్ని విషయాలు మాట్లాడుకుంటున్నాము. దురదృష్టవశాత్తు అవి అఫిషియల్ రికార్డ్ లేకుండా , జిస్ట్ మాత్రం చెబుతున్నాము. టైం టేబుల్ మాత్రం చెబుతున్నాము. జంటిల్‌మెన్ డిస్కషన్ ఇంప్లిమెంటేషన్‌లోకి వచ్చే సరికి సమస్య వస్తోంది. ఈ రకంగా అయితే అవన్నీ క్యాన్సిల్ చెయ్యండి. ఎజెండాను కూడా ఇక్కడే డిస్కస్ చేద్దాము. లేదా లోపల గల వాటిని కూడా రికార్డ్‌కు తెండి. ఇంద్రసేనా రెడ్డి ఏం మాట్లాడారు, ఇటు, అటు వారు ఏం మాట్లాడారు అనేది వస్తుంది. ఇటువంటి సందర్భం ఇంతకు ముందు కూడా 304అంశానికి సంబంధించి అధికార పక్షం నుండి వస్తే, మార్చుకుంటామంటే, ఇటు వైపు సభ్యులు '' మాకు చెప్పకుండా ఎట్లా మార్చుకుంటారు'' అనే చర్చ వచ్చింది. ఇటువంటి దానికి ఎక్కడో అక్కడ ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఇక్కడే థరోగా డిస్కస్ చేసి, ఈ రోజే కన్‌క్లూజన్‌కు వద్దామంటే అభ్యంతరం లేదు. ఎజెండా ప్రకారం ముందుకు పోదాము. మీ ఛేంబర్‌లో కానీ బి.ఎ.సిలో కానీ డిసైడ్ చేద్దాము అంటే కూడా ప్రాబ్లమ్ లేదు. అటూ, ఇటూ కాకుండా డ్రాగ్ చేయడం మంచిది కాదు. ఎజెండా ప్రకారం పోయి, ఫ్లోర్ లీడర్స్‌ను లేదా బి.ఎ.సిని పిలిచి, రికార్డ్‌కి వచ్చి, అది చేద్దామంటే సరే. ఒక ఫర్మ్ డెసిషన్‌కి వచ్చి, ఇంప్లిమెంట్ చేసే విధంగా ఆలోచన చేస్తే మంచిది. అంతే కానీ రోజూ ఎజెండా మీద డిస్కస్ చెయ్యడం అంటే టైం వేస్ట్ అవుతుంది. అందరికీ నష్టం.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఎజెండా మిగిలి పోతే మళ్లీ నెక్ట్స్ డేకి ప్రతిసారీ వస్తోందా? అదేం లేదే. క్వశ్చన్స్ అయినా అనుకుంటేనే వస్తాయి. 304, 74 నిబంధనల క్రింద అంశాలకు సంబంధించి రేపు ఏది రావాలి అనేది ఈ రోజున మీ దృష్టికి తెచ్చి, మా పార్టీకి గల హక్కులను, ఆ ప్రకారం మేము అడిగిన దాని ప్రకారం పోస్టింగ్ చెయ్యడం ఆనవాయితీ అవునా, కాదా? 304 నియమం క్రింద రెండవదయిన స్మార్ట్ గవర్నెన్స్ బదులు కాకినాడ పోర్ట్ వెయ్యాలని సోమవారం అడిగిన విషయం వాస్తవమా, అవాస్తవమా? ఇంతకు ముందు ఈ విధంగా చెయ్యలేదా? ఇంతకు ముందు చేసే, ఇప్పుడెందుకు చెయ్యడం లేదు? అంతా ప్రభుత్వం చెప్పినట్లుగానే చెయ్యాలని ఉందా?

మేడమ్ స్పీకర్ః ఆల్‌రెడీ చెప్పారు. ప్రతి సారీ అంటే కష్టం. ఇది ఇప్పుడే కదా చెప్పారు? మళ్లీ అదే రిపీట్ చేస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వారి 304 నియమానికి సంబంధించి మేము ఎప్పుడూ అబ్జెక్ట్ చెయ్యలేదు. వెనక్కి వారు తీసుకున్నదీ లేదు. ఇది కానే కాదు. ఆనవాయితీ ప్రకారం మా రైట్ ఇది. 304 విషయం మార్చాలని అడిగినా, అదే పెట్టారు. దీని మీద మాట్లాడడానికి మాకేం అభ్యంతరం లేదు. కాకినాడ పోర్ట్ అంశం ఈ హౌస్ అయ్యే లోగా తప్పకుండా తీసుకుంటామని ఏమయినా మీరు చెబుతారా? అవసరమయితే శుక్రవారం.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. నేను చెబుతాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః శుక్రవారం నాడు నాన్ అఫిషియల్ రెజల్యూషన్ ఉంటుంది కనుక రేపు షార్ట్ డిస్కషన్ కానీ లేదా 304 నియమం క్రింద కానీ తీసుకోవాలి. మిగతా సభ్యులు అడిగిన 304 కింద అంశాలు కూడా తప్పకుండా ఇచ్చే అవసరం ఉంది. నర్సింహయ్యగారు, చంద్రశేఖర్‌గారు, ఒవైసీ గారు అడిగారు. ఇవ్వండి. ఈ రోజు కాకపోతే రేపయినా ఎంత రాత్రయినా కూర్చుంటాము. స్మార్ట్ గవర్నెన్స్ కానివ్వండి. రేపు ఎంత సేపయినా కాకినాడ పోర్ట్ గురించి తీసుకుంటాము అని హామీ ఇవ్వండి. మీరు నెంబరాఫ్ డేస్ పెంచరు. ఇష్యూస్ రానివ్వరు. టైం పెంచరు. ఈ రోజు, రేపు ఎంత రాత్రయినా కూర్చుందాము. ఏదో ఒక సొల్యూషన్‌కు రండి.

మేడమ్ స్పీకర్ః ఎజెండా ప్రకారం వద్దాము. మీరు ఇంతకు ముందు చెప్పిందే తిరిగి రిపీట్ చేస్తున్నారు. ఏదయితే నా ఛేంబర్‌లో అనుకున్నామో ఆ ప్రకారం ఏ పార్టీకి వచ్చిన 304 అంశం అయినా 15 నిమిషాలలో ముగించి, మంత్రిగారి రిప్లయ్ తరువాత క్లారిఫికేషన్స్‌కు two or three minutes for each partyకి ఇస్తే ప్రతి 304 అంశం పూర్తవుతుంది. రూల్ 74 గురించి మంత్రిగారు చెబుతారు తరువాత సిగ్నిటరీస్‌కు క్లారిఫికేషన్‌కు 5 నిమిషాలు ఇస్తే అవికూడా పూర్తవుతాయి. ఆ విధంగా చేస్తే ఏ రోజు ఎజెండా ఆ రోజు పూర్తవుతుంది. కానీ అట్లా జరగడం లేదు కనుక సభ్యులంతా సహకరిస్తే, ఇంకా రెండు రోజులు టైం ఉంది కనుక సరిపోతుంది. ఎజెండాలో లేనివి చర్చించాలని అనుకోవడం It is not correct. It is not proper. ఈ రోజు ఎజెండాలో గల 304, 74 అంశాలను పూర్తి చెయ్యండి. Day after tomorrow you will get an opportunity. ఏ సబ్జెక్ట్ తీసుకున్నా కూడా, though it is the discretion of the Speaker. నేను మీకు అవకాశం ఇస్తాను. ఆయా పార్టీలకు సంబంధి, ఏ 304 అంశాలున్నా అడ్మిట్ చేస్తున్నాను. మీరు ఇవ్వండి,ఎస్యూరెన్స్ ఇస్తాను. అయితే అందరూ సహకరిస్తే, అన్నీ జరుగుతాయి కనుక please co-operate with the Chair. ఇప్పుడు 10 నిమిషాలు తక్కువ 11 గంటలవుతోంది. ఇంత వరకూ క్వశ్చన్స్ కాలేదు. ఇంకా జీరో అవర్, 304, 74 నియమాల కింద అంశాలున్నాయి. దయచేసి సహకరించండి. క్వశ్చన్స్ అన్నీ deemed to have been aswered అని చెప్తాను. Please co-operate with the Chair. Now, let us go to Zero-Hour.

(ఇంటరప్షన్స్)

SRI N. RAGHUVEERA REDDY: You please assure us. మీ హామీ ప్రకారం పూర్తిగా కోఆపరేట్ చెయ్యడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈరోజు ఎజెండా పూర్తి అయ్యే వరకూ సభను కంటిన్యూ చెయ్యండి. రేపటికి ఉన్న ఎజెండాలో మిగతా వారు అడిగినవి ఉంటే.....

MADAM SPEAKER: No. It is not correct. What is this, Mr. Raghuveera Reddy? మీకు సంబంధించినంత వరకూ చెప్పండి. వేరే వారివి ఎందుకు?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః సరే. మేము ఇచ్చిన కాకినాడ పోర్ట్ విషయం ఖచ్చితంగా రేపు ఎంత సేపయినా సరే జరుపుదాము అని మీరు ఎస్యూరెన్స్ ఇవ్వండి.

ఉ.10.50

మేడమ్ స్పీకర్:- మీరు కూర్చోండి నేను చెబుతాను. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. మీరు కూడా వినండి. నా తరఫున అస్యూరెన్స్ రాదు. I am not in the Government. But one thing. ఎట్లా డిస్కషన్ జరగాలన్నా ఏదైనా సరే నేను చెబుతున్నాను - సభ్యులందరూ కో ఆపరేట్ చేస్తే మనం అన్నీ కూడా పూర్తి చేసుకుంటాము. మనం ఆ విధంగా కాకుండా టైమ్ ప్రొలాంగ్ చేసుకున్నట్లయితే ఎట్లా పూర్తి అవుతుంది? మీరు అందరూ మాకు నచ్చినట్లు మేము మాట్లాడతాము మీరు మాత్రం అన్నీ ముగించండి అంటే it is very difficult for the Speaker. మీరు అందరూ కూడా కో ఆపరేట్ చేయండి. నేను డెఫినెట్‌గా పోస్ట్ చేస్తాను. You can discuss.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- మేడమ్ అజెండాలో పోస్ట్ చేయండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- ఇప్పటికైనా కూర్చోండి. ఇప్పటికైనా పూర్తి చేద్దాము.

(అంతరాయం)

ఎట్లా అండీ? పోస్ట్ చేస్తాను అన్నాను కదా? మీరు కో ఆపరేట్ చేస్తే అయిపోతాయి. మీరు సహకరించండి. ఇలా చేస్తే ఎలా? ఇవ్వాళ్టి బిజినెస్ కావాలి కదా. మీరు సహకరిస్తే అయిపోతుంది. మీరు టైమ్ చూడండి. ప్లీజ్ కో ఆపరేట్.

(అంతరాయం)

ఇవ్వాళ్టి బిజినెస్ పూర్తి చేద్దాము. రేపు ఇలాగే చేద్దాము.

(అంతరాయం)

ఇటీజ్ నాట్ కరక్ట్.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- మీరు పోస్ట్ చేయడానికి ఒప్పుకున్నారు. We thank you very much for that.

మేడమ్ స్పీకర్:- మీరు సహకరిస్తే అన్నీ జరుగుతాయి. సహకరించకపోతే ప్రాబ్లమ్ వస్తుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- వారు సైంధవుల్లా అడ్డుపడతారు. డిస్కషన్ కాకుండా.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

## స్పెషల్ మెన్షన్

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- మేడమ్ స్పెషల్ మెన్షన్ ఉంది. మంత్రి గారు కూడా సభలో ఉన్నారు. నేను మీ ద్వారా పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ దినం చాలా మంది సర్పంచులు వెనుకబడిన జాతుల వారు, ఎస్.టి కులానికి చెందిన వారు ఉన్నారు. 2002 సంవత్సరానికి ఆడిట్ అయితేనే ఫర్దర్‌గా పంచాయతీ రాజ్ నిధులు విడుదల చేస్తామని పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఆదేశాలు వెళ్లాయి. వారు చాలా మంది వెనుకబడిన కులాల వారు. వారికి చదువు ఉండదు. ఆడిట్ జరగవలసిందే. నిధులు దుర్వినియోగం కాకుండా చూడవలసిందే. ప్రభుత్వం పంపించిన ఆదేశం మంచిదే. కాకపోతే 2001 సంవత్సరానికి ముందు పాత సర్పంచులు ఉన్నారు. వారివి సరైన రికార్డులు లేనందువల్ల పాత సర్పంచుల లెక్కలు ఆడిట్ చేయకపోతే కొత్త నిధులు రావు. ప్రభుత్వం ఆలోచన చేసి పాత దానికి ఏదైనా చట్టం తీసుకు వచ్చి సెక్రటరీ గారు పాతవి పక్కన పెట్టి కొత్త దానికి మాత్రం నిధులు మంజూరు చేసే విషయం గురించి పంచాయతీరాజ్ శాఖమంత్రి గారు ఆదేశాలు సవరిస్తే బాగుంటుందని చెప్పి వారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:- స్పెషల్ మెన్షన్ అన్నారు. గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకుంటాను.

(అంతరాయం)

MADAM SPEAKER : This is special mention. Not zero hour.

శ్రీ వై. రామకృష్ణుడు:- మైసూరా రెడ్డి గారు సెపషల్ మెన్షన్ చేశారు with regard to audit in the Panchayat Raj Department. Audit has been pending for a long time. That is why we want to complete it. So we have given very strict instructions to complete the audit. Anyway, suggestion has been gven by Hon'ble Member. We will get it examined.

## జీరో అవర్

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి):- అధ్యక్షా, బాపట్ల పురపాలక సంఘంలో 1 వ వార్డుకు సంబంధించిన బేతనీ కాలనీ లెప్రసీ అసోసియేషన్ వారు వారి ఇబ్బందులను, విజ్ఞప్తులను గురించి ఈ జీరో అవర్‌లో ప్రస్తావిస్తున్నాను. అక్కడ దాదాపుగా 900 మంది సభ్యులు ఆ సొసైటీ ఏరియాలో నివసిస్తున్నారు. లెప్రసీ నుంచి విముక్తి పొంది ఆరోగ్యవంతమైన సభ్యులు వారి పిల్లలు ఎన్నో చేనేత పరికరాలు, చేనేత వస్త్రాలు కుట్టుపనులు కాని, అల్లికలు కాని తయారు చేసి ఇతర ప్రదేశాలకు పంపిస్తున్నారు. అలాగే మహిళలు జీవనోపాధి కొరకు సిమెంటు ఇటుకలు తయారు చేస్తున్నారు. పుస్తకాల బైండింగ్, పాల ఉత్పత్తి, వెల్డింగ్ పనులు, తాటి ఆకులు మరియు ఫైబర్ తో తయారు చేసిన వస్తువులు మొదలైన వాటికి డిఆర్‌డిఏ నుంచి ఇతర రంగాల నుంచి తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నారు. అలాగే 1 నుంచి 5 వ తరగతి వరకు దాదాపు 64 మంది విద్యార్థులతో 5 మంది ఉపాధ్యాయులతో ఏర్పరచుకుని నిర్మాణం చేసుకున్న ప్రాథమిక పాఠశాలకు భవన వసతి లేదు. అది మునిసిపల్ ఏరియాలో కలపమని కోరుతున్నారు. గుంటూరు డిఇఓ దగ్గర లాంగ్ పెండింగ్ ఉంది. రు.25 వేలు రిజిస్ట్రేషన్ ఫీజు కట్టారు. దీనిని పరిష్కరించమని కోరుతున్నారు.

ఎమర్జెన్సీ కేసులు సీజనల్ వ్యాధులు రోజు రోజుకు పెరుగుతున్నందువల్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రిఫర్ చేయాలని కోరుతున్నారు. కూర గాయలు పండించుకునే దానికి, హార్టికల్చర్ పనులు అభివృద్ధి పరచుకోవడానికి గాను నిధులు మంజూరు చేయమని కోరుతున్నారు. లెప్రసీ బాగైన ఓల్డేజ్ వారు ఎటువంటి పనులు చేసుకునే అవకాశం ఉండదు కాబట్టి ఇతర రాష్ట్రాలలో

ఇచ్చినట్లుగా కొంత ఆర్థిక సహాయం ఎక్కువగా చేసి రు.200 లు ఓల్డేజ్ పెన్షన్ ఇవ్వమని కోరుతున్నారు. స్పెషల్ కేస్‌గా ఈ అభ్యర్థనలు మన్నించమని కోరుతున్నాను. 340 మంది పేషెంట్స్ జబ్బు నయం అయిన వారు వృద్ధులు ఉన్నారు. వారికి సిమెంట్ రోడ్ ఫారమ్ చేయడం జరిగింది. ఇరువైపులా చదును చేయకుండా ఉన్నందున చాలా ఇబ్బందులు పడుతున్నారు.

వారికి మంచినీటిని మునిసిపాలిటీ ద్వారా అందించాలని కోరుతున్నాను. అక్కడ చేతి వృత్తులవారు ఉన్నారు. వర్షాకాలంలో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి బిల్డింగ్ లేదు. వారికి బిల్డింగ్ శాంక్షన్ చేయమని కోరుతున్నాను. అలాగే అక్కడ ఉండే లెప్రసీ బాగైన వారికి కాని వారి కుటుంబ సభ్యులకు కాని లోన్ శాంక్షన్ చేస్తే దాని ద్వారా ఉపాధి కల్పించుకుంటారని చెప్పి దీనిని కన్సిడర్ చేసి మంత్రి గారు వారికి సహాయం అందచేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దీనిలో ఆరుగురు మంత్రులకు సంబంధించిన విషయాలు ఉన్నాయి. ఇతర మంత్రులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాము.

ఉ 11.00

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి):- అధ్యక్షా, ఇది భారీ పరిశ్రమల శాఖా మాత్యులకు సంబంధించినది. నా నియోజక వర్గంలో చాలా ఇండస్ట్రీస్ వున్నాయి. వాటిలో దాదాపు 70 శాతం వరకు చిన్న, మధ్య, భారీ తరహా పరిశ్రమలు మూతపడి వున్నాయి. వాటిని త్వరలో పునరుద్దరించాలని కోరుతున్నాను. ప్రపంచీకరణ కారణం వలన అన్ ఎంప్లాయ్‌మెంట్ బాగా పెరిగి పోతుంది. క్రొత్త పరిశ్రమలకు మన రాష్ట్ర ప్రభుత్వం బాగా ప్రయత్నం చేస్తున్నప్పటికి కూడా పాత వాటిని పునరుద్ధరించినట్లయితే యువతకు కొంత ఉపాధి కల్పించిన వాళ్లం అవుతాము. నా ప్రాంతంలో ఇండస్ట్రీస్ ద్వారా వచ్చిన కాలుష్యంతో పంట పండించుకునే పరిస్థితి లేదు. ఇండస్ట్రీస్ ఏమో మూత పడి వున్నాయి. ఆక్కడి బీద యువతకు ఏ రకమైన ఆధారము లేదు. అందుచేత ఆ పరిశ్రమలను పునరుద్దరించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో వున్న ఆల్విన్ సంస్థ, ఆల్విన్ వాచ్ కంపెనీ మూతపడి వున్నాయి. కోట్లాది విలువైన ప్రభుత్వ ఆస్తులు ఈ రోజు అన్యాక్రాంతమవుతున్నాయి. ఆ ఇండస్ట్రీస్‌ను కూడా పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలి. అక్కడి కార్మికులకు రావలసిన బకాయిలు కూడా ఇవ్వనందున వాటిని కూడా ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అక్కడ వున్న ఉద్యోగులు అనేక మంది రోడ్ల మీద వున్నారు. చావులకు కూడా గురవుతున్నారు కాబట్టి ఆల్విన్ సంస్థను కాపాడాలని, ఆ ప్రాంతంలో వున్న ఇండస్ట్రీస్‌ను పునరుద్ధరించి ఆ బీద ప్రజలను ఆదుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. సంబంధిత మంత్రిగారు సభలో లేరు. మరి ఎవరు నోటు చేసుకుంటారో తెలియదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- గౌరవ శాసన సభ్యులు తెలియజేసిన విషయాలను నేను మంత్రిగారికి తెలియజేస్తాను. వారికి వున్న సమస్యలు నాకు వున్నాయి. తప్పకుండా ఇండస్ట్రీస్ మంత్రిగారి దృష్టికి తీసుకువెడతాను.

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam, this pertain to the Hon'ble Minister for Revenue. There is a 200 year old grave yard in Paltan, Hyderabad. It has been notified in A.P.Gazette at Sl.No.698 which cearly shows that its area is 1962.7 sq.yards. Wakf Board also constituted a committee on that. But unfortunately, the Collector, Hyderahad about two months back erected a board in the grave yard stating that it is a Government land. I would like to know how a grave yard can become a Government land when it is notified in A.P.Gazette. Wakf Board also mentioned it. During the last two months I personally met the Collector, Hyderabad five to six times. I told him to verify the record and to kindly take out the board. Local muslims use that grave yard. It is about 200 years grave yard. Unfortunately Collector, Hyderabad is not coming forward to cooperate. I request the Hon'ble Minister to please take up the matter with Hyderabad Collector so that the problem can be sorted out.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I have made a note of what the Hon'ble Member has said.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):- అధ్యక్షా, ఇది ఎక్సైజ్‌కు సంబంధించిన అంశం. మంత్రిగారు సభలో లేరు. హోం మంత్రిగారు సభలో వున్నారు కాబట్టి వారు గమనంలో వుంచుకోవాలి. భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గంలో గత నెల అక్టోబర్ 12వ తేదీన గిరిజన మహిళ సోయం బుజ్జిని గొళ్లగట్ట గ్రామంలో వుండే ఎక్సైజ్ పోలీసులు ఆ గూడెం మీద అక్రమంగా దాడి చేసి అభం శుభం తెలియని ఆ గిరిజన మహిళను భద్రాచలం కోర్టుకు తీసుకువచ్చి మరల అక్కడి నుంచి వరంగల్ సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపించారు. తన సోదరి అక్రమ కేసులో ఇరుక్కుందని సోదరుడైన సోయముత్తయ్య పురుగు మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దాదాపు 40 రోజులు అవుతున్నది. ఆ అమ్మాయి ఆచూకి దొరకలేదు. ఆ గిరిజన పల్లె అంతా రోదిస్తూ ఆందోళన చేస్తున్నది. నేను మొన్న సెలవుల రెండు రోజులు భద్రాచలం వెళ్లినప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే ఆ గిరిజన మహిళను అప్పజెప్పాలని, ఎక్కడ పెట్టారంటే దిక్కు తోచక చేతులెత్తేసే పరిస్థితి వున్నది. ఆ గిరిజన మహిళ ముసలి తల్లి రోదన ఎవరికి చెప్పాలి? భర్త లేడు. రెండు సంవత్సరాల చంటి పిల్ల 'అమ్మా' అని ఏడుస్తూ వున్నది.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, రిప్రజెంటేషన్‌ను ఇవ్వమనండి. పరిశీలించి తక్షణమే చర్య తీసుకుంటాము.

శ్రీ శ్రీరాం భద్రయ్య (మహబూబాబాద్):-అధ్యక్షా, ఇది రిజర్వేషన్‌కు సంబంధించిన అంశం. దయచేసి కొంచెము టైమ్ ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. అట్టడుగున వున్న బడుగు, బలహీన, దళిత గిరిజ వర్గాల నాయకుడు పేద ప్రజల ఆశాజ్యోతిలి అయిన మాజీ ముఖ్యమంత్రి మన అన్న ఎన్.టి. రామారావుగారు కన్న కలల ఆశయ సాధన కోసం అహర్నిశాలు, రాత్రింబవళ్లు కష్టపడుతున్న మన ముఖ్యమంత్రిగారిపై ఈ రాష్ట్రంలో వున్న అట్టడుగు, బడుగు, బలహీన, దళిత, గిరిజన ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో వున్నారు. ఎస్.సి., ఎస్.టి., ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కల్పించబోతున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి రైతు ఎలా వెన్నెముక వంటి వారో అలాగే ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి బి.సి.లు వెన్నెముక వంటి వారు కాబట్టి దయచేసి ఎస్.సి., ఎస్.టి., ప్రజలతో పాటు బి.సి. ప్రజలకు కూడా అన్ని రంగాలలో దయచేసి రిజర్వేషన్స్ కల్పించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహరావు(బందరు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, మా నియోజక వర్గంలో అంబర్‌పేట మండలంలో చిన్న, చిన్న పరిశ్రమలు ఉన్నాయి. రెండు మాసాల క్రితం అక్కడ కెమికల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరగడంతో చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని ప్రజలు భయభ్రాంతులయ్యారు. 40 వేల జనాభా వున్న ఈ రెసిడెన్షియల్ ఏరియాలో 50 నుంచి 60 పరిశ్రమల వరకు వున్నాయి. మూడు సంవత్సరాల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ నియోజక వర్గానికి వచ్చినప్పుడు ఈ పరిశ్రమల తరలింపు విషయంలో అధికారులను ఆదేశించారు. ఇది పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, హైదరాబాద్ కలెక్టర్ మరియు ఎం.సి.హెచ్.కు సంబంధించిన ఇష్యూ. ఆ పరిశ్రమలను అక్కడి నుంచి తరలించకపోతే అక్కడ దరిదాపులలో వున్న ఇళ్లు కూడా అగ్ని ప్రమాదానికి గురి అయ్యే పరిస్థితి వున్నది. దీనిపైన త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఫైర్ యాక్సిడెంట్ ప్రొటెన్షియల్ గురించి మాట్లడారు. తప్పకుండా పరిష్కరించడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ గుమ్మడి నరసయ్య(ఎల్లందు):- అధ్యక్షా, ఇది హోం మినిష్టర్‌గారికి సంబంధించిన విషయం. హైదరాబాద్ నగరంలో బేగంపేట నివాసులైన హరిత అనే అమ్మాయి ఇంటి మీద పోలీసు ఆఫీసర్స్ కౌర్ మీనన్‌గారు, కేప్టెన్ మమత ఇద్దరు కలిసి దాడి చేసి ఆ అమ్మాయి ఇంటిలో వున్న వస్తువులు , ఆమెకు సంబంధించిన కాగితాలు పట్టుకుపోయారు. ఆ విషయం ఆగస్టు 9వ తారీఖున జరిగింది. ఇప్పటి వరకు మంత్రిగారికి, డిజిపి గారికి చెబుతూ వస్తున్నది. ఇంతవరకు ఆ అమ్మాయికి న్యాయం చేయలేదు. వాళ్ల మీద చర్య తీసుకోలేదు. త్వరలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఆ ఇష్యూకు సంబంధించి సరైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

SRI T. DEVENDER GOUD: Madam Speaker, we will take appropriate action in the matter.
ఉ.11.10

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఒక ముఖ్యమైన సమస్య తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ హౌస్‌లో మనతోబాటు శాసనసభ్యులుగా వుంటూ దివంగతులైన రాగ్యానాయక్ గారిని తీవ్రవాదులు మట్టుపెట్టిన సందర్భంలో ముఖ్యమంత్రిగారు కొన్ని వాగ్దానాలు చేశారు. రాగ్యానాయక్ గారి కుటుంబ సభ్యులకు ఒక ఇంటిస్థలం, వారి కుమారునికి ఉద్యోగం, దేవరకొండలో వారి స్మారకార్థం ఒక విగ్రహ ప్రతిష్టాపన, రాగ్యానాయక్ గారి పేరుతో ఒక మండలాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేయడం జరిగింది. కానీ యింతవరకు కార్యరూపం దాల్చలేదు. వారు తమ వాగ్దానాలను వెంటనే నెరవేర్చే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్, వారికి సంబంధించి వాగ్దానం చేసిన మేరకు ప్లాట్ లేదా ఉద్యోగం అనే దానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకున్నాము. అది తీసుకోవడం జరుగుతుంది. విగ్రహానికి సంబంధించి కనుక్కుంటాము. మండలానికి సంబంధించిన ప్రస్థావన ఎప్పుడు వచ్చిందో నాకు తెలియదు. ఆ విషయం కూడా కనుక్కుంటాము. ముఖ్యమంత్రిగారు ప్రామిస్ చేసి వుంటే యింప్లిమెంట్ చేస్తాము.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మండలం అనలేదు, బ్రిడ్జ్ అన్నారు. మరలా మండలానికి సంబంధించిన రిజొల్యూషన్ పంపించారు. బ్రిడ్జ్ బదులు మండలం అయితే ఎక్కువ ఉపయోగకరంగా వుంటుంది. దయచేసి కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: సియం గారి ఎస్యూరెన్స్ యింప్లిమెంట్ చేస్తాము. ఆల్ రెడీ ఉద్యోగం ఆర్ ప్లాట్ అనేది నిర్ణయం తీసుకున్నాము. We will implement these two things.

డా. యస్. అరుణ(గుంటూరు): నా నియోజకవర్గంలో స్వామి థియేటర్ దగ్గర ఒక రైతు బజార్ వుంది. దానికి నిధులు కావాలని అడిగినప్పుడు కోర్ట్‌లో కేసు పెండింగ్‌లో వుందని అన్నారు. కోస్ డిస్పోజ్ అయిన తరువాత అడిగితే నిధులు లేవని అంటున్నారు. మంచి భవనం నిర్మించవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా జెకెసి కాలేజ్ నుండి పొన్నెకల్లు వరకు గల రోడ్ రిపెయిర్స్ స్పెషల్ ఆర్అర్‌యం క్రింద చేయాలని అడిగాము. దాన్ని యిమీడియేట్‌గా టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాము. అంబేడ్కర్ బొమ్మ నుండి మునిసిపల్‌పార్క్ వరకు గల రోడ్డు గురించి కూడా అడగడం జరిగింది.

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, శాసనసభ్యురాలు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకుంటాము.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All papers deemed to have been laid on the Table of the House.

1. A copy in each of the Audit Certificate and Annual Accounts of Khadi and Village Industries Board, Khadi and Crafts, Khadi Gramodyoga Mahavidyalaya for the years 1993-94 and 1994-95, as required under Section-22 (2) of Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958.

2. A copy of he 23rd Annual Report of Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 1997-98, as required under Section-619-A (3) of the Companies Act, 1956.

3. A copy of the Annual Accounts of Andhra Pradesh State Road Transport Corporation for the year 2000-2001, as required under Section-33 (4) of Road Transport Corporation Act, 1950.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the preliminary equiry report of the Secretary to Government, Agriculture & Cooperation Department on the purchase of Gunny bags by Sri K.V.Ramana, the then Managing Director, A.P.S.S.D.C. Limited, in pursuance of an assurance given by him while answering L.A.Q.No.5206-X on 12-11-2002.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2002, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

* * * *

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, with your permission, I beg to move :

" That leave be granted to Introduce Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2002."

MADAM SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to Introduce Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2002."

(Pause)

**The motion was adopted and the Bill was Introduced.**

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (రెండవ సవరణ) బిల్లు

SRI K. VIJAYA RAMA RAO : Madam Speaker, with your permission, I beg to move :

" That leave be granted to Introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 2002."

MADAM SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to Introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 2002."

(Pause)

**The motion as adopted and the Bill was Introduced.**

## 3. 2002, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ) బిల్లు

SRI K. VIJAYA RAMA RAO : Madam Speaker, with your permission, I beg to move :

" That leave be granted to Introduce the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2002."

MADAM SPEAKER : Motion moved.
Now, the question is :

" That leave be granted to Introduce the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2002."

(Pause)

**The motion was adopted and the Bill was Introduced.**

## సంతాప ప్రతిపాదన
## మాజీ శాసన సభ్యులు శ్రీ ఎల్. నారాయణ గారి మృతిపట్ల

మేడమ్ స్పీకర్: '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ యల్. నారాయణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. ''

శ్రీ నారాయణ గారు 1972-78 మరియు 1978-83 సంవత్సరాలలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు 1940వ సంవత్సరంలో శ్రీ స్వామి రామానంద తీర్థ గారి నేతృత్వంలో సికింద్రాబాద్‌లో జరిగిన సత్యాగ్రహంలో పాల్గొని అరెస్ట్ అయినారు. వీరు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. హిందూ

మజ్దూర్ సభలో చేరి శ్రీ జయప్రకాష్ నారాయణ, శ్రీ అశోక్ మెహతా గార్లకు దగ్గరయ్యారు. వీరు వివిధ శాసనసభా కమిటీలలో, సమావేశాలలో ఆసక్తిగా, చురుకుగా పాల్గొనెడి వారు.

వీరు 2002, నవంబర్ 14వ తేదీన మరణించారు. వీరి వయసు 86 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషాలపాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.)

## రవాణా శాఖామంత్రి స్టేట్‌మెంట్
## అనంతపురం జిల్లాలో జరిగిన బస్సు దుర్ఘటన గురించి

శ్రీ యం. దామోదరరెడ్డి: అధ్యక్షా, 17.11.2002 తేదీ ఉదయం 8.30 గంటలకు రాయదుర్గ్ డిపోకు చెందిన ఎ.పి. 10 జడ్ 3049 నెంబరు గల ఆర్‌టిసి బస్సు గావి సిద్దేశ్వర దేవాలయం నుండి రాయదుర్గ్‌కు వెడుతూ వుండగా సోమలాపురం వయా హిద్దేహల్ వద్ద కాపలా లేని లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రమాదానికి గురి అయింది. నెం . 252 గుంతకల్లు–చిక్‌జార్ వయా బళ్లారి మీదుగా నడిచే ప్యాసింజెర్ రైలు బస్ వెనుక భాగంలోకి దూకి వెళ్లింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మహిళలతో సహా ఏడుమంది ప్రయాణీకులు మరణించారు. వారి పేర్లు, బసవరాజు, కె.పి. దొడ్డి మండలం, గుమ్మగట్టు, అనంతపురం జిల్లా, వయసు 50 సంవత్సరాలు. గొడుసుల అంజప్ప, చందం మండలం, రాయదుర్గ్, అనంతపురం జిల్లా, వయస్సు 50 సంవత్సరాలు. కుర్య వేదప్ప, డి. హరేహళ్, అనంతపురం జిల్లా, వయస్సు 50 సంంవత్సరాలు. నాసి శంకరమ్మ, డి. హరేహళ్, అనంతపురం జిల్లా, వయస్సు 50 సంవత్సరాలు. కుర్యా యర్రమ్మ, వాసుగూడెం మండలం, డి. హరేహళ్, అనంతపురం జిల్లా, వయస్సు 15 సంవత్సరాలు, పి. ఇర్రిస్వామి, డి. హరేహళ్, అనంతపురం జిల్లా, వయస్సు 40 సంవత్సరాలు. హెచ్. రుద్రప్ప, డి. హరేహళ్, అనంతపురం జిల్లా, వయస్సు 55 సంవత్సరాలు.

13 మంది మహిళలు, ముగ్గురు పిల్లలతో సహా36 మంది యితర ప్రయాణీకులు ఈ దర్ఘ టనలో గాయపడ్డారు. వీరిలో యిద్దరి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. గాయపడినవారందరిని నిమ్స్, బళ్లారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడమైనది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో డ్రైవర్, కండక్టర్ కాకుండా 54 మంది ప్రయాణీకులు వున్నారు. కండక్టర్, డ్రైవర్ కూడా గాయపడ్డారు.

సమాచారం అందిన వెంటనే రాయదుర్గ్ డిపో మేనేజర్, గాయపడిన ప్రయాణీకులను దగ్గరలో వున్న ఆసుపత్రికి తరలించడానికి ఏర్పాట్లు చేశారు. అంతే కాకుండా ఎపియస్ఆర్‌టిసి ఛైర్‌పర్సన్ శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి, అనంతపురం జిల్లా కలెక్టర్, ఎపియస్ఆర్‌టిసి సీనియర్ అధికారులు సంఘటనా స్థలానికి మరియు ఆసుపత్రికి హుటాహుటిన చేరుకున్నారు. మృతుని కుటుంబీకులకు రు. 1000 చొప్పున, గాయపడిన వారికి రు. 500 చొప్పున తాత్కాలిక సహాయం చెల్లించడమైనది.

మృతి చెందిన ప్రయాణీకులు ఒక్కొక్కరికి రు. 1 లక్ష, మృతి చెందిన వారు పిల్లలైతే రు. 50 వేల చొప్పున ఎపియస్ఆర్‌టిసి నష్టపరిహారం చెల్లిస్తుంది. ప్రయాణీకులకు తగిలిన గాయాల తీవ్రతను బట్టి గాయపడిన వ్యక్తికి రు. 15 వేల వరకు నష్టపరిహారం చెల్లించడమవుతుంది.

ఈ సంఘటనపై విచారణకు ఆదేశంచడమైనది.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గ్): అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: స్టేట్‌మెంట్ పైన మరలా క్లారిఫికేషన్సా?

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి: అధ్యక్షా, స్టేట్‌గవర్నమెంట్ నుండి చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రు. 5 వేల నుండి రు. 35 వేలవరకు యిస్తామని అన్నారు. దాన్ని దయచేసి రు. 20 వేల నుండి రు. 35 వేలకు పొడిగించాలని యింతకుముందు డిమాండ్ చేశాము. కాళ్లు , చేతులు విరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమాలను స్టేట్ గవర్నమెంట్ తరఫున చేపట్టారు. ఆర్‌టిసి నుండి ఎక్స్‌గ్రేషియా యిప్పించిన విధంగా రైల్వే డిపార్ట్‌మెంట్ నుండి కూడా ఎక్స్‌గ్రేషియా చనిపోయిన వారికి, దెబ్బలు తగిలిన వారికి, వికలాంగులకు యిప్పించడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, రైల్వేడిపార్ట్‌మెంట్ ద్వారా వచ్చే విధంగా చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం . దామోదర్ రెడ్డి(కమలాపూర్): అధ్యక్షా, ప్రభుత్వం తరఫున రైల్వే శాఖకు కూడా లేఖ వ్రాయడం జరిగింది. వారు కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరడం జరిగింది. గాయపడిన వారికి రు. 5000 నుండి రు. 30 వేలవరకు ఎక్స్‌గ్రేషియా యివ్వబడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి: లెవెల్ క్రాసింగ్ దగ్గర వాచ్‌మెన్ లేడు. గేట్ లేదు. రైల్వేపై ప్రెజర్ తేవలసిందిగా కోరుతున్నాను.

( శ్రీ యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

**ఉ.11.20**

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకుముందే తెలియచేశాను, రైల్వే డిపార్టు మెంట్ మీద కూడ ప్రెజర్ తీసుకొని రావడం జరుగుతుంది.

CHAIRMAN : Now, discussion on 304.

డా. జి. చిన్నారెడ్డి : సార్ ....సార్......

CHAIRMAN : You are going into so many things. I can not deviate from the rules and waste the time of the House.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : చిన్నారెడ్డిగారు మాట్లాడటానికి స్పీకర్‌గారు ఒప్పుకున్నారు సార్.

ఛైర్మన్ : చిన్నారెడ్డిగారు మాట్లాడండి.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఈ నెల 12వ తారీఖునాడు ఇదే సభలో ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎం .డి.గారు అనేక అవకతవకలకు పాల్పడ్డారనేటటువంటి ప్రశ్న వచ్చిన సందర్భంలో గౌ.వ్యవసాయశాఖామాత్యులు

ప్రధాన కార్యదర్శితో ఎంక్వయిరీ జరిపించి, 19వ తేదీన ఆ రిపోర్టును సభకు అందచేస్తామని చెప్పడం జరిగింది. ఆ రిపోర్టులో ఏముందంటే .....

CHAIRMAN : The rules do not provide anything like that. You are unnecessarily deviating from the rules and wasting the time of the House.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : నాకు కూడ అవకాశం ఇవ్వాలి అధ్యక్షా ....

CHAIRMAN : See, he is also asking for an opportunity.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి గారి యొక్క ఎంక్వయిరీ రిపోర్టును ఈ రోజు సభకు అందించడం జరిగింది. ఆ రిపోర్టులో ఎం .డి.గారు అవకతవకలకు పాల్పడినట్లుగా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రిపోర్టు మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నదో ఇందులో చెప్పలేదు. అదే విధంగా ఒకసారి మీరు ఈ రిపోర్టులోని ఫైండింగ్స్‌ను చదవమంటే చదువుతాను.......

ఛైర్మన్ : ఐ విల్ నాట్ అలౌ.

డా. జి. చిన్నారెడ్డి : రిపోర్టులో కేవలం ఫైండింగ్స్ మాత్రమే ఉన్నాయి. దానిపైన ఏమి చర్య తీసుకోబోతున్నారో ఇందులో ఎక్కడా లేదు. ఆ రోజున మంత్రిగారు ఏమి చెప్పారంటే , వెంటనే సదరు ఎం .డి. ని ట్రాన్స్‌ఫర్ చేస్తామని, ఒకవేళ ఫైనాన్షియల్ ఇర్రెగ్యులారిటీస్ ఉన్నట్లయితే, వాటి మీద ప్రిన్సిపల్ సెక్రటరీ చేత ఎంక్వయిరీ చేయించి, వారు ఇచ్చే రిపోర్టు ప్రకారం , అతన్ని సస్పెండ్ చేస్తామని . ఇప్పుడు రిపోర్టు వచ్చింది కాబట్టి, దీనిలోని ఫైండింగ్స్‌ను ఆధారంగా చేసుకొని ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతున్నదో చెప్పవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు ఈ సభలో ఎ.పి. సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ యొక్క ఎం .డి. విషయంలో చర్చ జరిగిన సందర్భంగా అవకతవకల విషయంలో కమిటీని వేస్తామని చెప్పారు. ఒకవేళ ఎం .డి. అవకతవకలకు పాల్పడినట్లు నిర్ధారణ అయినట్లయితే, వారి మీద చర్యలు తీసుకొంటామని చెప్పారు. ఈ రోజున ప్రిన్సిపాల్ సెక్రటరీ రిపోర్టు ఇచ్చారు. అందులో ఏముందంటే, బ్యాంక్ గ్యారంటీ లేకుండా అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించారు, అది తప్పు అని చెప్పడం జరిగింది. అదే విధంగా టెండర్స్‌ను ఒకసారి క్యాన్సిల్ చేసిన తరువాత, మళ్లీ టెండర్స్ పిలవకుండా ఒకే వ్యక్తితో నెగోషియేట్ చేయడం జరిగింది, దీనికి బోర్డు ఆథరైజేషన్ ఇచ్చిందని చెప్పడం కరెక్టు కాదని అందులో చెప్పడం జరిగింది. ఇద్దరికి అడ్వాన్స్ ఇచ్చారు బ్యాంక్ గ్యారంటీ లేకుండా. కాబట్టి దీని మీద ఏమి చర్య తీసుకొన్నారో ప్రభుత్వం చెపితే బాగుంటుంది.

శ్రీ డి. నాగేందర్ : ఆరోజున మంత్రిగారు చాల క్యాటగారికల్‌గా ఈ హౌస్‌లో అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. వారు ఏమి చెప్పారంటే, ఒకవేళ ఈ కార్పోరేషన్ ఎం .డి. ఎక్కడైనా పొరపాటు చేసి ఉంటే, తప్పకుండా అతన్ని సస్పెండ్ చేస్తామని చెప్పారు. ఈ రోజు సభకు ఇచ్చిన రిపోర్టులోని మూడవ పేజిలోని లాస్ట్‌ప్యారా చూడండి సార్. It says " there was no need for the M.D. to broach the subject before the Board regarding the manner of procurement and seek its permission in this regard. However, it can not be interpreted that the Board authorised the Managing Director to procure the bags by negotiating only with a single manufacturer"...అని చెప్పడం జరిగింది. అంటే వాళ్ల బోర్డు ఇతనికి ఏలాంటి ఆథరైజేషన్ ఇవ్వలేదని చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే తమరి ద్వారా మంత్రిగారిని

కోరేదేమిటంటే, ఎం .డి.ని అయితే ట్రాన్స్‌ఫర్ చేశారు కాని, ఈ రోజు వరకు సంబంధిత టెండర్లను క్యాన్సిల్ చేయలేదు. ఎం .డి. అడ్వాన్స్‌గా ఇచ్చిన 58 లక్షల రూపాయలను మళ్లీ తిరిగి కార్పోరేషన్ ఖాతాలో జమ చేశారా? టెండర్లను క్యాన్సిల్ చేశారా లేదా చెప్పండి.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, in parliamentary practices, there is something called fair play. You can admit anything you want, but the Government will have to answer that.

SRI D. NAGENDER : Sir, he can not question the Chair.

CHAIRMAN : Whether one can question the Chair or not, is a different issue and I will look into that. It is the business of the Chair. You told that the Hon'ble Speaker has allowed it. That is why, I had allowed you to mention these things.

SRI VADDE SOBHANADRESWARA RAO : Sir, as per the assurance given in the Assembly while answering LAQ No.5206. on. 12-11-02....ఆల్‌రెడీ ఎం .డి. ని అతని పేరెంట్ డిపార్టుమెంట్‌కు రీప్యాట్రియేట్ చేయడం జరిగింది. అట్లాగే, మా సెక్రటరీగారి చేత నిర్వహించబడిన ప్రిలిమినరీ ఎంక్వయిరీ రిపోర్టును గౌరవ సభ్యులందరికీ ఇవ్వడం, సభ ముందు ఉంచడం జరిగింది. నాగేందర్‌గారు మాట్లాడుతూ, 58 లక్షల రూపాయాలను తిరిగి కార్పోరేషన్ ఖాతాలోకి తీసుకొని వచ్చారా, టెండర్లు క్యాన్సిల్ చేశారా అని ప్రశ్నించారు. మీ ముందు రిపోర్టు ఉంది. అందులో క్లియర్‌గా ఉంది. సంచులు ఇచ్చారు, దానికి సంబంధించిన అమౌంట్ రిఫండ్ అయిపోయింది. అయితే ఏమిటంటే, పర్‌ఫార్మెన్స్ గ్యారంటీ తీసుకోకుండా ఇవ్వడం పొరపాటు అని ఆ రిపోర్టు యొక్క కన్‌క్లూజన్‌లో క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఎం .డి. చేసినటువంటి ల్యాప్సెస్‌కు సంబంధించి సెక్రటరీగారు ఇచ్చిన రిపోర్టులోని కన్‌క్లూజన్స్‌లో చెప్పిన ప్రకారం ఫర్దర్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. There are certain set rules and procedures for taking disciplinary action. దాని ప్రకారం తప్పనిసరిగా వెళ్లతాం . We will take necessary action.

శ్రీ డి. నాగేందర్ : సార్, లాస్ట్ పేజ్ చూడమనండి. కేవలం రూ. 10.08 లక్షలు మాత్రమే రికవరీ చేశారు. మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

ఛైర్మన్ : ఐ యామ్ నాట్ అలౌయింగ్.....

**( శ్రీ ఎస్.రఘువీరారెడ్డి, శ్రీ డి. నాగేందర్, శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావుల నుండి అంతరాయం )**

శ్రీ డి. నాగేందర్ : ఎంక్వయిరీ రిపోర్టు మీద ఏమి చర్య తీసుకొంటారో చెప్పమనండి. లాస్ట్ పేజ్ చదవమనండి . అందులో ఏమి చెప్పారంటే కేవలం రూ. 10.18 లక్షలు మాత్రమే రికవరీ అయింది........

CHAIRMAN : I will not allow it. It is not on the agenda. Now, we will take up 304.
ఉ.11.30

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ఆ రోజు డీటెయిల్డు డిస్‌కషన్ జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులలో మేము వెంటనే సస్పెండు చేయలేమని, ట్రాన్స్‌ఫర్ చేస్తామని అన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీని ఎంక్వయిరీకి వేస్తామని, వారం రోజులలో రిపోర్టు తెప్పిస్తామని, రిపోర్టులో ఇర్రెగ్యులారిటీస్ ధృవీకరించబడితే వెంటనే సస్పెండు చేస్తామని డీటెయిల్డు ఎంక్వయిరీ వేస్తామని ఈ

రెండూ చెప్పడం జరిగింది. ఈ రోజు ప్రైమా ఫేసీ కేసులున్నట్టు రిపోర్టులో వచ్చేక సస్పెండు చేయడానికి ఇబ్బంది ఏమిటి? ఏ మాత్రం ఉండకూడదు. సాఫ్ట్ కార్నర్ ఉంటే తప్ప, మామూలు పరిస్థితులలో ఇబ్బంది ఉండకూడదు. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చేక ఫైనాన్షియల్ ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయని తేలేక సస్పెండు చేయడానికి ఏం అడ్డం వస్తోంది?

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, ఆ రోజు నేను కొన్ని లాప్సెస్ జరిగాయని చెప్పడం జరిగింది. చాలా తక్కువ సమయం అయినప్పటికీ తమరి ఛాంబర్సులో అంగీకరించిన విధంగా నిన్ననే ఈ సమాచారం తయారు చేసి సభ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేశాం. నిన్న ఈ రోజుకు వాయిదా వేశారు. ఇందులో జరిగిన లోపాన్ని దేనినీ కూడా కవరప్ చేసే ప్రయత్నం జరగలేదు. అవసరం అంతకన్నా లేదు. రెండవది, ఈ పైన తప్పనిసరిగా జరిగిన లోపాలకు యాక్షను అతి త్వరలో తీసుకోబోతున్నామని చెబుతున్నాను.

(శ్రీ ఎన్. రఘువీరారెడ్డి, శ్రీ జి. చిన్నారెడ్డిల నుంచి అంతరాయం)

CHAIRMAN: I am telling you that I cannot ask the Minister to give reply to whatever you raise. He has given answer.

శ్రీ జి. చిన్నారెడ్డి :- చాలా అన్యాయం అధ్యక్షా. ఎంక్వయిరీ రిపోర్టులో క్లియర్‌గా ఉన్నా యాక్షను తీసుకోవడం లేదు.

డా. వై.ఎస్ రాజశేఖరరెడ్డి :- ఆ రోజు స్పీకరు గారి ఛాంబరులో చాలా కేటగారికల్‌గా దేవేందర్‌గౌడ్ గారు, రామకృష్ణుడు గారు, ఈ మంత్రి గారి సమక్షంలో చెప్పడం జరిగింది. ఎంక్వయిరీ రిపోర్టులో ఫైనాన్షియల్ ఇర్రెగ్యులారిటీస్ ప్రూవ్ అయితే వెంటనే వారిని సస్పెండు చేస్తామని కేటగారికల్‌గా ఎష్యూరెన్సు ఇచ్చారు. స్పీకరు గారి ఛాంబరులోనే కాదు, ఇక్కడ కూడా ప్రస్తావించడం జరిగింది. దేవేందర్‌గౌడ్ గారిని లేదని చెప్పమనండి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- 19వ తేదీ నాటికి ఎంక్వయిరీ చేయించి, రిపోర్టు ఇస్తామని చెప్పాము. ఆ రిపోర్టులో అతను పొరబాటు చేసినట్లు గమనించినట్లయితే తప్పనిసరిగా యాక్షను తీసుకుంటామని చెప్పాం. తప్పనిసరిగా యాక్షను తీసుకుంటామని ఖచ్చితంగా చెబుతున్నాం. There are some procedures, there are some rules and we have to act according to the same.

శ్రీ జి. చిన్నారెడ్డి :- ఎష్యూరెన్సు ఇచ్చారు.

CHAIRMAN: There are some formalities and before taking action against the officer the same have to be fulfilled.

శ్రీ జి. చిన్నారెడ్డి :- తప్పుంటే సస్పెండు చేస్తామని అన్నారు. రైతులకు సంబంధించి నాశనం చేస్తున్నారు.

CHAIRMAN: The Minister has said that he is going to take action. There are some procedures and other formalities. After completing those formalities, he will take action.

శ్రీ జి. చిన్నారెడ్డి :- అవినీతి జరిగింది. రికార్డులు చూడండి. తప్పు జరిగితే సస్పెండు చేస్తామని అన్నారు.

CHAIRMAN: I have requested the Minister to give his answer and he has given the answer. More than that I cannot tell him any thing.

శ్రీ నోముల నరసింహయ్య :– సగానికి సగం తిన్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– స్మార్ట్ గవర్నెన్స్‌కి మారబోతున్నామన్నారు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :– అధ్యక్షా, this is a preliminary enquiry report. ఫరదర్ స్టెప్స్ దీనిని బేస్ చేసుకుని తీసుకోవడం జరుగుతుందని సభకు చెబుతున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి :– రికార్డులు చూడండి.

CHAIRMAN: Please cooperate with the Chair to complete the business. What is this? The Chair has no power to ask the Minister to give reply as you like. This is not in today's agenda. I will not allow you further.

డా. వై.ఎస్ రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ఆ రోజు దేవేందర్‌గౌడ్ గారు, రామకృష్ణుడు గారు కూడా ఉన్నారు. స్పీకరు ఛాంబరులోను, దాని తర్వాత హౌసులోనూ జరిగిన డిస్కషను రికార్డు వెరిఫై చేయండి.

**(Interruptions)**

ప్లీజ్. దయచేసి వినండి. రెండు మూడు గంటల డిస్కషను జరిగింది. ఆ రోజన్నది, ప్రైమాఫేసీగా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయని, అది ఉన్నాయా లేదా అని రుజువు చేయడానికి ప్రైమా ఫేసీగా ఉన్నవి చూడటానికి అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో ఎంక్వయిరీ వేయిస్తామన్నారు. వారం రోజులలో హౌసు ముందు ఉంచుతామన్నారు. ఫైనాన్షియల్ ఇర్రెగ్యులారిటీస్ ఉంటే తప్పకుండా సస్పెండు చేస్తామని, క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఇప్పటికి కూడా సస్పెండు చేయకపోతే, ఎటువంటి సంకేతాలు ప్రభుత్వం ఇస్తోంది? ఒక అవినీతి అధికారికి ఇంత అన్యాయంగా గొడుగు పట్టవలసిన అవసరం ఈ మంత్రి గారికి ఏం ఉంది? బ్లాటెంట్‌గా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని చెప్పేక, ఎందుకు వారిని షీల్డ్ చేస్తున్నారు? మిమ్మల్ని నూటికి నూరుపాళ్లూ అనుమానపడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ఆ అధికారిని సస్పెండు చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.
ఉ.11.40

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :– గౌరవ ప్రతిపక్షనాయకులకు కలిగే అభిప్రాయాలను మేము నియంత్రించలేము. Let him have his own views. This is what I have told on that day. అధ్యక్షా, నేను ఏమన్నానంటే, " Madam Speaker, in pursuance of the discussions held in your august presence --

**(Interruptions)**

అధ్యక్షా, వారికి ఓపిక లేకపోతే అది వేరు. The government will shift the present Managing Director and get the matter examined by the Principal Secretary and by 19th November, 2002 the report will be presented to the House. Based upon which further action will be taken against all the concerned. " This is what I have said on that day. " And I stood by what I said on that day.

ఛైర్మన్ :- మినిస్టర్ గారూ, ఎంత కాలంలో యాక్షను తీసుకోవడం జరుగుతుందో చెప్పగలరా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- వెంటనే యాక్షను ప్రొసీడింగ్సు మొదలు పెడతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, నేను తమరి ద్వారా మనవి చేసేది, మంత్రి గారికి స్పీకరు గారి ఛాంబర్సులో మాట్లాడిన విషయాలకు సంబంధించి మతి తప్పినట్లు కనిపిస్తోంది. రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్టు ఆ రోజు ఫైనాన్సు మినిస్టరు గారు, దేవేందర్ గౌడ్ గారు ఉన్నారు. వెంటనే సస్పెండు చేయడం న్యాయం కాదని, ప్రిలిమినరీ ఎంక్వయిరీ రిపోర్టు కావాలని, అలాగే లాప్సెస్ ఉన్నాయని ఒప్పుకున్నారు. కాని రిపోర్టు కావాలని అన్నారు. రిపోర్టు వచ్చేక ఆ అవినీతి అధికారిని అదే కుర్చీలో ఎందుకు కంటిన్యూ చేస్తున్నారో చెప్పాలి. కోట్లాది రూపాయలు అన్నదాతకివ్వాల్సిన డబ్బు అది. పక్కకు పోతూ వుంటే, మరి కల్పతరువు అని చెబుతారు మంత్రి గారు బయట. కాబట్టి వెంటనే వారిని సస్పెండు చేయండి.

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, 12వ తేదీనాడు ఆ రోజు క్వశ్చను మీద చర్చ జరిగింది. ఆ రోజు ఈ సబ్జెక్టు మీద డెలిబెరేషన్సు, డిస్కషన్సు జరిగేక మంత్రి గారు అతనిని ట్రాన్స్‌ఫర్ చేస్తామని, హామీ ఇచ్చారు. తర్వాత ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషను జరిగేక, ఎంక్వయిరీ రిపోర్టు వచ్చేక దానిని బేస్ చేసుకుని యాక్షను తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఆ విధంగా సస్పెండు చేస్తామని ఎష్యూరెన్సు ఇవ్వడం జరిగింది. ప్రిలిమినరీ రిపోర్టు వచ్చింది. క్లియర్‌గా ఫైనాన్షియల్ ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని చెప్పడం జరిగింది. అప్పుడు ట్రాన్స్‌ఫర్ మాత్రమే చేశారు. ఫరదర్ యాక్షను ఏమిటి? రిపోర్టు రాని క్రితం ట్రాన్స్‌ఫర్ చేశారు. రిపోర్టు వచ్చింది. ఇప్పుడు సస్పెండు చేయకపోతే రాంగ్ మెసేజ్ వస్తుంది. It will definitely send wrong signals to the public. కాబట్టి యాక్షను తీసుకోవాలి.

CHAIRMAN: We are interested in the action being taken.

SRI N. INDRASENA REDDY: We want that the officer should be suspended forthwith.

SRI Y. RAMAKRISHNUDU: This subject has come up earlier also. We have categorically said that we want to enquire into the matter and place the report before the House. Yesterday itself we have received the report. As per the commitment given to the House, we have placed the report before the House and we will go according to the report. We are going to take action against him. As per the procedure today or tomorrow we will take action and will inform to you.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అయితే, రేపు యాక్షను తీసుకుని సభకు చెబుతామని అన్నారు.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## "స్మార్ట్ గవర్నెన్స్"ను అమలు చేయుటలో ప్రభుత్వ వైఫల్యం గురించి

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి) :- అధ్యక్షా, ప్రభుత్వం చాలా ఆలోచించి మంచి పేరు పెట్టింది 'స్మార్ట్ గవర్నెన్స్ ' అని. ఈ పేరు పెట్టిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కాని ఇది 'ఇంటి పేరు కస్తూరి వారు, ఇంట్లో గబ్బిలాల వాసన

అన్నట్లుంది. అలా కాకుండా వారు నిజంగా స్మార్ట్ గవర్నెన్స్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. నిజంగా అభినందిస్తాము. వారుచెప్పినది చూస్తే స్మార్ట్ గవర్నెన్స్ అంటే -- "S" for Simple, "M" for Moral, "A" for Accountable, "R" for Responsive and "T" for Transparent Government. అయితే మా ప్రకారం, ప్రజల ప్రకారం, అనుభవిస్తున్నదాని ప్రకారం, "S" for Sordid -- అంటే పనికి రానిది అన్నట్టు, "M" for Morbid -- అంటే మురిగిపోయింది అన్నట్టు, "A" for Argot, అంటే దొంగల భాష, ఇతరులకు అర్థం కాని భాష. "R" for Rabid -- అంటే అతి చెడ్డది. అక్కరకు రానిది. And "T" means Tardy -- అంటే కదలదు, మెదలదు అని మా ఇంటర్‌ప్రెటేషన్

( శ్రీమతి కె. పుష్పలీల నుంచి అంతరాయం)

పేరు పెట్టిన వారిని అభినందిస్తున్నాం. 'సుగుణాకర్' అనే వాడికి అన్నీ దుర్గుణాలుండవచ్చు. పేరు మంచి పేరు పెట్టారని చెప్పానంతే. దీనికి భయపడాల్సిన అవసరం లేదు. కాబట్టి దయచేసి, మొదట చెప్పేది, ప్రభుత్వం వారు చాలా మిస్‌లీడింగ్ స్టేట్‌మెంటిచ్చారు స్మార్ట్ గవర్నెన్స్ గురించి. ప్రభుత్వం వారిచ్చిన స్టేట్‌మెంట్ -- totally misleading and misguiding. అందరికీ అర్థం అవుతుందని ఇచ్చారో, కాదని ఇచ్చారో మరి. 3 పేజీల రిప్లయి ఇది. టోటల్‌గా ఇ గవర్నెన్స్ గురించి ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. ఎలక్ట్రానిక్ గవర్నమెంట్, ఐ.టి. టెక్నాలజీ గురించి ఇచ్చారు. Objectives of e-Government Initiatives అన్నారు. Benefits to citizen and business అన్నారు -- CARD, eSeva, FAST, smartGOV, OLTP, AP Portal, Simple -- సింపుల్ అంటే ఏ విధంగా సింపుల్? కరప్ట్ అఫీషియల్సును కాపాడటం సింపులా? లేకపోతే ఇన్నోసెంట్ మినిస్టర్సును శాక్ చేయడం సింపులా? క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారిని కంటిన్యూ చేయడం సింపులా? అర్థం కాలేదు. దయచేసి, ఒక మాట చెప్పవచ్చు All these are concerned with e-Seva and e-Governance. It is totally irrelevant and unnecessary and they are misguiding the question raised by us.

**(Interruptions)**

Continuation of Ministers or inclusion of a person into the cabinet is the prerogative of the Chief Minister. Definitely, it is the prerogative and unquestionable authority of the Chief Minister. But it does not mean that Chief Minister should continue criminals and throw out innocent people. క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న మినిస్టర్సు గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మధ్య ఒక క్యాబినెట్ మినిస్టరు ఒక క్రిమినల్ కోర్టుకు అటెండ్ అవుతున్నాడు. రామసుబ్బారెడ్డి గారు కోర్టుకు అటెండ్ అవుతున్నాడు. కోడెల శివప్రసాదరావు గారికి సి.బి.ఐ. పర్మిషను వచ్చింది. బాంబుల కేసులో ఇన్‌వాల్వ్ అయి కూడా కంటిన్యూ అవుతున్నారు.

**(Interruptions)**

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, నోటీసు ఇవ్వకుండా రామసుబ్బారెడ్డి గారు, కోడెల శివప్రసాదరావు గారి పేర్లు తీస్తున్నారు. దయచేసి కంట్రోలు చేయండి.

SRI BOMMA VENKATESWAR: Let them tell as to what is meant by Smart Governance.

ఉ. 11 . 50

అధ్యక్షా, నేను సబ్జక్టు డీవియేట్ కావడంలేదు . స్మార్ట్ గవర్నమెంట్‌కు వాళ్లు ఇచ్చిన అర్థం గురించి చెబుతున్నాను . ఇదేవిధంగా, మీరు మీ ఇష్టం వచ్చినట్లుగా వారిని కంటిన్యూ చేసుకోండి . దీనివలన సింప్లిసిటీ, రెస్పాన్సిబిలిటీ, ఎకౌంటబిలిటీ ఏ విధంగా పెరుగుతుంది అనేది నా అనుమానం, దానిని అర్థం చేసుకోండి . వ్యక్తిగత కక్షలతో చెప్పడంలేదు . మీరు మాట్లాడితే నిజం . మేము మాట్లాడితే తప్పుడు విమర్శలు అనుకుంటే అది తప్పు ఆలోచన . దయచేసి ఇన్నర్ మీనింగ్ తీసుకోండి . ఒక దళితుడు అని ఏమీ కేసులేకుండా ఏ విధంగా డ్రాప్ చేశారు ? ఆయన డ్రైవర్ ఎవరితోనో కొట్లాడుకుని చేసినదానికి సుద్దాల దేవయ్యగారిని ఎట్లా డ్రాప్ చేశారు ? ఎందుకంటే ఆయనకు ఎవరూ దిక్కులేరని . శ్రీనివాస రెడ్డిగారు పంచాయతీ రాజ్ మంత్రిగారి గురించి ఒక పర్టిక్యులర్ పేపర్ నాలుగు రోజులు సీరియల్ కథలు రాస్తే ఆయన మీద ఎంక్వయిరీ లేకుండా చేశారు . మీ ఇష్టం వచ్చిన విధంగా చేసుకోండి . మాకు అభ్యంతరం లేదు . ఆయన ఇన్నోసెంట్ అని మేము సర్టిఫికెట్ ఇవ్వడంలేదు . మిగతావారు క్రిమినల్స్ అనడంలేదు . ప్రభుత్వం అంటున్నది, ప్రజలు అంటున్నారు, కోర్టులు అంటున్నాయి, దీనికి స్పందన మీదగ్గర లేకపోతే సింపుల్, ఎకౌంటబిలిటీ, రెస్పాన్సిబిల్ అని ఏ రకంగా చెప్పగలరనేది ఆత్మవిమర్శ చేసుకోండి . మా పైన దూకుడు కాదు . ఈ రోజు అదృష్టం, బెంచీలు కొట్టి, అరిచేవారు రాలేదు . సంతోషం . ముఖ్యమంత్రిగారు చార్జెస్ ఫ్రేం చేస్తున్నారు . Prerogative does not mean, for example మీ ఇంటి పక్క క్రాకర్స్ ఫ్యాక్టరీ పెట్టుకుంటే it endangers my life. I have a right to object for that. There is a provision. If its action endangers public life, it cannot be a proper Government and Smart Government. Because of these people who have less good back-ground or bad record, you cannot leave. The Smart Government cannot be given by these people. What I mean to say is that these people will lower your prestige and lower your image. Mere shouting against me will not solve your problem. ఎప్పుడు ప్రతిపక్షం వాళ్లు చెప్పినా, కేవలం రాజకీయం చేస్తున్నారు, రాజకీయ విమర్శలు చేస్తున్నారనే ఆలోచన మీలో ఉండడం మంచి పద్ధతి కాదు . దయచేసి విమర్శలనుజటటుట ఆత్మవిమర్శచేసుకొని స్వీకరించి అందులో ఉండే మంచిమాటలను అర్థవంతంగా స్వీకరించవలసిన బాధ్యత మీ మీద ఉంది .

ఈ మధ్య ప్రభుత్వ వైఫల్యం వలన ప్రాపర్ సూపర్‌విజన్ లేక కోపరేటివ్ బ్యాంకులు లెక్కకు మించి దివాలా తీస్తున్నాయి . కోపరేటివ్ రిజిస్ట్రార్, మినిస్టరుగారు, కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంకు వంటి వాటివలన పెద్ద పెద్ద వాళ్లు మునగలేదు . పేదలు, రిటైరయినా వారు, పెట్టీ ట్రేడర్స్ మునిగారు . ప్రభుత్వం ప్రతిసారి వాయిదాలు ఇస్తూ వస్తుంది . ఇప్పటివరకు ఒక్క పేదవాడికి కూడా డబ్బు వసూలుచేసి ఇవ్వలేదు . క్రిమినల్ కేసులు పెట్టినట్లు పెట్టారు కాని ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదు . మంత్రులనే కాదు ఒక మాట మీద ఒక న్యూస్‌పేపర్ రాస్తే at the stroke of one signature of the Chief Minister, he tendered resignation. Ok. We have no objection. It is your prerogative. మేము మీరు అనుకున్నంత దుర్మార్గులం కాము . ప్రతిపక్షం అంటే విమర్శించే వారం కాము . మీరు మేము అంతా కలిసి లంచాలు తింటారు, తిన్నాము అనుకుంటే, అంతకు పదింతలు తిన్న ఆఫీసర్స్ ఉన్నారు . వాళ్ల మీద చర్యలు తీసుకోమని అంటే మీరు ఎందుకు ఎగురుతారు ? వారిని ఎందుకు ప్రొటెక్ట్ చేస్తున్నారు ? ట్రాన్స్‌పరెన్సీ అంటారు , సీనియర్ ఐఏఎస్, ఐ పి ఎస్ అధికారుల చర్యలపై ఎటువంటి చర్యలు చేపడుతున్నారు ? వారి పేర్లు షీల్డ్ చేస్తున్నారు . దీని బ్యాక్‌గ్రౌండ్ చూడడంలేదు . ప్రశాసన నగర్‌కు ఒకసారి వెళ్లండి . జిల్లాల్లో ఉండే ఆఫీసర్స్‌కు చిన్నిల్లు, పెద్దిల్లు ఉంటుంది . అక్కడ సంసారం ఉంటుంది, అక్కడ ఖర్చుచేస్తున్నారు, ఇక్కడ ఖర్చు చేస్తున్నారు . ముందు వున్న ఎంఎల్‌ఏలు అనలేక వెనుక వున వాళ్లు చెబితే, ఇక్కడ కూర్చుని చూస్తుంటారు . ముందు కూర్చున్న పెద్దమనుషులు అనలేక, బయట క్యారిడార్లలో వాళ్ల పరిస్థితి చెబుతూ ఉంటారు . మేము, మీరు అని సమస్య కాదు . ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ప్రజలను చులకన చేయడం మంచిది కాదు . లైట్ వెయిట్ వున్న మంత్రులకు హెవీ వెయిట్ వున్న సెక్రటరీలను పెట్టడం, మంత్రులు ఇచ్చిన ఆర్డర్లు వారు ఒబే చేయకుండా కించపరచడం ఎంతవరకు సమంజసమో అర్థం చేసుకోవాలి . స్మార్ట్ గవర్నమెంట్‌లో మంత్రులు ఎఫెక్టివ్‌గా లేకపోతే ప్రజాస్వామ్యం ఎందుకు, మంత్రులు ఎందుకు ? సింగిల్ విండో సిస్టం ఉంటే సరిపోతుంది . ప్రతిపక్షం మీద విమర్శించాలనే అక్కడ మెజారిటీ పెట్టుకుని అనడం మంచి పద్ధతి కాదు . దయచేసి ఆలోచించాలి . వరల్డ్ బ్యాంకు లోన్లు

గానీ, నాబార్డు లోన్లు, ఎడిబి పనులు, ఫుడ్ ఫర్ వర్క్ గానీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ఎంఎల్ఏలు పోయి చెబితే . ఎంఎల్ఏ. అంటే డిఫీటెడ్ ఎంఎల్ఏ, పేరుమీద జివో వెళుతుంది . జడ్పిటిసిల మీద పేరు వెళుతుంది కానీ ఎంఎల్ఏ పేరు మెన్షన్ చేయడంలేదు . దీనికి సమాధానం ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందా లేదా ? ఈ విషయం ప్రభుత్వాని అడుగుతున్నాను . పనులలో అవకతవకలు అధికారులు చేసినప్పుడు దానికి బాధ్యులు వారే అవుతారు . వారు చేసిన పొరబాట్లకు మమ్ములను అరిపించే ప్రయత్నం చేసి మీరు అరవడం ఎందుకు ? ఆయన చేసిన తప్పుకు మనం అరవవలసిన అవసరం ఏమిటి ? ఆ అధికారిపై యాక్షన్ తీసుకోమని అంటే మీకు ఎందుకు కోపం ? మీరు కొల్యూడ్ అయితే, పర్సంటేజి ఉంటే కోపానికి రండి . మిమ్ములను ఎప్పుడూ విమర్శించదలచలేదు . Only single window is functioning. You are all just namesake Ministers. You don't have either collective or several responsibility. You are forgetting that. As ministers you have never asserted your rights. రూలింగ్‌పార్టీ సభ్యులు, అపోజిషన్ సభ్యులను గుర్తించే ఏర్పాటుచేయండి . దీనికి దయచేసి ఆలోచించండి . అదే విధంగా మంత్రుల ఆర్డర్లు, నేను వందల కొలదీ చూపిస్తాను where Secretary has negatived. Not only negatived, they say, you go and complain to the Minister. I don't care him. అని చెప్పిన ఇన్సిడెంట్ చెప్పడం జరిగింది . జిల్లాల్లో ఎంఎల్ఏ గానీ ప్రజా ప్రతినిధి గానీ big zero. Only Collectors are ruling the districts. There was a Collector who said, there are only three important persons in the country viz., Prime Minister, Chief Minister and District Magistrate ie., Collector. That gentleman used to tell it on the face of the MLA. ఇది ఎంతవరకు న్యాయం ? దానివలన దీనివలన మీ గౌరవం మంత్రుల గౌరవం స్మార్ట్‌నెస్ పెరిగితే మాకు అభ్యంతరం లేదు . మంత్రులు లేరు, ఎంఎల్ఏలు లేరు, ప్రజా ప్రతినిధులు లేరు, కేవలం ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, డిఎం అంటే డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ . ఇది మిమ్ములను విమర్శించాలనే ఉద్దేశ్యంతో ఇవ్వడంలేదు . దీనివలన స్మార్ట్ గవర్నమెంట్ ఇవ్వలేకపోతున్నాము . పేరు మంచిది పెట్టుకున్నంత మాత్రాన కాదు . మంచి పనులు చేయాల్సి ఉంటుంది . మీరు క్లీన్ అండ్ గ్రీన్ ప్రభుత్వం ఇస్తామని అనానరు . క్లీన్ అండ్ గ్రీన్ అని స్లోగన్ ఇచ్చారు . ఫండ్స్‌ను క్లీన్ చేస్తున్నారు, కార్యకర్తలను గ్రీన్ చేస్తున్నారు అంటే మీరు ఒప్పుకోకపోవచ్చు . ఫుడ్ ఫర్ వర్క్ గానీ ఇతర కార్యక్రమాలు గానీ జరిగే కార్యక్రమాలు చూడండి, ప్రభుత్వ ఖజానా క్లీన్ అవుతున్నది, కార్యకర్తలు అవకతవకలు చేస్తునారు . కొన్ని డిపార్ట్‌మెంట్స్‌లో కంట్రాక్టర్లు చెబితే పనులు అవుతాయి, ఎంఎల్ఏ చెబితే పనులు కావడంలేదు . దీనికి బాధ్యత ప్రభుత్వం వహించవలసిన అవసరం ఉందా లేదా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను . కంట్రాక్టర్లు చెప్పిన పనులకు ఎస్టిమేట్స్ అవుతాయి . ప్రిపేర్ అవుతాయి , శాంక్షన్ అవుతాయి . వాళ్లకు కావలసినది ఎంఎల్ఏ లెటరు తీసుకుని పని చేసుకుని వస్తారు . ఏ డిపార్ట్‌మెంట్ చూసుకున్నా, నేను ప్రత్యేకమైన డిపార్ట్‌మెంట్ అని చెప్పి ఎవరినీ కించపరచదలచలేదు . పేరు చెప్పినా దురుద్దేశ్యంతో కాదు . ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ అంటున్నారు, స్మార్ట్ గవర్నమెంట్ అంటున్నారు. How is it possible? How is clean-chit given to these people who are heading the Government? How can we expect the people who don't have clean-chit to give smart Government?

మ. 12.00

అదే విధంగా అధ్యక్షా, డ్రౌట్ డిక్లేర్ చేయమని అన్నారు. దాదాపు ఒక్క హైదరాబాదు సిటీ తప్పించి మిగిలిన 22 జిల్లాలలో డ్రౌట్ డిక్లేర్ చేసారు. అంటే మీరు డ్రౌట్ డిక్లేర్ చేయకపోతే అక్కడ డ్రౌట్ లేదని కాదు. ప్రభుత్వాన్ని ప్రజలు, ప్రజా ప్రతినిధులు డ్రౌట్ డిక్లేర్ చేయమని కోరితే దాని అర్థమేమిటంటే, డ్రౌట్ రిలీఫ్ మెజర్స్ ఇస్తారని, కొన్ని సహాయక చర్యలను చేపడతారని. లోన్స్ రీషెడ్యూల్ చేస్తారని, త్రాగునీరు అందజేస్తారని, పశుగ్రాసానికి సహాయం చేస్తారని, వ్యవసాయానికి కావలసిన విత్తనాలు ఇస్తారని, పేద కూలీలు వలస పోకుండా వారికి పని కల్పిస్తారనే సదుద్దేశ్యంతో అడిగాము. ఈ రోజు కొన్ని జిల్లాలలో ఇంతవరకు రిలీఫ్ క్రింద ఒక్క రూపాయి కూడా శాంక్షన్ కాలేదు.

మంత్రుల దగ్గర పెండింగ్ వున్నాయో, అధికారుల దగ్గర పెండింగ్ వున్నాయో, ఎక్కడ పెండింగ్ వున్నాయో తెలియదు కాని, శాంక్షన్ అయిన డబ్బు మురిగిపోతోంది. దానిని రిలీజ్ చేయడం లేదు. ఇది ఏ విధంగా మంచి పద్ధతో ఆలోచించవలసిన అవసరం వుంది. క్రాప్ హాలీడేస్‌ను డిక్లేర్ చేస్తున్నారు. ఆఫీసర్స్ దగ్గరకు వెళదామంటే, మీరు జిల్లా స్థాయిలో కాని, రాష్ట్ర స్థాయిలో కాని, వీడియో కాన్ఫరెన్స్‌లు అంటారు, టెలికాన్ఫరెన్స్‌లు అంటారు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు అంటారు, ఆఫీసులకు వెళితే అధికారులు దొరకరు, దొరికితే వారు పని చెయ్యరు.

ఎప్పుడైనా మరచిపోయి లక్షో, రెండు లక్షలో శాంక్షన్ చేస్తే, ఆ అమౌంట్ ఖర్చయిందా అని 4 వారాలు వీడియో కాన్ఫరెన్స్ పెడతారు. ఉదాహరణకు హైదరాబాదులో సెక్రటరీలు కాని, మంత్రిగారు కాని, ముఖ్యమంత్రి గారు కాని మీటింగ్స్ నిర్వహిస్తే దానికి జిల్లాలో వున్న సంబంధిత అధికారులందరూ రావాలి. వారు ఆ ఇన్ఫర్మేషన్‌ను ఫీడ్ చేయడానికి రావాలి. మీరు ప్రజల వద్దకు పరిపాలన అంటారు, జస్టిస్ ఎట్ యువర్ డోర్ స్టెప్ అంటారు. అటువంటప్పుడు ప్రజలు ఆఫీసుకు వెళితే ఆఫీసర్స్ అందుబాటులో లేకపోతే ఏ విధంగా న్యాయం జరుగుతుందో, ఏ విధంగా సత్పరిపాలన ఇవ్వగలుగుతామో ఆలోచించండి. మీరు కలెక్టర్స్‌తో ఇక్కడ మీటింగ్స్ నిర్వహిస్తున్నారు, వారితో మాట్లాడుతున్నారు, వారిని కుటుంబ సభ్యులతో సహా డిన్నర్‌లకు, లంచ్‌లకు పిలుస్తున్నారు. వారి దయాదాక్షిణ్యాల మీద ప్రభుత్వం ఆధారపడి వుందా, లేకపోతే ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద వారు ఆధారపడి వున్నారా ? వారు మీకు సబార్డినేట్స్ అయితే అంత ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం లేదు మీకు. ఒకవేళ అలా ఇచ్చినట్లయితే దాని కర్మ ఫలితం కనబడుతూనే వుంది. వారు మంత్రులను కించపరుస్తున్నారు. వారికి మంత్రులు ఆర్డర్స్ ఇవ్వడం లేదు. మంత్రులు 'ప్లీజ్', 'దయచేసి' అని చెబుతున్నారు. కొన్ని పరిస్థితులలో కలెక్టర్స్ వస్తే, మంత్రులు లేచి దండాలు పెట్టిన పరిస్థితి వుంది.

ఇదేదో మేము అంటున్నామని కాదు, మీ మంచికోసమే అంటున్నాము. మీరు మంత్రులుగా వున్నంతకాలం గౌరవంగా వుండండి, ఆ హోదాను గౌరవించండి. మిమ్మల్నే గౌరవించనపుడు మమ్మల్ని ఏ విధంగా గౌరవిస్తారు ? మిమ్మల్ని గౌరవిస్తే, సభ గౌరవం పెరుగుతుంది, మా గౌరవం పెరుగుతుంది, ఇక్కడ ప్రజాస్వామ్య విలువలు పెరుగుతాయి. అంతే కాని, మిమ్మల్ని విమర్శించినంత మాత్రాన మాకేదో గొప్పతనం వస్తుందని కాదు. కాని సద్విమర్శలు స్వీకరిస్తే మీకూ మంచిది, మీ ప్రభుత్వానికీ మంచిది.

అదే విధంగా మీరు వాటర్ ప్రాబ్లమ్ కూడా సాల్వ్ చేయలేదు. సిటీలో కాని, రూరల్ ఏరియాలలో కాని డ్రింకింగ్ వాటర్ ట్యాంకర్స్‌తో సప్లయ్ చేస్తామని అన్నారు కాని ఎక్కడా ఆ విధంగా చేయలేదు. మా ఇందుర్తి నియోజకవర్గంలో వున్న డ్రౌట్ ప్రోన్ ఏరియాలు, డార్క్ ఏరియాలు, అప్‌ల్యాండ్ ఏరియాలు, నాన్ కమాండ్ ఏరియాలలో ఎక్కడా ఇంతవరకూ ఒక్క బోర్ కూడా శాంక్షన్ చేయలేదు. మీరు డ్రౌట్ డిక్లేర్ చేసి 4 నెలలైంది. ఒక్క సింగిల్ బోర్ కూడా వేయలేదు. ఎవరి దగ్గరకు వెళ్లి అడగాలో అర్థం కావడం లేదు. ఒకవేళ అడిగినా రెస్పాన్స్ రావడం లేదు. మరి దేనికోసం డ్రౌట్ డిక్లేర్ చేసారో తెలియదు. డ్రౌట్ డిక్లేర్ చేసినపుడు రిలీఫ్ మెజర్స్ ఏమైనా ఇస్తున్నారా, రాష్ట్రమంతా ఇదే విధంగా నడుస్తోందా అనేది దయచేసి చూడండి. అదే విధంగా క్వాలిటీ పవర్ 24 గంటలూ సప్లయ్ చేస్తామని అన్నారు. 24 గంటలూ ఇస్తామని కొన్ని సందర్భాలలో ముఖ్యమంత్రిగారు కాని, సంబంధిత మంత్రిగారు కాని అస్యూరెన్స్‌లు ఇవ్వడం జరిగింది. కాని మీరు 24 గంటలూ ఇప్పుడు ఇవ్వవలసిన అవసరం లేదు. ఎందుకంటే 24 గంటలూ బావులలో కాని, చెరువులలో కాని 24 గంటలూ నీరు వుండే పరిస్థితి లేదు. అయ్యా, మీరు ఇస్తానన్న 9 గంటల సమయమైనా సరిగ్గా అన్‌ఇంటరప్టెడ్ సప్లయ్ ఇవ్వండి. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా చూడండి.

మా దగ్గర 2 సబ్ స్టేషన్లు కాలిపోయాయి. దయచేసి దానిని మనసులో పెట్టుకునైనా క్వాలిటీ సప్లయ్‌ని ఇవ్వండి. మీరు ఆరుతడి వేసుకోండని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు పాంప్లెట్స్ ఇస్తున్నారు. మీరు పవర్ సప్లయ్ ఇస్తున్నారా లేదా అనేది

చూడండి. అయ్యా మీకు ఇవ్వగలిగే శక్తి వుందా లేదా అనేది ఆలోచించాలి. Beyond that you have no scope. ఆరుతడి వేసుకోమని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు పాంప్లెట్స్ వేసి, పవర్ సప్లయ్ చేయలేకపోయారు. ఇంతకంటే సిగ్గు చేటైన విషయం మరొకటి లేదు.

( బెల్ )

సర్, దయచేసి నాకు రెండు నిమిషాలు టైమ్ ఇవ్వండి, నేను అసందర్భంగా మాట్లాడడం లేదు, నేను తప్పకుండా ముగిస్తాను. అదే విధంగా పెండింగ్ ప్రాజక్ట్‌లు వున్నాయి. మహాభారత యుద్ధం ఎందుకు వచ్చిందో నాకు తెలియదు.

శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డి : సర్, ఆయన 'స్మార్ట్ గవర్నెన్స్' మీద సలహాలేమైనా ఇస్తారని నేను ఆశించాను. ఆయన మహాభారతంలోకి వెళుతున్నారు, డ్రౌట్‌లోకి వెళుతున్నారు, ఎలక్ట్రిసిటీ సబ్జక్ట్‌లోకి వెళుతున్నారు, ఎక్కడెక్కడికో వెళుతున్నారు, నాకేమీ అర్థం కావడం లేదు. ఆయను కొంచం సబ్జక్ట్‌కు కన్‌ఫైన్ అయి మాట్లాడితే బాగుంటుంది. Please advise him.

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ : మా బాధ కూడా అదే సర్. వారికి అర్థం కావడం లేదు. 'స్మార్ట్ గవర్నెన్స్' అంటే ఏమిటో వారికి అర్థం కావడం లేదు. 'స్మార్ట్ గవర్నెన్స్' అని పేరు ఎవరు పెట్టారో వారికి తెలియదు ఎందుకంటే, మా మిత్రులు గోపాలకృష్ణారెడ్డి గారు క్యాబినెట్‌లో తరువాత జాయిన్ అయ్యారు. 'స్మార్ట్ గవర్నెన్స్' అంటే అందులో అన్ని సబ్జక్ట్స్ ఇన్‌క్లూడ్ అయి వుంటాయి. అందులో గవర్నమెంట్ మొత్తం ఇన్‌క్లూడ్ అయి వుంటుంది. డ్రౌట్స్ గురించి మాట్లాడతాము, ఫ్లడ్స్ గురించి మాట్లాడతాము, అన్నీ మాట్లాడతాము. It is the collective responsibility of the Government. మీకు అర్థం కాకపోతే నేను తరువాత చెబుతాను, కాని ఇప్పుడైతే మీరు దయచేసి వినండి.

పెండింగ్ ప్రాజక్ట్‌ల విషయంలో ఇంతవరకూ ఒక్కదానికీ దిక్కు లేదు. ఉదాహరణకు కరీంనగర్, ఆదిలాబాదు, వరంగల్లు, నల్గొండ – ఈ 4 జిల్లాలలో ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఫైనాన్షియల్ క్లియరెన్స్ అయింది, సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ అయింది, టెక్నికల్ క్లియరెన్స్ అయింది. ఫండ్స్ పొజిషన్ చూస్తే, శాంక్షన్ అయిన తరువాత, 1993లో ఫౌండేషన్ వేసిన దానికి ఇప్పటిదాకా దిక్కు లేదు. ఏమైనా అంటే, ల్యాండ్ అక్విజిషన్ అంటారు, లోక్ అదాలత్ అంటారు, డబ్బు లేదంటారు, ఫండింగ్ ఏజన్సీ అంటారు. You please bear with me. You have promised so much which you cannot perform at all. You yourself have invited problems. Who asked you to promise so much? మేము ఏది అడిగితే అది ఇస్తామని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలను ఫుల్‌ఫిల్ చేయాలంటే మీరు సెక్రటేరియట్‌తోసహా రాష్ట్రం మొత్తాన్ని అమ్మినా ఫుల్‌ఫిల్ చేయలేరు. మీరూ చేయలేరు, మీ తరువాత వచ్చిన ప్రభుత్వాలూ చేయలేవు. మీరు వాగ్దానాలు ఇచ్చే ముందు ఇవి ప్రాక్టికల్‌గా సాధ్యమవుతాయా లేదా అనేది చూడండి, సాధ్యమైతే వాటిని పూర్తి చేయగలిగామా లేదా అనేది ఆలోచించండి. మా మిత్రులకి ఇది అర్థమైందని అనుకుంటాను. దయచేసి ఆ విషయాలను గురించి ఆలోచించండి.

( బెల్ )

శ్రీ కాగిత వెంకట్రావు : మంచినీళ్లు కావాలా ?

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ : మంచినీళ్లు నాకు అక్కరలేదు, మంచినీటికోసం తహతహలాడే ప్రజలకు, కరువుతో వుండే వారికి ఇవ్వండి. వారికి నీళ్లు త్రాగించే శక్తి మీకుంటే ఇవ్వండి, నాకు త్రాగే శక్తి వుంది. అధ్యక్షా, నిన్న, మొన్న, గత అసెంబ్లీలోనూ దళితులకు, వీకర్ సెక్షన్స్‌కు, మైనారిటీలకు, ఉద్యోగాలు ఇవ్వమని చెప్పాము. దానికి గవర్నమెంట్ ఏదో చెబుతుంది. కాంగ్రెస్

ప్రభుత్వం ఏదీ చేయలేదని, వారే అన్నీ చేసారని చెప్పారు. గత 25 ఏళ్లలో మేము ఏమి చేసామో మాకు తెలుసు, మీకేమి తెలుసు ? మేము ఒక రోడ్ వేసాము, అందుకు గాను రోడ్ రోలర్‌ను తెచ్చాము, మెటీరియల్‌ను తెచ్చాము, రోలింగ్ చేసాము. ఈ రోజు మీరు వచ్చి దాని మీద బి.టి. రోడ్ వేసి 200 కి.మీ. స్పీడుతో పోతున్నామని అంటే ఎట్లా ? మేము కష్టపడి ఇల్లు కట్టాము. మీరు వచ్చి సున్నం వేసారు. మీరు సున్నం వేసిన దానికే అంత గొప్పగా చెబితే, ఇల్లు కట్టిన వారికి ఎంత బాధ వుండాలి ? మేము చేసాము కాబట్టే ఈ సభలో కూర్చునే హక్కు వుంది, మాట్లాడే హక్కు వుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనుల సంగతి మరచిపోవద్దు.

మీరు ఇప్పుడు ట్రాన్స్‌పరెన్సీ అంటున్నారు. కొందరు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్‌కు వ్యతిరేకంగా కొన్ని నేరాలు ప్రూవ్ అయ్యాయి. వారిని ప్రాసిక్యూట్ చేయడానికి గవర్నమెంట్ పర్మిషన్ తీసుకోవాలని అంటున్నారు. ఈనాటి వరకూ మీరు వారిని షీల్డ్ చేస్తూనే వున్నారు. ఒక మంత్రి గారి మీద న్యూస్ పేపర్లలో 2 కాలమ్స్ న్యూస్ వస్తే ఆ మంత్రిగారిని మీరు 'శాక్' చేస్తే, ఓ.కె. క్రైమ్ ప్రూవ్ అయితే, తప్పు జరిగింది కాబట్టి వారిని తీసివేయడంలో తప్పు లేదు. కాని తప్పు చేసిన అధికారులను మీరు ఎందుకు ఉపేక్షిస్తున్నారు ? What under-ground connection your Ministers have with these officers because this Government is totally dependent upon bureaucracy. You don't believe your Cabinet colleagues. The Government always functions on the advice of bureaucrats who will mis-guide. They are taking undue advantage of the weaknesses of your people.

మ.12.10

' స్మార్ట్' గవర్నమెంట్ అన్నారు. Smart Government means, one must react immediately and instantaneously and on the spot. One must react to the problems and attend to them. మీరు గత 15 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్నారు. ప్రజలు మమ్మల్ని ఇక్కడ కూర్చోపెట్టారని మీరు అంటున్నారు. అది మాకూ కనిపిస్తోంది. మీరేదో గొప్ప పనులు చేస్తారని అనుకొని ప్రజలు మమ్మల్ని తిరస్కరించారు. మీకూ మా అవస్తే పట్టకుండా చూసుకోండి. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారు. వారికి మీరు ఎన్నో వాగ్దానాలు చేశారు. అవి ఫుల్‌ఫిల్ చేస్తున్నారా? పెండింగ్ ప్రాజక్టులను పూర్తి చేస్తున్నారా ? అని అడుగుతున్నాను. మంత్రులు, ప్రజాప్రతినిధుల గౌరవం పెంచే విధంగా మీరు మెలగండి. ఈ క్రిమినల్ బ్యాక్‌గ్రౌన్డ్‌లో ఉన్న మంత్రులను డ్రాప్ చేయండి. ఇ గవర్నెన్స్ గురించి ఇచ్చారు. It is not the answer for the smart governance. It is only the answer for e-governance which has nothing to do with it. With these few words, I am concluding my speech. Thank you, Sir.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, తెలుగులో '' మనిషికి ఒక మాట – గొడ్డుకో దెబ్బ '' అనే ఒక సామెత ఉంది. గౌరవ సభ్యుడు ఒక మనిషి కాదు, ఒక బాధ్యత గల మనిషి. బాధ్యత గల సభలో మాట్లాడుతున్న మనిషి . వారు 'స్మార్ట్ గౌ' గురించి మాట్లాడుతూ నా పేరు ప్రస్తావించారు. అది ఎంత ఇర్రెలవెంటో అందరికీ తెలుసు. నన్ను క్రిమినల్‌గా మాట్లాడారు. నన్ను క్రిమినల్ అని మాట్లాడిన ప్రతి సందర్భంలో, నేను ఉదాహరణలతో, సాక్షాధారాలతో అటువంటి వ్యక్తిని కాదని చెప్పాను. అవి మీరు పెట్టిన తప్పుడు కేసులు తప్పితే నాకు సంబంధం లేదని చెప్పడం జరిగింది. For the last 23 years ఈ చట్ట సభలో శాసన సభ్యుడుగా నేను ఉన్నాను. దాదాపు 8 సంవత్సరాలుగా మంత్రి పదవి నిర్వర్తిస్తున్నాను. అనేక శాఖలను బాధ్యతగా, పరువుగా నిర్వర్తించాను. To start with Degree and Post-graduation in medicine I started my life. నా జీవితం వారి నాయకుడిలాగా కేవలం డిగ్రీకే పరిమితం కాలేదు. నేను ప్రాక్టీస్ చేశాను. నా ప్రాంతములోనే కాకుండా, చుట్టు ప్రక్కల ఉన్న జిల్లాల్లో కూడా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాను. ఈ రోజు నేను వెళ్లి ప్రాక్టీస్ మొదలు పెడితే, పేషంట్స్ ఇచ్చినంత తీసుకొంటేనే లక్షలాది రూపాయలు సంపాదించుకోవచ్చు. కాంగ్రెస్ పాలనతో ఈ రాష్ట్రం నష్టపోయింది, దెబ్బతింది, పరువు పోయిందన్న ఉద్దేశ్యంతో, మీ లాంటి వారిని అరికట్టడానికి, అన్న రామారావు గారు రాజకీయాల్లోకి వచ్చినప్పుడు, విలువలతో

కూడిన క్రొత్త రక్తం రాజకీయాల్లోకి రావాలని అన్నప్పుడు ఇన్స్పైరై నేను వచ్చాను. అంతకు ముందు నాపై కేసులు లేవు. ఎప్పుడూ, సమస్యలు రాలేదు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత, ఆ ప్రాంతములో ఒక బలమైన రాజకీయ వ్యవస్థ సామాన్యుణ్ణి అణగతొక్కే విధంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ పెత్తనం చేస్తుంటే అభివృద్ధి లేక, ఫ్యూడల్ బుద్ధితో వారు సామాన్యుణ్ణి అణగత్రొక్కుతుంటే వారిని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎదుర్కొని ఎన్నికల్లో గెలిచాము. గెలిచిన తరువాత నాకు ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. ఆ విధంగా తప్పుడు కేసులు పెట్టారు. నేను రాజకీయ పలుకుబడితో ఆ కేసులను ఉపసంహరించుకోలేదు. సి.బి. సి.ఐ.డి. వారు యింక్వయిరీ చేశారు. బోనులో ఎక్కి నిరపరాధిగా నిరూపించుకొన్నాను. ఇటీవల మా ఇంట్లో బాంబ్ ఎక్స్ప్లోడ్ అయింది నిజం. అద్దెకి ఇచ్చిన బిల్డింగ్లో, నేను నా కుటుంబం దూరంగా ప్రచారానికి వెళితే బాంబ్ ఎక్స్ప్లోడ్ అయింది. దానిపైన సి.బి. సి.ఐ.డి. వారు సవివరంగా యింక్వైరీ చేశారు. 23 సంవత్సరాల రాజకీయంలో నర్సరావు పేట ప్రాంతములో ఒక్క పొలిటికల్ మర్డర్ జరగలేదు. ఫ్యాక్షన్ మర్డర్ జరగలేదు. నాలుగైదు గ్రామాల్లో తరతరాలుగా వస్తున్న ఫ్యాక్షన్ మర్డర్స్ జరిగితే జరిగి ఉండవచ్చు. తెలుగుదేశం, కాంగ్రెస్ అన్న పేరుతో ఒక్క మర్డర్ గానీ, దుర్మార్గం కానీ అలా చేయలేదు. రాజకీయంగా నన్ను భయపెట్టి, నన్ను అణగద్రొక్కాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేశారు. బాంబు ఎక్స్ప్లోడ్ విషయమై సి.బి.ఐ. యింక్వయిరీ రెండు సంవత్సరాల పాటు జరిగింది. వందకి పైగా సాక్షుల నుండి సాక్ష్యాలు తీసుకొన్న తరువాత నన్ను కూడా యింక్వయిరీ చేశారు. నాకు, నా కుటుంబానికి బాంబ్ ఎక్స్ప్లోడ్ విషయంలో ఎటువంటి సంబంధం లేదని వారు చెప్పారు. కోర్టులో రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. సి.బి.ఐ. కోర్టు ఆ రిపోర్టునే యాక్సెప్ట్ చేయడం జరిగింది. దీనిపై కాంగ్రెస్ వారు కోర్టుని ఆశ్రయించగా, అడ్మిషన్ లేకుండగానే కోర్టు కొట్టి వేయడం జరిగింది. యధాతధంగా సి.బి.ఐ. రిపోర్టు యాక్సెప్ట్ చేశారు. రాజకీయాల్లో నేను ఉన్నప్పటికి, రాజకీయాన్ని నేను వృత్తిగా తీసుకోలేదు. రాజకీయాలు డెవలప్ చేశాము. ప్రజలను ఆకట్టుకొని కుల మతాలకు అతీతంగా పనిచేశాము. దాని వల్లనే నేను 5 పర్యాయాలు నా నియోజకవర్గం నుండి గెలవగలిగాను. నేను, ఇండస్ట్రీస్లో వారి నాయకుడిలాగా ' బైరైటీస్ ' మింగలేదు. కార్బైడ్ పరిశ్రమలు పెట్టుకొని కరెంటు బిల్స్ని, ట్యాక్స్ని ఎగ్గొట్టలేదు. వారి పార్టీ పాలనలో నేను కాకుండా ఇంకెవరు ఉన్నా సహించేది లేదని, ఇంకెవరైనా ముఖ్యమంత్రిగా ఉంటే వారిపై చెప్పులు విసరడం, కోడిగుడ్లు వేసి కొట్టించడం వంటి పనులు చేయలేదు. ప్రధాన మంత్రి గారు వచ్చినా, ఆయన ఎడల గౌరవం లేకుండా పార్టీలో ఘర్షణలు పడలేదు. మేము మా పార్టీలో క్రమశిక్షణతో ఉన్నాము. ఫ్యాక్షన్ వారి నేచర్, వారి వృత్తి. డాక్టరు పేరే గానీ ఫ్యాక్షన్లో బ్రతికారు. వారి తల్లిదండ్రులు, పిల్లలకి అందరికి అదే వృత్తిగా ఉంది. మాది గౌరవమైన కుటుంబం. మా పిల్లలు హైలీ ఎడ్యుకేటెడ్. ఎటువంటి బాధ్యత లేకుండా, పదే పదే వాస్తవాలు చెప్పినా వారు ఆ విధంగా మాట్లాడం వారి స్వార్ధానికి, దుర్బుద్ధికి నిదర్శనం అని తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు కోడేల శివప్రసాదరావు గారు మాట్లాడుతూ, ఆయన ప్రసంగాన్ని మొదలు పెడుతూనే మా శాసనసభ్యుణ్ణి ఉద్ధేశించి '' మనిషికి ఒక మాట – గొడ్డుకో దెబ్బ '' అని అన్నారు. ఇదే సభలో వారం రోజుల క్రితం, నేను వారి శాసనసభ్యుణ్ణి ఉద్ధేశించి ''మనుషులకు ఒకసారి చెపితే'' అనే అన్నాను. ఫరథర్ ఏమీ అనలేదు. దానికి వారు తీవ్రమైన అభ్యంతరం చెప్పారు. వెంటనే I did not mean anything bad.
మ. 12.20

ఒకసారి ఒక విషయం చెబుతూ దాన్నే మళ్లీ మళ్లీ రెట్టించడం తప్పు అనే ఆలోచనా పద్ధతిలో చెప్పాను తప్ప మరొకటి అనలేదు. మా సభ్యులను ఉద్దేశించి గౌరవనీయ డాక్టర్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ శివ ప్రసాద్ రావు గారు ఆ విధంగా అనడం న్యాయం అవునా కాదా అన్న దానిని ఆయన విజ్ఞతకే వదలి పెడుతున్నాను.

డా. కోడెల శివ ప్రసాద్ రావు :- అధ్యక్షా, నేను ముందే చెప్పాను. తెలుగులో ఒక సామెత ఉంది. దానిని కోట్ చేశాను. ఒకసారి రికార్డులు వెరిఫై చేయండి. I have utmost respect to the Hon'ble Member. కానీ వారు మాట్లాడిన విధానాన్ని,

పదే పదే, చెప్పిందే చెప్పి మళ్లీ రిపీట్ చేస్తున్నారని అన్నాను. ఒక సామెతను కోట్ చేశాను. వారిని గురించి మాట్లాడలేదు. దయచేసి రికార్డ్స్ వెరిఫై చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, వారు ''మనిషికైతే ఒక మాట గొడ్డుకైతే ఒక దెబ్బ ''అనడం సామెత అయితే, నేను వారం రోజుల క్రితం '' మనిషికైతే ఒకసారి చెబుతారు '' అనడం అది సామెత కాదా? అదేమిటో నాకు తెలియదు. అది మీ విజ్ఞతకే వదిలివేశాను. మీరన్నది సామెత, నేనన్నది సామెత కాదు.

ఈ రోజు మనం స్మార్ట్ గవర్నెన్స్ ను గురించి మాట్లాడుతున్నాము. అది అకౌంటబుల్. మరి సంబంధం లేకుండా నా విషయం ఎందుకు తీసుకు వచ్చారు? నేను మీ నాయకుడి మాదిరి మామూలు మెడిసన్ కూడా చదవలేదు. ఆయన పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వారు, మీరూ పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన వారే, ఒప్పుకుంటాను. కాదనడం లేదు. ప్రాక్టీస్ చేశానన్నారు. మీరు ప్రాక్టీస్ చేస్తున్నారు కూడానా అంటే మంత్రిగా ఇక్కడ ఉంటారు, అక్కడ ప్రాక్టీసూ చేస్తారు. అది కూడా మంచిదే. ఇక్కడ జీతం తీసుకుంటున్నారు. అక్కడ ప్రాక్టీసు చేస్తున్నారు. అది ఎంత వరకు నైతికం అన్నది మీరు ఆలోచించుకోండి. నేను మీ నాయకుడు మాదిరి పోస్ట్ గ్రాడ్యుయేట్‌ను కాదు. గ్రాడ్యుయేట్‌ను మాత్రమే. నేను ప్రాక్టీసు చేయలేదు అన్నారు. మీరు తెలియకపోతే తెలుసుకోవాలి. నేను కూడా ప్రాక్టీసు చేశాను. కేవలం 4 లేక 5 సంవత్సరాలు. విషయాలు తెలియకపోతే తెలుసుకోండి.

అధ్యక్షా, ఆయన గడచిన రెండు దశాబ్దాలుగా ప్రాక్టీస్ చేస్తూ, చాలా గొప్ప పేరు సంపాదించి అక్కడ ఉన్న నర్సరావుపేట ఎగ్జిస్టింగ్ పొలిటికల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడే మార్గంలో I am not coming into his way. I am not yielding.

( ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం )

మీరు మాట్లాడినంత సేపూ మేము విన్నాము. ఆయన ఎగ్జిస్టింగ్ పొలిటికల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడే సందర్భంలో తాను ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నారన్న విషయం రాష్ట్రం మొత్తానికి తెలుసు. బ్రహ్మానంద రెడ్డి గారి కుటుంబం ఎటువంటి కుటుంబమో, ఏ విధమైన ఫ్యాక్షన్స్‌కు ఆలవాలమో రాష్ట్రం మొత్తానికి తెలుసు. మీ దగ్గర నుంచి బ్రహ్మానంద రెడ్డి గారి కుటుంబానికి ఏ విధమైన సర్టిఫికేట్స్ అవసరం లేదు. బ్రహ్మానంద రెడ్డి గారు ఆ ప్రాంతానికి చేసిన సేవా అందరికీ తెలుసు. ఆయన యొక్క పాత్ర ఏమిటో ప్రపంచానికి అంతా తెలుసు. ఈ రోజు మీరు వారికి సర్టిఫికేట్ ఇవ్వవలసిన పని లేదు.

(అంతరాయం )

ఏ మాత్రం సమయం సందర్భం లేకుండా బెరైటీస్ అంటున్నారు. మీ నాయకుడిలా బెరైటీస్‌ను బొక్కలేదు అన్నారు. అలా బొక్కి ఉంటే అధికారం మీ చేతిలో ఉంది కదా, చర్య తీసుకోండి. ఎందుకు తీసుకోవడం లేదు. చర్య తీసుకోవడం చేత కాదా? మీరు అంత అసమర్థులా? జవాబు చెప్పండి. ఎ.పి. బెరైటీస్‌కు సంబంధించి ఇర్రెగ్యులారిటీస్‌కు నాకు గానీ, నాకు సంబంధించిన ఏ ఒక్కరికి గానీ సంబంధం ఉన్నట్లైతే చర్యలు తీసుకోండి. కేవలం రాజకీయమైన కారణాల వల్ల, అది మూతపడింది. అది మూతపడితే, కేవలం టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నాకు దానితో సంబంధం ఉంది అంటున్నారు. అంతకు ముందు సంవత్సరం, సంవత్సరన్నర వరకు దానితో నాకు సంబంధం లేదు. 6 సంవత్సరాలకు దానికి సంబంధించి ఇచ్చిన కన్సెషన్స్ రెట్రాస్పెక్టివ్‌గా క్యాన్సిల్ చేయడంతో అది మూతపడడంతో దానికి సంబంధించిన బాకీలను , ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించిన బాకీలను నా స్వంత ఆస్తులను అమ్మి నేను కట్టడం జరిగింది. పబ్లిక్ లిమిటెడ్ సంస్థకు సంబంధించిన

లయబిలిటీస్‌ను నేను నా స్వంత ఆస్తులను అమ్మి తీర్చడం జరిగింది. ఈ రోజు 20 సంవత్సరాల క్రితం నా సొంత ఆస్తులను అమ్మి కట్టిన విషయం మీకు తెలియక పోతే చరిత్రను అడగండి. లేకపోతే ఆ ప్రాంతానికి సంబంధించిన మనుషులను అడగండి. తెలియకపోతే తెలుసుకోండి. నేను నా మీద ఎలిగేషన్ చేశారు కాబట్టి జవాబు చెబుతాను. I am not yielding.

CHAIRMAN: You have already answered to him. I request you to please resume your seat.

శ్రీ కె. గోపాల కృష్ణా రెడ్డి :- అధ్యక్షా, మెయిన్ కథలో పిట్ట కథ వస్తే ఫర్వాలేదు. అది బాగుంటుంది. కానీ పిట్ట కథ మెయిన్‌గా మారితే కష్టం . మీరు దానిని కంట్రోల్ చేయండి అవసరం అయితే ఇంకొక విధంగా, సెపరేట్ ఫార్మ్‌లో తీసుకుని ఫుల్‌గా డిస్కషన్‌కు తీసుకుందాము. దయచేసి దీనిని ఆపండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, పిట్ట కథలు, మెయిన్ కథలు వాళ్లు చెప్పినవే. అయితే ఫర్వాలేదు. మేము వాటికి జవాబు చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వక పోవడం ప్రజాస్వామ్యం కాదు.

CHAIRMAN: Even now you have answered. What more you want?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, ఆయన గారు 5 సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చాలా గొప్పగా చెప్పుకున్నారు. ఆయన గారు తన మీద ఎలిగేషన్స్ చేసారంటూ మాట్లాడుతూ కారణం లేకుండా సందర్భం లేకుండా విమర్శిస్తూ మాట్లాడుతున్నారు. అసలు ఆయన మాట్లాడుతున్న సందర్భం ఏమిటి? ఆయన గారు చెబుతారు పిట్ట కథలు, మెయిన్ కథలు. ఇది ఈ రోజు ఇ గవర్నెన్స్‌కు సంబంధించి మాట్లాడుతున్న చర్చ. అందులో అసందర్భంగా నా పేరు చెప్పారు. దానిని గురించి జవాబు చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వకుండా గవర్నమెంట్‌లో ఉన్న వారిని గురించి , అందరి ప్రవర్తన గురించి , వారి నైతికత గురించి మాట్లాడవలసిన అవసరం సభ్యులకు ఖచ్చితంగా ఉంటుంది. ఈ రోజు డిస్కషను స్మార్ట్ గవర్నెన్స్‌ను గురించి. వాళ్లు, ఆ వ్యక్తుల గురించి, పరిస్థితుల గురించి, వారు చేస్తున్న విధానాల గురించి మా సభ్యులు మాట్లాడటం తప్ప మరో విధంగా మాట్లాడలేదు. ఆ విధంగా మాట్లాడినపుడు తన పేరు వచ్చింది. దానికి ఆయన జవాబు చెబుతూ అసందర్భంగా నా పేరు తీసుకుని వచ్చి నేను మాట్లాడ వలసిన పరిస్థితి ఆయన గారే కల్పించారు తప్ప మరొకటి కాదు. నా పేరు తీసుకు వచ్చారు కాబట్టి దానికి జవాబు చెప్పవలసిన అవసరం నాకు ఖచ్చితంగా ఉంటుంది. మీరు అందుకు ఒప్పుకుని కొంత సమయం ఇచ్చి వినవలసిందిగా సవినయంగా తెలియజేస్తున్నాను.

నాకు ఫ్యాక్షన్స్‌తో సంబంధాలున్నాయని అన్నారు. నాకు ఒక్క ఫ్యాక్షన్‌తో కూడా సంబంధం లేదు. నేను ఏ ఫ్యాక్షనులో అయినా ఇన్వాల్వ్ అయి ఉంటే ఎంక్వయిరీ వేయించండి.
మ.12.30

అధికారం మీ చేతుల్లో వున్నది ఎందుకు ఎంక్వైరీ చేయించరు? తప్పువుంటే చర్య తీసుకోండి, మీ ఇష్టం వచ్చి న విధంగా శిక్ష విధించండి, మేము కాదనడం లేదే? ఆఖరికి 4 సంవత్సరాల క్రితం పనికి ఆహారం పథకానికి సంబంధించిన బియ్యం లారీలకు లారీలు వారు, వారి కుటుంబ సభ్యులు ఏ విధంగా అమ్ముకున్న విషయం రాష్ట్రంలో అందరికి తెలుసు నేను చెప్పవలసిన పనిలేదు. స్పెసిఫిక్‌గా ఒక విషయాన్ని అడుగుతున్నాను. కోడెల శివప్రసాదుగారి ఇంట్లో ........

CHAIRMAN : It has already been discussed on the Floor of the House. So, there is no need to discuss it now. I will not allow it. Nothing will go on record.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,  సిబిఐకి సంబంధించి సభకు తప్పుడు సమాచారాన్ని ఇచ్చారు. సభలో ఇప్పుడు ఆయన చెప్పేటప్పుడు సిబిఐ ఆయనుకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లుగా చెబుతున్నారు.  ఇది నూటికి నూటయాభై శాతం,  రెండు వందల శాతం  సత్యదూరమైన సమాచారమే.  నేను క్యాటగ్యారికల్‌గా జవాబు చెప్పమంటున్నాను.  సిబిఐ సాక్ష్యా ధారాలు ఉన్నాయి, ఈయన్ను ప్రాసుక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే  కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకపోవడం అవాస్తవమా అని అడుగుతున్నాను.  ఇంతకంటే తలవంచుకోవలసింది మరొకటి లేదు. సిబిఐ అనే సంస్థ  పర్మిషన్  అడిగితే కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వలేదు.

(అంతరాయం)

CHAIRMAN  :  Kindly resume your seat.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంతకంటే అన్యాయమైన విషయం మరొకటి వుండదు.   why it will not go on record.  పూర్తిగా  అసందర్భంగా నన్ను గురించి ఇష్టం వచ్చినట్లు  మాట్లాడితే అవి అన్నీ రికార్డులోకి పోతాయి.  అవి రికార్డులోకి పోయినప్పుడు  ఆయన మొత్తం సభను తప్పుదోవ పట్టేటట్లు మాట్లాడితే దానికి జవాబు చెబితే అవి రికార్డులోకి  పోవు అంటే ఇంత కంటే అన్యాయమైన విషయం మరొకటి ఉండదు.  తప్పనిసరిగా ఇది క్లారిఫై కావాలి,   తప్పనిసరిగా    క్లారిఫై    కావలసిన అవసరం ఎంతైనా ఉన్నది.   సిబిఐ ఈయన్ను సాక్ష్యాధారలతో ప్రాసిక్యూట్ చేయవలసిన  అవసరం వుందని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని పర్మిషన్ అడిగితే కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకుండా ఉండడానికి  ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పెద్ద, పెద్ద వాళ్ల కారణం అయితే, ఇది రికార్డులోకి పోకుండా.....

CHAIRMAN  :  The Minister has referred to A.P. Carbides, Factions.  But why do you like to go into CBI?

DR  Y.S. RAJASEKHAR  REDDY   :  He himself has referred about CBI.  It is not me,  who raised the issue first.  Please bear with me for few minutes.

CHAIRMAN  :  Except the discussion on Carbides and  Factions, nothing will go on record.  I am not allowing the remaining things to go on record.

DR.  Y.S.  RAJASEKHAR REDDY  :  Sir, why it will not go on record.  The Minister also mentioned about CBI.

CHAIRMAN  :  It is not our business now.

DR.  Y.S.  RAJASEKHAR REDDY :  Sir, it is our business now.

CHAIRMAN  :  At present, it is not the business of the House.  Except the discussion pertaining to Carbides,  Factions and riots , nothing will go on record.   What you said with regard to other things will not go on record.  Kindly conclude the speech.

(అంతరాయం)

( కాంగ్రెస్  సభ్యులు  స్పీకర్‌పోడియం వద్దకు వచ్చారు)

**మ.12.40**

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు):  అవకాశం ఇవ్వండి సర్, వారు కూడా మాట్లాడారు కదా సర్.

CHAIRMAN:  I am giving him a few minutes time. He should not make any comments on CBI enquiry.

(పోడియం వద్దనున్న కాంగ్రెస్ సభ్యులు  తమతమ సీట్లలో ఆసీనులయ్యారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:  అధ్యక్షా, రికార్డులనుండి తీసి వేసే అధికారం మీకు ఉన్నది.  మీ అధికారాన్ని I am not questioning. మంత్రిగారు మాట్లాడేప్పుడు సి.బి.ఐ. ఎంక్వయిరీగురించి చెప్పారు కదా.  ఆయన చెప్పినప్పుడు, ఆయన తప్పుడు సమాచారాన్ని ఈ హౌస్‌కు ఇచ్చినప్పుడు అది ఈ రికార్డ్‌లలో ఉంటుంది.  ఇది తప్పుడు సమాచారం అని నేను క్లారిఫై చేశాను.  దానిని రికార్డులనుండి తీసివేస్తామని అంటున్నారు.  రికార్డ్‌లనుండి తీసివేయాలంటే  ఏదైనా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ అయి ఉండాలి.

CHAIRMAN:  That is not your concern

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:  మేమేదైనా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడితే, ఇర్రిలవెంట్‌గా మాట్లాడితే రికార్డులనుండి తొలగించే అధికారం మీకు ఉంది.

డా. కోడెల శివప్రసాదరావు:  అధ్యక్షా, .......

**(అంతరాయం)**

ఛైర్మన్:  వారిని చెప్పనీయండి.  తరువాత మీకు అవకాశం ఇస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:  నేను మాట్లాడింది ఇర్రిలవెంట్ కాదు.  ఆయన తప్పుడు సమాచారం సభకు ఇస్తే , ఆయన ఇస్తున్న సమాచారం ఇది అని నేను క్లారిఫై చేశాను.  సి.బి.ఐ. కేంద్రాన్ని....

CHAIRMAN:  How many times you want to mention it ?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:  ఆలా ఎలాగండీ?  మీరు రికార్డులనుండి తొలగించటం సరికాదనే విషయాన్ని చెబుతున్నాను. రికార్డ్‌లనుండి తొలగించాలంటే ఇర్రిలవెంట్, అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్, పర్సనల్ డెరొగేటరీ రిమార్క్స్ అయి ఉండాలి.  ఇవేమీ కావు.  ఆయన సభకు ఇచ్చింది  సత్యదూరమైన సమాచారం అయితే, తద్వారా  డిసీవ్ చేయటానికి ప్రయత్నం చేస్తే అది తప్పవుతుంది.

డా. కోడెల శివప్రసాదరావు:  అధ్యక్షా, అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

CHAIRMAN: I will give you a chance, wait. Please, let him complete.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: నేను ఒకే ఒక్క విషయాన్ని ఇక్కడ అడగాలి. సి.బి.ఐ. ఎంక్వయిరీ విషయంలో....

ఛైర్మన్: రాజశేఖరరెడ్డిగారూ, ప్లీజ్ వెయిట్. మినిస్టర్‌గారూ, చెప్పండి.

డా. కోడెల శివప్రసాదరావు: సి.బి.ఐ. కేసుగురించి మాట్లాడారు, నాకు అభ్యంతరం లేదు. కాని కేసు ఒకసారి అడ్మిషన్ దశలో హైకోర్ట్‌లో కొట్టివేసిన తరువాత మరలా హైకోర్ట్‌లో ఇదే విషయంపై కేసు వేశారు. ఇది సబ్‌జుడిస్ అవుతుంది. సబ్‌జుడిస్ అయినా ఫర్వాలేదు డిస్కషన్‌కు ఎలౌ చేసామంటే, మీ ఇష్టం. when the case is pending in the court, any discussion regarding that subject will become subjudice. దయచేసి మీరు ఆలోచించి అవకాశం ఇవ్వండి. If you want to go for a discussion, I am prepared to answer for that.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: సబ్‌జుడిస్ అవుతుందా, కాదా అనే విషయాన్ని ఈ 25 సంవత్సరాలుగా చాలా అసెంబ్లీలలో చూశాము. ఫ్యాక్ట్స్‌పైన మాట్లాడితే సబ్‌జుడిస్ కాదు. ఇందులో ఏమాత్రం తేడా లేదు.

CHAIRMAN: You and I, can not decide such a thing. It is for the courts to decide such things.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఏమీ కాదు, ఏమీ ఇబ్బంది లేదు. దీనికి సంబంధించి ఏవిధమైన ఇబ్బంది వచ్చినా పూర్తిగా బాధ్యత వహించటానికి నేను సిద్ధంగా ఉన్నాను.

CHAIRMAN: I cannot allow any discussion on this subject.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఫ్యాక్ట్స్‌పైన మాట్లాడటంలో ఏవిధంగానూ సబ్‌జుడిస్ కాదు. We are only talking on the facts. మెరిట్స్‌గురించి మాట్లాడుతున్నాము. జడ్జీలగురించి తప్పుగా మాట్లాడటంలేదు. కేసుగురించి మాట్లాడటంలేదు. ఎట్టి పరిస్థితుల్లో ఇది సబ్‌జుడిస్ కాదు. మరలా మనవిచేస్తున్నాను, దీనిపై డిస్కషన్ ఇప్పుడే టేకప్ చేద్దాము, మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. సి.బి.ఐ. కేటగారికల్‌గా శివప్రసాదరావుగారిపై కేసు ఉంది, ప్రాసిక్యూట్ చేయటానికి పర్మిషన్ ఇవ్వండని కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తే కేంద్రప్రభుత్వం for reasons best known to themselves, పర్మిషన్ ఇవ్వకపోవటం, సి.బి.ఐ. చేయవలసిన న్యాయాన్ని, సి.బి.ఐ. కర్తవ్యాన్ని చేయనీయకుండా అడ్డుపడటం నిజమా, కాదా అని అడుగుతున్నాను. ఈ ఒక్క విషయాన్ని క్లారిఫై చేయమని చెప్పండి.

డా. కోడెల శివప్రసాదరావు: మీరు రూలింగ్ ఇచ్చారు. సబ్‌జుడిస్ అవుతుందని రూలింగ్ ఇచ్చారు. Still the Member is continuing with his argument. Sir, are you allowing him?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మా సభ్యుని గురించి, మా సభ్యుడు మాట్లాడే మాటలగురించి ఆయన మాట్లాడుతూ మా సభ్యుడి నాయకుడు, అంటే నేను......

CHAIRMAN: It is all over. How many times do you want to repeat?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: వారి నాయకుడిగురించి నేను మాట్లాడవద్దా? మాట్లాడకపోతే తప్పు అవుతుంది కదా అధ్యక్షా? ''జామాతా దశమగ్రహం'' అనే ఒక క్యాసెట్ విన్నారా? ఎప్పుడైనా విన్నారా? మీ నాయకుడిగురించి, మీపార్టీ ఆవిర్భావానికి కారకుడైనవారిగురించి.......................

**(అంతరాయం)**

CHAIRMAN: No, No, I will not allow. Gopala Krishna Reddy garu, please give the reply.

(అంతరాయం)

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, వారికి సబ్జక్ట్ మీద ఇంటరెస్ట్ లేదు, బిజినెస్ మీద ఇంటరెస్ట్ లేదు. సబ్జక్ట్ డీవియేట్ అయిపోవటం తప్ప సబ్జక్ట్ మీద ఇంటరెస్ట్ లేదు. ఈనాడు స్మార్ట్ గవర్నమెంట్‌మీద డిస్కషన్ జరగటం చాలా సంతోషకరం. అయితే వారు డీల్ చేయని సబ్జక్ట్ లేదు.

ఛైర్మన్: మినిస్టర్‌గారూ, మీరు రిప్లై చెప్పండి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: వారు మాట్లాడిన విషయాల జోలికిపోకుండా స్ట్రైట్‌గా సబ్జక్ట్‌లోకి పోతున్నాను. వారు మాట్లాడుతూ అధికారులకు అధికారాలు ఉన్నాయని, ఎమ్.ఎల్.ఎ.లకు, మినిస్టర్‌లకు అధికారాలు తక్కువగా ఉన్నాయని మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఎవరి చేతుల్లో అధికారం ఉండకూడదని భావించి అటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నాము. ఈనాడు ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ ఉన్నాయి. అంతకుముందు ఇవి ఏవిధంగా ఉన్నాయో అందరకు తెలుసు. ఇప్పుడు కౌన్సిలింగ్ సిస్టమ్‌వల్ల లక్షలాదిమంది టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ ఏవిధంగా జరుగుతున్నాయో అందరకూ తెలుసు. కౌన్సిలింగ్ ద్వారా ఎటువంటి రాజకీయ జోక్యంలేకుండా, ఉత్తరానికో దక్షిణానికో ఆస్కారం లేకుండా మంచి ఒరవడిని సృష్టించిన విషయం మీకందరకూ తెలుసు. స్పెసిఫిక్ ఇన్సిడెంట్ ఉంటే వేరే విషయం. ఈనాడు సుపరిపాలన, మంచి పరిపాలన ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల్లో భాగంగా ఈ స్మార్ట్ గవర్నెన్స్ వచ్చిన విషయం మీరందరూ గమనిస్తూనే ఉన్నారు. జన్మభూమి కార్యక్రమంద్వారా ప్రజలవద్దకు వెళ్లి వారు చెప్పింది చేసేటువంటి విధానంతో ముందుకువెళుతున్నాము. People can never be wrong. వృద్ధాప్యపు పెన్షన్స్ విషయం తీసుకుంటే ఒకటి లేక రెండు వృద్ధాప్యపు పెన్షన్స్ ఉంటాయి. అక్కడకు వచ్చిన 50 మంది ముసలివారు ఆలోచించుకుని they are recommending, ఆమెకు హజ్బెండ్ లేడని, బిడ్డలు లేరని, ఆరోగ్యం బాగోలేదు కాబట్టి ఫలానాఫలానా వారికి ఇవ్వమని చెబితే అక్కడే ఇచ్చేస్తున్నాము. అది ఎమ్.ఎల్.ఎ., ఎమ్.ఆర్.ఓ., ఎమ్.డి.ఓ.ల చేతుల్లో లేదని మీకు తెలుసు. ఈనాడు కేంద్రప్రభుత్వం ఇచ్చిన 4 లక్షల పెన్షన్లకు రాష్ట్ర ప్రభుత్వం 8 లక్షల పెన్షన్లు యాడ్‌చేసి మొత్తం 12 లక్షల పెన్షన్లు ఇస్తున్నది. ఎక్కడ ఇస్తున్నారని మీరు అంటున్నారు, జన్మభూమి గ్రామసభలకు వెళ్లినట్లయితే మీకు తెలిసేది. ఈవిధంగా, ట్రాన్సపరెంట్‌గా ఎవరి చేతుల్లో అధికారం లేకుండా, ఎవరికి ఎవరూ నమస్కారం పెట్టే పనిలేకుండా చేయాలనేదే ప్రభుత్వంయొక్క లక్ష్యం. అందులోభాగంగా ఈనాడు చర్యలు తీసుకుంటున్నాము. ఈనాడు చంద్రబాబునాయుడుగారు ప్రపంచంలో ఉండే బెస్ట్ ప్రాక్టీసెస్ తీసుకువచ్చి వీటి అమలుకు గత 7 సంవత్సరాలుగా వారు చేస్తున్న కృషి చూస్తున్నాము.

మ.12.50

మేము ఎలక్షన్లలో కంప్యూటర్ల గురించి మాట్లాడినప్పుడు కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాజశేఖర రెడ్డి గారు కంప్యూటర్లు కూడు పెడతాయా అని ఎద్దేవా చేస్తూ మాట్లాడడం జరిగింది. కాని ఈ రోజున ప్రపంచమంతా జరుగుతున్న పరిణామాలు

చూసినట్లయితే అంతా కంప్యూటర్ల ద్వారానే జరుగుతున్నట్లు తెలుస్తుంది. నేడు కంప్యూటర్ల వాడకం అన్ని చోట్లా ప్రాధాన్యత సంతరించుకొని అన్ని రంగాల్లోనూ సర్వ సాధారణమైపోయింది. ప్రపంచంలో అత్యంత వేగంగాజరుగుతున్న పరిణామాలను, మార్పులను దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాలలోనూ చోటు చేసుకుంటున్న విప్లవాత్మకమైన టెక్నాలజీ ఆధారంగా కంప్యూటర్ల ప్రాధాన్యాన్ని గుర్తించి మేము ముందుచూపుతో అన్ని రంగాల్లోనూ కంప్యూటర్ల వాడకాన్ని విస్తృతంగా ప్రవేశపెట్టడం జరిగింది. ఆనాడు ఎలక్షన్లలో కంప్యూటర్ల గురించి ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు నేడు అన్ని చోట్లా కంప్యూటర్ల వినియోగాన్ని విస్తృతం చేయడంతో చంద్రబాబు గారి నిర్ణయాలను నేడు ప్రజలంతా సమర్థిస్తున్నారు. అపోజిషన్ లీడర్ గారు కూడా గతంలో ఇదేసభలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై చర్చ జరిగిన సందర్భంలో అ రంగంలో మన రాష్ట్రం ఇంకా సరిగా అభివృద్ధి చెందలేదని, అందులో మన రాష్ట్రం కూడా ఇంకా బాగా అభివృద్ధి చెంది కర్నాటక రాష్ట్రాన్ని అధిగమించాలని కూడా ఆకాంక్షించారు. దానినిఅప్పుడు మేము కూడా ఆహ్వానించడం జరిగింది. కాని ఈ రోజు మీరు డీవియేట్ అయి విమర్శించి మాట్లాడుతున్నారు.

ఈరోజు ఎక్కడా లంచగొండితనం లేకుండా చేయాలన్నఉద్దేశంతో We want to reduce interface of people with Government Departments. గత 50సంవత్సరాల నుండి అనుసరిస్తూ వచ్చిన పాత సాంప్రదాయాల నుండి బయటికి రావాలని, ప్రభుత్వం చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి లేకుండా చేయాలనే వుద్దేశంతో లక్షలాది ప్రజల సౌకర్యం కోసం హైదరాబాదులో దాదాపు 24 ఇ-సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు 32 డిపార్టుమెంట్లకు సంబంధించిన సేవలను ఒకే చోట ప్రజలు వాడుకునే విధంగా సదుపాయం కల్పించింది. మునిసిపల్ ట్యాక్సులు, కరెంటు బిల్లులు, నీటి బిల్లులు, టెలిఫోన్ బిల్లులు, ఆర్ టీ సీ టికెట్లు, రైల్వే టికెట్లు, పాస్‌పోర్ట్ దరఖాస్తుల సబ్మిషన్, కమర్షియల్ ట్యాక్సుల చెల్లింపు లాంటి ముఖ్యమైన సర్వీసులను పొందడానికి ప్రజలు ఆయా ఆఫీసులకు వెళ్లి గంటల తరబడి క్యూలలో నిలబడనవసరం లేకుండా కేవలం కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఒకే చోట ఈ సేవలన్నిటినీ పొందడానికి వీలుగా వాటిని ఏర్పాటు చేయడమైంది. ఈ రోజున లక్షలాది మంది ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, గంటల తరబడి నిరీక్షించకుండా తమ పనులనుఈ ఈ-సేవా కేంద్రాల ద్వారా ఎటువంటి శ్రమ లేకుండా అతి సునాయాసంగా చేసుకోగలుగుతున్నారు. మీరు ఆయా కేంద్రాలకు వెళ్లి ప్రజలకు అందించబడుతున్న సౌకర్యాలను కనీసం చూడకుండా మాట్లాడడం చాలా బాధాకరం. కాబట్టి మీరు ఆ కేంద్రాలకు వెళ్లి చూసి ఏమైనా లోపాలుంటే చెబితే వాటిని నోట్ చేసుకుందామని నేను సిద్ధంగా వున్నాను. కాని మీరు దీని గురించి చూడకుండా, తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. Today, Andhra Pradesh has been selected as the leader in e-governance by the Computer Society of India (CSI). Recently, Dr. Greatbert, Chairman, Intel has recommended e-seva for international award. AP on line has won a national award recently. A large number of citizens have gone on record praising the services of our e-seva. The National Geography magazine in its latest issue has said that Hyderabad is poised to become hitech capital of the sub-continent, the benefits of e-governance. The best way to tackle corruption in Government is to introduce e-governance. The e-governance can simply process and make them more transparent and accountable. It has been observed that computerisation has enhanced speed and efficiency of registration process and title searches. Registration of deed is in one hour as against 10 days earlier. Title search over past 20 years is now 15 minutes as against 3 days earlier. Certified copies of documents in 30 minutes as against 3 days earlier and automation of back office functions and efficient document management systems.ఈవిధంగా అతి తక్కువ ఖర్చుతో భారత దేశంలోనే హైదరాబాదు నగరం ప్రజలకు అన్ని సౌకర్యాలు ఒకే చోట అందుబాటులో వుంచి ఒక హైటెక్ నగరంగా రూపుదిద్దుకుంది. Hyderabad in India is the next Silicon Valley. It is poised to become high tech capital of the sub-continent. Roads are being widened. Parks built. It has sprung into a house of micro-soft infosis, Oracle and international institute of information technology as well as facilities for pharmaceutical and biotech research and even banking and insurance companies. Not only it is remarkable that all this has happened but that has happened so fast. The Chief Minister, Naidu is universally given the credit for this dazzling leap into the future by having clear ideas. ఈ విధంగా మీకు తెలుసు ఈ రోజున్న పరిస్థితుల్లో కోట్లాది రూపాయలు జీతాల మీద ఖర్చు పెడుతున్నాము. అయినప్పటికీ పేదవారు ఎమ్ ఆర్ ఓ ఆఫీసుకు వెళ్లి ఒకబర్త్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నా, ఒక క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నా ఎన్ని ఇబ్బందులు

పడవలసివస్తుందో, ఎంత టైమ్ పడుతుందో అందరికీ తెలిసిందే. అటువంటి ఇబ్బందులు పడకుండా వాటిని కూడా ఈ-సేవా కేంద్రాలలో ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రజలు ఈ కేంద్రాలను ఎక్కువ సంఖ్యలో వుయోగించుకొనడానికి వీలుగా ఈ 32 సేవలను అందించే ఈ-సేవా కేంద్రాలను ఇంకా 200 సెంటర్లలో విస్తరించబోతున్నాము. అదేవిధంగా ఇంటర్నెట్ ద్వారా గ్రామాలలో కూడా ఈ సౌకర్యాలు అందుబాటులో వుంచడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇంకా గ్రామాలలోని రైతుల సౌకర్యం కోసం వ్యవసాయోత్పత్తుల ధరలను కూడా అందుబాటులో వుంచడానికి చర్యలు తీసుకోడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వుంది. అదేవిధంగా ప్రపంచంలో వస్తున్న గ్లోబల్ మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటికి అనుగుణంగా మనం కూడా మారవలసివుంది. అప్పుడే మనం ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ వస్తున్న పరిణామాలను అందుబాటులోకి తెచ్చుకొని మనం కూడా వాటికి సమానంగా అభివృద్ధి చెందగలము. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హైటెక్ సిటీని క్రియేట్ చేసినప్పుడు ఇదే సభలో అందరూ తెలుగుదేశం ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాని రాష్ట్రప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా హైటెక్ సిటీని ఒక ప్రిస్టేజియస్ సిటీగా, హైదరాబాదును సైబరాబాదుగా మార్చివేసి ఈరోజు లక్షలాది ఉద్యోగావకాశాలను కల్పించింది. కాబట్టి ప్రతిపక్షాలు ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని ఏమైనా లోపాలుంటే వాటిపై నిర్మాణాత్మక సూచనలు చేసినట్లయితే వాటిని స్వీకరిచడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డిః స్పీకర్ సర్, మంత్రి గారి రిప్లై చూశాను. సమాధానం కూడా విన్నాను. ఇవి చూసిన తరువాత, విన్న తరువాత ఎలా వుందంటే విజ్ఞానంలో విజ్ఞత కోల్పోయినట్లున్నారు. ఇన్‌ఫర్మేషన్‌లో విజ్ఞానం కూడా కొట్టుకుపోయినట్లుంది. మేము ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని తప్పు పట్టడం లేదు. అదేవిధంగా టెక్నీషియన్లనూ తప్పు పట్టడం లేదు. కాని టెక్నాలజీని ఎప్పుడు, ఎట్లా వాడుకోవాలన్నవిషయం పైనే మీకు మాకుభేదాభిప్రాయాలున్నాయి. అక్కడే మాకు అభ్యంతరాలొస్తున్నాయి. కంప్యూటరే సర్వాంతర్యామి అని మీరంటున్నారు. కంప్యూటరే సర్వాంతర్యామి అయితే అన్నిటికీ కంప్యూటరే సొల్యూషన్‌అని మీరనుకుంటే ఈ శాసన సభ కూడా అవసరం లేదు. ఇక బిల్లులు అవసరం లేదు. ఎమ్మెల్యేలు నిలబడి ఓటు వేయనవసరం లేదు. స్మార్ట్ గవర్నమెంట్ అంటున్నారు కదా. క్రిటికల్ డెసిషన్ మేకింగ్ బాడీ అయినటువంటి సెక్రటేరియట్‌లో ఒక ఐ.బి.ఎమ్. కంప్యూటర్ పెట్టి ఒక బటన్ క్లిక్ చేసినట్లయితే శాసనసభ్యుల అవసరముండదు. వారికి టి.ఎ., డి.ఎ.లు ఇవ్వాల్సిన అవసరముండదు. ఈ గొడవలూ, కొట్లాటలూ వుండవు. అప్పుడు శాసనసభను రద్దు చేసి, గవర్నమెంటునూ రద్దు చేసినట్లయితే ముఖ్యమంత్రి కూడా లేకుండాపోతాడు. అక్కడికి పీడా పోతుంది. స్పీకర్ సర్, S M A RT అట.

మ. 1.00

SMART Government లో S అంటే Simiple అని అంటున్నారు. మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూశాను. నాకైతే ఇంగ్లీషు కాస్తో కూస్తో వచ్చు, అంత పెద్దగా రాదు గాని మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఏమిటో అర్థం కావడం లేదు. G2C అని ఇక్కడ చెప్పారు, అంటే Government to Citizen అని అర్థమట. నేనేమనుకున్నానంటే Goat to Cat అని అనుకున్నాను. ఇంకొక చోట GoAP అని వుంది. అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో నిరక్షరాస్యులు ఎక్కువగా వున్నారు. చదువుకున్నా టెన్త్ క్లాస్, ఇంటర్మీడియేట్ వరకు చదువుకున్న వాళ్లే ఎక్కువగా వున్నారు. ఈవిధమైన భాషను ఇక్కడ ఉపయోగించి సింపుల్‌గా వుందంటే ఏమైనా అర్థం వుందా? అధ్యక్షా, మీరు కూడా కొంచెం ఆలోచించండి. విమానం పైన ఎగురుతుంటే ఎవరో పక్షిలే అన్నారట, ఇంత కఠిన మైన భాషను పెట్టి, విమానాన్ని సింపుల్‌గా పక్షి మాదిరిగా వుందని చెప్పినట్లు అంటే ఎలా? ఇన్ఫర్మేషన్ కోసం నేనే నానా అవస్థలు పడితేగాని కంప్యూటర్‌లో వున్న సైట్‌ను ఓపెన్ చేయడానికి వీలు కాలేదు. అటువంటపుడు సామాన్య ప్రజానీకానికి ఈ పరిపాలనా సౌలభ్యం అందుతుందంటే ఎలా నమ్మమంటారు. ఈవిధానమేమిటో చెబితే బాగుంటుంది. ఇందులో ఎంతో కాంప్లెక్సిటీ వుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి , ఐటి డిపార్టుమెంటుకు సంబంధించి సమాచారం కోసం ఏదో పిల్లలను పట్టుకుని ప్రయత్నం చేస్తే నాకు వచ్చింది ఇది(తన చేతిలో వున్న కాపీని చూపిస్తూ). ఇందులో ఏమీ లేదు, స్మార్ట్ గవర్నమెంటు అని మాత్రమే వుంది. ఏదైనా సమాచారం సామాన్య ప్రజలకు అర్థం అయ్యేలా, కాంప్లెక్సిటీ లేకుండా

వుండాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సమస్యలున్నాయి, ఈ సమస్యలన్నింటినీ 'e' Governance పరిష్కారం చేస్తుందా? రాష్ట్రంలో పావర్టీతోబాటు ఎన్నో సమస్యలున్నాయి. ఇంతకు ముందు మిత్రులు మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ పరిష్కారం కాలేదని ప్రస్తావించారు. ఈ సమస్యలన్నింటినీ 'e' Governance పరిష్కారం చేస్తుందా? అన్నది బేసిక్ క్వశ్చన్ . ఎవరెవరో ఇచ్చిన సర్టిఫికేట్సు గురించి చెప్పారు గాని వీటికి మంత్రిగారు సమాధానంలో చెప్పలేదు. మెషిన్స్ ఎప్పుడూ కూడా మనకు సొల్యూషన్ కాదు.

'M' అంటే Moral - అన్నారు, acceptable standards of behaviour అంటే ఏమిటో అర్థం కావడం లేదు. ఇ సేవా కేంద్రాలు బ్రహ్మాండంగా పని చేస్తున్నాయని మంత్రిగారు చెప్పారు. అన్ని రకాల సేవలు ఒకే చోట లభ్యమవుతున్నాయని, క్యూలో నిలబడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఇ సేవా కేంద్రాల వద్ద కూడా ఎక్కువ సేపు క్యూలో నుంచోవలసి వస్తోంది. ఇంతకు ముందు కరెంటు బిల్లు కట్టడానికి ఎటువంటి ఫీజు చెల్లించే అవసరం లేదు. టెలిఫోను బిల్లు విషయంలో కూడా అంతే. కరెంటు బిల్లులను కలెక్ట్ చేయడానికి ఇఆర్ఓ కేంద్రాలున్నాయి . కాని ఇ సేవా కేంద్రాలలో ఒక్కొక్క కరెంటు బిల్లుకు ఐదు రూపాయలు కట్ చేస్తున్నారు. ఎందుకు ఆవిధంగా కట్ చేస్తున్నారు? ఆంధ్రప్రదేశ్‌లో వుండే కోటి మంది విద్యుత్ వినియోగదారులు ఇ సేవా కేంద్రాలకు వెళుతుండడం వల్ల ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు రావలసిన దాదాపు రూ. 90 కోట్లు ఇ సేవా కేంద్రాలకే వెళుతోంది. ఇ సేవా కేంద్రాల చుట్టుప్రక్కన ఒక కిలోమీటరు దూరంలో వున్న ఇఆర్ఓ ఆఫీసులను మూసేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇస్తూ లెటర్ పంపించారు. అది వాస్తవమా? కాదా? ఇదేనా acceptable standards of behaviour అంటే ? ఈవిధంగా ఇ సేవా కేంద్రాల ద్వారా డబ్బును దుర్వినియోగం చేస్తూ కూర్చున్నారు, దీనికి సమాధానం చెప్పండి.

'A' అంటే Accountable – జవాబుదారీతనమని అన్నారు. ఈ దినం ప్రభుత్వం రూ. 22 వేల కోట్లను ప్రజల దగ్గర నుంచి పన్నుల రూపేణా వసూలు చేస్తున్నారు. కనీసం దానికి సంబంధించి జవాబుదారీతనం ఏమైనా వుందా అంటే దానికి సమాధానం లేదు. జవాబుదారీతనం వుండాలని ఇక్కడ చెప్పారు, ఎన్నికలలో చెప్పారు, ప్రతిచోటా ఈ విధంగా చెప్పారు. అధ్యక్షా, ఒక ప్రైవేటు మెంబర్‌గా నేను Right to information Bill ను introduce చేసి కూడా సుమారు రెండు సంవత్సరాలైంది. అవినీతిని నిర్మూలించాలని, జవాబుదారీతనం వుండాలని ఆ బిల్లు ప్రవేశపెడితే దాన్ని ప్రభుత్వం ఇంతవరకూ లా డిపార్టుమెంటులో మూలన వేసి దుమ్ము దులుపుకుంటూ కూర్చుంది. ఇదేనా స్మార్ట్ గవర్నమెంట్ అంటే? గవర్నమెంటే బిల్లు తీసుకొస్తుందన్నారు కాని తీసుకరావడం లేదు. ఇదేనా స్మార్ట్ గవర్నమెంటు లక్ష్యం?

'R' అంటే Responding readily with enthusiasm అన్నారు. ఇంతకు ముందు మాట్లాడుతూ, ఓల్డేజీ పెన్షన్స్ ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వాన్ని సూటిగా ఒక్కటే అడుగుతున్నాను. ఓల్డేజీ పెన్షన్స్ గురించి గొప్పగా చెబుతున్నారు, శాంక్షన్ అయిన వాళ్లకు ఆరు మాసాలకు ఒకసారి ఇస్తున్నారు. జన్మభూమి కార్యక్రమంలో ముసలి వాళ్లను మూడు గంటల పాటు ఎండలో నిలబెట్టి ఇస్తున్నారు ,సర్వసాధారణంగా ఇవ్వాల్సింది పోయి. We are responding readily with enthusiasm అన్నారు. ఓల్డేజీ పెన్షన్స్‌కు సంబంధించి మీకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి, ఇంకా ఎన్ని పరిష్కారం కాకుండా పెండింగులో వున్నాయి ? మీది ఇ గవర్నెన్స్ కదా , ఒక్క నిముషంలో చెప్పండి.

అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, FAST CARDS జారీ చేస్తున్నామని చెప్పారు. నాదగ్గర ఇన్వెస్టిగేటివ్ ఏజన్సీ ఏమీ లేదు గాని, నా దృష్టికి వచ్చిన ఒక విషయాన్ని చెబుతాను. ఎపి9ఎఇ 1122 ఇండికా కారు ఓనర్ డి.కె. మణి లైఫ్ ట్యాక్స్ పే చేశారు, రిజిస్ట్రేషన్ ఫీజు కూడా పే చేశారు. లైఫ్ ట్యాక్స్ పే చేసిన తర్వాత కార్డు వచ్చింది. తర్వాత ఆ కార్డు తీసుకుని పోతే అసలు ఫీజే కట్టలేదని అన్నారు. Is it a SMART Government? Is it reflecting 'R' in your Government?

'T' అంటే Transperancy అన్నారు. నేను ఎక్కువ దూరం పోవడం లేదు. మీరు ఎపి గవర్నమెంటుకు, ఎపిఐటి కు సైట్స్‌ను ఓపెన్ చేశారు. ఈ సైట్లతో సెక్రటేరియట్‌లో ఇ గవర్నెన్స్ స్టార్ట్ చేశారు, పేపర్‌లెస్ గవర్నెన్స్‌ను స్టార్ట్ చేశారు. దానికి సంబంధించి ఏమి ఎంఓయు రీచ్ అయ్యారు? ఎంత డబ్బు ఖర్చు అవుతోంది? ఎంత ఇవ్వవలసి వస్తోంది? ట్రెయినింగుకు ఎంత అవుతోంది? ట్రెయినింగుకు బయటకు పోతే రూ. 1500 లకు ఇస్తారు, కాని ఇక్కడ ట్రెయినింగ్ ఇచ్చే ఉద్యోగస్తులకు మాత్రం రూ. 4వేలు ఇస్తున్నారు. ఇంకా పి.సి. లు, సరుకు సామగ్రి వుంటుంది. మనమే మన శాసనసభలో సబ్సిడీతో పి.సి.లను రూ. 70వేలకు కొన్నాం . అదే బయట రూ. 30 లేక 40 వేలకు దొరుకుతోంది అదే సామగ్రి. ఒకొక్క పి.సి. కు ఎంత పే చేయాలని మీరు అగ్రిమెంట్లు రీచ్ అయ్యారో వాటి డీటెయిల్స్ అన్నీ ఇక్కడ పెడితే స్మార్ట్ గవర్నమెంట్ ను అంగీకరించవచ్చు. ఎపిఐటి గురించి, ట్రాన్స్‌పరెన్సీ గురించి ఏమైనా సమాచారం శాసనసభ్యులకు గాని ప్రజలకుగాని తెలిస్తే చెప్పమనండి. ఇటువంటివి ఏమీ లేకుండా కంప్యూటర్స్‌ను వాడుకుంటున్నామంటే ఎలా? టెక్నాలజీని వాడుకోవడం లో ఏమీ ఇబ్బంది లేదు. కాని అదే గొప్ప గవర్నెన్స్ అంటే అర్థం ఏమిటో తెలియడం లేదు. నాక్కొక్కమారు ఏమనిపిస్తుందంటే, కంప్యూటర్స్‌ను ఎ.పి. గవర్నమెంటే కనిపెట్టినట్లు వీళ్లు చెబుతారేమోనని.

మ. 1.10

మనం టెక్నాలజీని వాడుకొంటున్నాం, టైప్ రైటర్ వచ్చింది, వాడుకొన్నాం . ఇప్పుడు వేరే టెక్నాలజీ వచ్చింది. Could we think of this technology in 1960 or 1970 or 1980? ఇప్పుడున్న టెక్నాలజీని వాడుకొంటున్నాం, టెక్నాలజీని వాడుకోండి, కాని అదే గవర్నెన్స్ అంటే ఎట్లా? మీకు ఇ-గవర్నెన్స్‌కు గ్రాంట్ ఇస్తున్నారు, డి.ఎఫ్.ఐ.డి. నో, ఏదో ఇస్తున్నట్టు ఉంది. ఆ బ్రిటన్‌లో ఇది ఉందా అని అడుగుతున్నాను. మీ టెక్నాలజీకి ఆరాధ్యదైవం అనేది అమెరికాలో ఉంది. నేను ఓపెన్ చేసి చుసాను, స్మార్ట్ గవర్నెన్స్ త్రూఔట్ ది వరల్డ్ అనేది ఓపెన్ చేసి చూస్తే అందులో 30 పేజీలు ఉంది అందులో. కొట్టి చూస్తే మెదడు కంపాయమానం పుట్టేట్టు వుంది కాని సామాన్య ప్రజానీకానికి దొరికే సమాచారం మాత్రం అందులో కనపడలేదు. ఈరోజు జవాబుదారీతనం ఎక్కడ వుంటుంది? మీరు అన్నీ ఆన్-లైన్‌లో పెడతామంటున్నారు. కనీసం ఇప్పటికైనా మీరు సెక్రెటేరియట్‌లో ఇ-గవర్నెన్స్‌ను స్టార్ట్ చేయడానికి ఎవరితోనైనా అండర్‌స్టాండ్‌కు రీచ్ అయ్యారా? ఎగ్రిమెంట్ కుదుర్చుకొన్నారా? ఎంత ఖర్చు అయింది, ఒక పీస్ రేట్ ఎంత? ట్రయినింగ్ ఖర్చు ఎంత? ఈ డిటెయిల్ట్ అన్నీ సభలో సమర్పిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, గుడ్ గవర్నెన్స్‌పై ఇటీవల కాంగ్రెస్ పార్టీ కూడా రెండు మీటింగ్స్ పెట్టింది. ఒకటి గౌహతిలో, మరొకటి మౌంట్ అబూలో – రెండు మీటింగ్స్ పెట్టి అందరు చీఫ్ మినిస్టర్స్ సుపరిపాలన ఇవ్వాలి, ఆవిధంగా ముందుకు పోతున్నాం అని వారు మాట్లాడారు. అవి చూసిన తరువాత నేను అనుకొన్నాను, కాంగ్రెస్ పార్టీవారు కూడా రియలైజ్ అయ్యారేమో పాజిటివ్‌గా పోతున్నారనుకొన్నాను. కాని ఇక్కడ ఇ-గవర్నెన్స్ కాదు, సుపరిపాలన కాదు కాని ఏది మాట్లాడినా బురద చల్లే కార్యక్రమమే తప్ప ఇంకేమీ కనిపించడంలేదు. అధ్యక్షా, ప్రపంచం మొత్తం కనపడుతున్నది కాని ఇక్కడ ఇద్దరు, ముగ్గురు మేధావులు, మహా మేధావులు ఎవరైతే ఉన్నారో వారికి ఏవిధంగా చెప్పాలో నాకు అర్థం కావడంలేదు. వారికి ఏ భాషలో చెప్పాలో ఏమో. ఈరోజున ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌లో పాజిటివ్‌గా పోతున్నారు, కొన్ని డెవలప్‌మెంట్స్ జరుగుతున్నాయని ప్రపంచ దేశాలనుంచి హైదరాబాదుకు ఎంతో మంది వస్తున్నారు తప్ప వారికి మనం లెసన్స్ నేర్పించే పరిస్థితిలో లేము. మేము స్మార్ట్ గవర్నెన్స్ అని మాట్లాడుతున్నప్పుడు అన్నీ చేసివేసాం, బ్రహ్మాండంగా జరిగిపోయింది అని కాదు. ఆ మూమెంట్‌లో, ఆ పద్ధతిలో, ఆ ప్రాసెస్‌లో ముందుకు పోతున్నాం, అందుకు మీ సజెషన్స్ ఏమైనా ఇస్తే అది కూడా తీసుకొంటాం. ఇప్పుడు సౌత్ ఆఫ్రికానుంచి ఒక చీఫ్ మినిస్టర్ వస్తే నేను ఆయనతో మాట్లాడి, తొందరగా పంపించి మనవాళ్లు ఏమైనా మంచి సజెషన్స్ ఇస్తారేమోనని వెయిట్ చేస్తూ లోపలికి వచ్చాను. కాని మైసూరారెడ్డిగారు ఎంత వెకిలి చేస్తున్నారంటే దానిగురించి చులకనగా మాట్లాడడం తప్ప రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేవిధంగా పాజిటివ్‌గా నాలుగు సజెషన్స్ ఇచ్చే పరిస్థితి కనపడడంలేదు. 10

సంవత్సరాల క్రితం టెక్నాలజీ లేదు, ఈరోజు టెక్నాజీ వచ్చింది. ఈనాడు ప్రపంచంలో ఎవరు టెక్నాలజీని ఉపయోగించుకొంటారో వారు ముందుకుపోయే పరిస్థితి ఉంది. అందువల్ల మంచి గవర్నెన్స్‌ను అందించే ప్రయత్నంలో భాగంగా మనం అనేక కార్యక్రమాలను ప్రారంభించాం . అనేక ఇ-సేవా సెంటర్స్‌ను ఏర్పాటుచేసాం . అనేక చోట్ల ఇ-సేవా సెంటర్స్‌ను పెడితే పోయిన నెలలో 6,43,440 ట్రాన్జాక్షన్స్ జరిగాయి. ఆఫీసుకు ఎవరూ పోయే పని లేదు. నేరుగా ఇ-సేవా సెంటర్స్‌కు పోతే 31 సర్వీసెస్ అవలబుల్‌గా ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ బిల్స్‌గాని, వాటర్ బిల్స్‌గాని, బి.ఎస్.ఎన్.ఎల్. బిల్స్‌గాని, టాటా టెలి సర్వీసెస్ బిల్స్‌గాని , ప్రాపర్టీ టాక్స్‌గాని, సిఎస్‌టి రిటర్న్స్‌గాని, ఎ-2 రిటర్న్స్, ఎపిజిఎస్‌టి రిటర్న్స్‌గాని,బర్త్ రిజిస్ట్రేషన్స్‌గాని, డెత్స్ రిజిస్ట్రేషన్స్‌గాని , ఎపిఎస్ఆర్‌టిసి టికెట్స్‌గాని – ఈవిధంగా మొత్తం 31 సర్వీసెస్‌ను అక్కడ పెట్టాం . బిగినింగ్‌లో చాలా మందికి మీ మాదిరిగానే అనుమానం ఉండింది, ఇక్కడ డబ్బు కడితే ఎటుపోతుందో అని ఆలోచించారు. కాని ఈరోజు చాలా పాపులర్ అయింది, అందరూ నమ్ముతున్నారు. ఈరోజున దేశంలో అందరూ కూడా పాజిటివ్‌గానే ఆలోచిస్తున్నారు, ఆప్టిమిస్టిక్‌గా ఉంటున్నారు, కాని మీరు ఆ వ్యూకు రావడంలేదని ప్రతి ఒక్కరికీ అనుమానం . మేము ఏం మాట్లాడినా దాని గురించి చులకనగా మాట్లాడడం తప్ప, ప్రపంచం ఏవిధంగా పోతోందో చూసి నేర్చుకుందామనే ఆలోచన మాత్రం కనిపడడంలేదు. ఈరోజు భారత దేశంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా మొదలుకొని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు, కంప్యూటర్స్‌ను ఉపయోగించుకోవాలనీ, ఇ-గవర్నెన్స్ ఉండాలనీ అంటున్నారు. భారత దేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తం మీద మాట్లాడుతున్నారు. ప్రపంచం మొత్తం మీద ఆరెకిల్ అనేది వన్ ఆఫ్ ది బెస్ట్ కంపెనీ, 10, 11 ప్రాజెక్ట్స్‌ను తయారుచేసి భారతదేశం మొత్తం మీద షో కేస్‌లో చూస్తే "e-seva shows the way for e-govenance in India" అని మొత్తం ప్రపంచంలోనే వారి డాక్యుమెంటేషన్ చేసి – "The world global infrastructure for global economy" ఆరెకిల్ కంపెనీ తయారుచేసిన దానిలో ఇ-సేవను వాళ్లు డెమోన్‌స్ట్రేట్ చేస్తూ బెస్ట్ ఇన్ ది వరల్డ్ షోకేస్ తయారుచేసారు. అంతేకాకుండా ఇంకో ప్రక్క బెస్ట్ ఇ-గవర్నెన్స్ ఇన్ ది స్టేట్ క్రింద కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా – ఇది న్యూట్రల్ బాడీ – ఆ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు బెస్ట్ ఇ-గవర్నెన్స్ ఇన్ ది స్టేట్ క్రింద ఆంధ్రప్రదేశ్‌ను సెలక్ట్ చేసారు. ఒక ప్యానల్‌ను పెట్టి, జడ్జెస్‌ను పెట్టి మన ప్రాజెక్ట్స్‌నన్నింటినీ ఎనలైజ్ చేసి వారి ద్వారా some oher States such as Maharastra, Gujarat, Delhi also made similar presentations as per the procedure. The judges were free to call for more details or visit any State capital if they feel it necessary. However, the judges have unanimously opined that after seeing these presentations it is not necessary to carry on further evolutions. మేము ఎక్కడా చూడవలసిన పని లేదు, ఆంధ్రప్రదేశ్ ఈజ్ ది బెస్ట్ అని వారు ఒక గంటలో, రెండు గంటలలో చెప్పగలిగితే మీరు 24 గంటలు చూసినా దానికి ఏవిధంగా చిల్లులు పెటాలి , ఏవిధంగా బురద చలాలి, ఏ విధంగా పర్సనల్‌గా అటాక్ చేయాలనేది తప్ప ఇంకొకటి కనపడడం లేదు. అదే మాదిరిగా Ministry of Personal, Public Grievances and Pension, Department of Administrative Reforms and Public Grievances, Government of India వారు బెస్ట్ వెబ్‌సైట్ క్రింద ఎ.పి. డాట్‌కామ్‌కు ఎవార్డ్ ఇచ్చారు. ఇ-గవర్నెన్స్‌కు సంబంధించి ఆరవ నేషనల్ కాన్ఫరెన్స్ చండీఘర్‌లో జరిగితే National Golden Icon Award for best web site –ఈ ఎవార్డ్‌ను ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈనాడు ఇంటర్నేషనల్ లెవల్లో 'ఇంటెక్' చాలా మంచి కంపెనీ . ఈనాడు ప్రపంచంలో బెస్ట్ కంపెనీలు మైక్రోసాఫ్ట్, ఆరెకిల్ మరియు ఇంటెల్ కంపెనీలు– These are the best companies. "It is an honour and privilege to inform you that Great Barrot, C.E.O. of Intel has nominated Government of Andhra Pradesh, India's e-seva for including the search for new heroes." మళ్లీ మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ఇవన్నీ నాకు తెలియవు, నాకు తెలిసిన భాష వేరే ఉంది అంటే నేను చెప్పలేను. కాని వారు నమ్మగలిగితే బెటర్. ప్రపంచంలో ఈవిధంగా రెకమండ్ చేసే పరిస్థితికి వచ్చారు. అదే మాదిరిగా National Geography is the best magazine. ప్రపంచంలో ఇది మంచి మాగజైన్. అది కూడా నాకు తెలియదు అంటే నేను చెప్పలేను కాని.......

డా. ఎం .వి. మైసూరారెడ్డి ః మొత్తం తెలుసుకదా ఎట్లా వ్రాయించుకోవాలో......

(నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ప్రపంచంలో వుండే వారినందరినీ మేనేజ్ చేయగలుగుతాం, ప్రపంచంలోని కంట్రీస్‌ను మేనేజ్ చేయగలుగుతాం, బెస్ట్ మ్యాగజైన్స్‌ను మేనేజ్ చేయగలుగుతాం కాని మిమ్మల్నీ, రాజశేఖర్‌రెడ్డిగారిని మాత్రం ఈ దేశంలో, ప్రపంచంలో ఎవరూ మేనేజ్ చేయలేరు. మీకు కడప జిల్లాలో వుండే మైండ్ సెట్ పూర్తిగా వచ్చింది తప్ప ఇంకొకటి కాదు. అదేవిధంగా మీ పార్టీలోని వారిని కూడా కన్విన్స్ చేయగలుగుతాం, కాని కడప ప్రభావం వల్ల మీ మైండ్ సెట్ ప్రపంచంలో ఎక్కడా మారే పరిస్థితి లేదు. కడపలో వున్న మా వాళ్లు కూడా ఉన్నారు. అయితే వాళ్లు కడపలో వుండి కూడా పాజిటివ్‌గానే ఆలోచిస్తున్నారు. అయితే ఎందుకోగాని మీరు మాత్రం నెగెటివ్ మైండ్ సెట్ తోనే ఆలోచిస్తున్నారు. దానికి సమాధానం నాకు తెలియదు, మీరే చెప్పాలి. ఇక నేను చెప్పిన మాగజైన్ ఒన్ ఆఫ్ ది బెస్ట్ మాగజైన్స్. ఇండియాలో హైదరాబాదు నెక్స్ట్ సిలికాన్ వ్యాలీ. ప్రపంచంలోని అన్ని సిటీస్‌ను ఎనలైజ్ చేసిన తరువాత – 5 సిటీస్‌ను ఎనలైజ్ చేసిన తరువాత హైదరాబాద్, ఇండియా, నెక్స్ట్ సిలికాన్ వ్యాలీ అని చాలా స్పష్టంగా వ్రాయడం జరిగింది.

మ.1.20

చాలా స్పష్టంగా వ్రాశారు . "Hyderabad these days is on the sunny side of the street. Till 1948 it was the capital of India's richest princely State, a feudal city of gardens, famed for pearls and palaces and governed with tolerance and culture by dynasty of Muslim rulers called Nizam. Today it is poised to become the Hitech capital of the sub-continent. సబ్ కాంటినెంటులో హైటెక్ కాపిటల్ కాబోతున్నది . మీకు కనపడదు . కాని, ఇండియాలో.....They are saying that it will become Hitech capital of the sub-continent. కనీసం హైదరాబాదులో వున్నందుకు గర్వపడకుండా విమర్శించే పరిస్థితికి వచ్చారు . ఒవైసి గారు – మీరు కూడా చెప్పాలి . మీరు చెప్పుతారనే నమ్మకం లేదు . మీరు కూడా నమ్మే పరిస్థితి లేదు . ప్రపంచం మొత్తం నమ్ముతారు . ఒవైసిగారు, తెలుసుకోవాలి . గల్ఫు కంట్రీస్ నుంచి ఫ్లైట్సు వస్తున్నాయి . అన్ని ఫుల్ అవుతున్నాయి . 7 డేస్ వస్తున్నది . ప్రపంచం మొత్తం హైదరాబాదుకు వస్తున్నారు . కాని ఇక్కడ వుండె 5 –6 మంది ఈ శాసనసభ నుంచి బయటకు చూసే పరిస్థితి లేదు . అది ఆలోచించకుండా ప్రపంచం ఏవిధంగా మూవ్ అవుతున్నది చూసే పరిస్థితి లేదు . "Not only it is remarkable that all this happened, but it has happened so fast. Chief Minister Naidu is universally given the credit for this dazzling cliff into the future by having clear ideas." మీరు ఎన్ని మాట్లాడినా, మీకు అర్థం కాకపోయినా, తెలుగుదేశం పార్టీ కి ఒక క్లియర్ విజన్ వుంది . ఈరోజు చెప్పలేదు – పోయిన ఎన్నికల కంటె ముందు చెప్పాము . గుడ్ గవర్నన్సు ఇస్తాము – సుపరిపాలన ఇస్తామని చెప్పాము . All 'isms' are over now. Capitalism, socialism, communism--all other 'isms' are over. Nomula Narsimhaiah's 'ism' is also over. There is no more communism. Those days are over.

(అంతరాయం )

అవన్నీ ఈరోజు లేవు . ప్రపంచంలో వుండె కమ్యూనిస్టులందరు మారారు . కాని నోముల నర్సయ్య గారు మారలేదు . మారాలి . చైనా గురించి కూడా చెప్పారు . మన వారిని చూసి కాంగ్రెసు పార్టీ కూడా ఆలోచించారు . ఈరోజు అన్ని ఇజమ్స్ అయిపోయాయి . సుపరిపాలన గురించి కాంగ్రెసు పార్టీ మాట్లాడుతుంటె, మేము అనుకున్నాం , అక్కడ వుండె నాయకులు కూడా మాట్లాడారు . ఇవాళ దేశం కూడా మారుతున్నది అనుకుంటె, మళ్లి వెనక్కు వస్తున్నారు . ఒకటి గుర్తు పెట్టుకోవాలి . ప్రపంచం మొత్తం మారుతున్నది . మనం కూడా మారాలి . ఆ విధంగా చేయాలంటె, టెక్నాలజికల్ పాలసి, పరిపాలన సింప్లిఫై చేయడం చాలా అవసరం . రాష్ట్రప్రభుత్వం అనేక ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నది . అన్నికూడా

పర్‌ఫెక్టుగా చేశామని అనడం లేదు . వందల – వేల సార్లు చెప్పినా మీరు ఒక్క పర్సెంటు కూడా మారలేదు . ఎన్నో సంవత్సరాలుగా వుండె అలవాట్లు వారికి వున్నవి మారవు . అడ్మినిస్ట్రేషన్‌లో మార్పు తేవాలి . మార్పు తీసుకురావడం చాలా కష్టం అని తెలుసు – మార్పు తీసుకురాకపోతే మనం అనుకున్న పరిపాలన సాధించలేము . ఆడైరెక్షన్‌లో ముందుకు పోతున్నాము . ఈరోజు స్మార్టు గవర్నమెంటు క్రింద అన్ని కంప్యూటరైజ్ చేయాలనే కార్యక్రమానికి పోతున్నాము . నాకు ఏమి ఆబ్జెక్షన్ లేదు . డీటేల్సు ఇస్తూన్నాము. స్మార్టు గవర్నమెంటు ప్రాజెక్టు ను 14 డిపార్టుమెంట్లలో పెట్టాము . ఇంకా ఎంటర్ చేయాల్సిన అవసరం వుంది . ఇ . సేవా సెంటర్సులో ఇంటి దగ్గర కూర్చుని పొందవచ్చు . ఇప్పటికిప్పుడే, ఈ నిముషంలో ఎన్ని ట్రాన్‌సాక్షన్స్ జరిగాయి, ఏ డిపార్టుమెంటు ఏమిటి అని చూస్తున్నాము . రేపు రాబోయె రోజుల్లో స్మార్టు గవర్నెన్సులో ఏ ఫైల్సు ఎన్ని వున్నాయి? ఈరోజు ఎన్ని వచ్చాయి? ఎన్ని డిస్‌పోజ్ చేశారు, ఏ విధంగా డిస్‌పోజ్ చేశారు? ఎవరిని అడుగకుండా తెలుసుకోవచ్చు . రెవ్యూ చేసుకునే పరిస్థితి వుంది . రెండున్నర సంవత్సరాలు దీనికి కష్టపడ్డాము – ప్రాజెక్టు అయింది . సెక్రటెరియట్‌లో ఇంప్లిమెంటు చేస్తున్నాము . ట్రయినింగు తీసుకుంటున్నాము . అధికారులకుట్రయినింగు ఇచ్చాము . అందరిని ముందుకు తీసుకుపోతున్నాము . బిగినింగులో కష్టాలు ఉంటాయి . ఇ . సేవా కేంద్రాలలో వారు కట్టిన డబ్బులు ఆ డిపార్టుమెంటుకు పోదు కాబట్టి, కట్టలేని పరిస్థితి వుండేది . ఎన్నో మీటింగ్సు పెట్టాము . అవేర్‌నెస్ తీసుకొచ్చాము – పాప్యులారిటి వచ్చింది . ఒకటి ఆలోచించాలి . ఎపి ఆన్‌లైన్ ద్వారా ఒఎల్‌టి ప్రాజెక్టు ద్వారా రూరల్ టైమ్ డేటా అప్‌టుడేట్ చేస్తే ఆటొమెటిక్‌గా ఇంటర్‌నెట్‌కు వెళ్లాలి . బ్యాంకులకు పోయి పొందె సర్వీసులను ఇవ్వాలని, ఇంటర్‌నెట్ ద్వారా ఇవ్వాలని, ఇ . సేవా సెంటర్సు ద్వారా ఇవ్వాలని అనుకుంటున్నాము . మార్చి లోపల 110 మునిసిపాలిటిలలో ఈ కార్యక్రమాలు స్టార్టు చేశాము . 32 సర్వీసులను ఇస్తున్నాము . సింగపూర్ 1600 సర్వీసులను ఇస్తున్నది . దానితో కంపేర్ చేయలేము . అది ఒక సిటి స్టేట్ . వారు ఆ విధంగా చేయగలుగుతారు . మనం చేసుకోలేము . మనం కూడా పోవచ్చు అనుకుంటున్నాము . ఆ సౌకర్యం విశాఖపట్నంలో పెట్టాము – బ్రహ్మాండంగా చేయగలిగారు . అనేక కార్యక్రమాలు చేస్తున్నాము . ప్రతి రోజు ఒకరి మీద ఒకరు బురుద చల్లితే అపహాస్యం అవుతాము . ప్రజల్లో చులకన భావం వస్తుంది . అసహించుకునే పరిస్థితి వస్తుంది . దయచేసి, హుందాతనంగా పోదాము . స్పష్టం చేయండి? పాయింటు అవుట్ చేయండి? మేము కూడా రెక్టిఫై చేసుకుంటాము . ఆ విధంగా ముందుకు పోదాము . చాలా డీటేల్సు ఉన్నాయి . సమయం తక్కువగా వుంది . మళ్లీ డిస్కషన్‌కు పెట్టండి, డిబేటు చేస్తాము . ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో అవేర్‌నెస్ తెస్తే తప్ప వారు కూడా ఉపయోగించుకోలేరని తెలియచేస్తూ వున్నాను . తప్పు వుంటె మీరు కూడా చెప్పండి? ట్రాన్సపరెంటు, ఎకౌంటెబిలిటిగా, స్పీడినెస్‌గా పోతున్నాము . ఆ విధంగా ముందుకు పోతామని మరొక్కసారి కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను .

డా . ఎం . వి . మైసూరారెడ్డి – నేను ఒకే ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను . నేను టెక్నాలజి గురించి తప్పు పట్టడం లేదు . నేను అడిగింది ఏమిటంటె, టెక్నాలజి ఇంప్లిమెంటేషన్‌లో ట్రాన్స్‌పరెన్సి లేదు అనే విషయం పాయింటు అవుట్ చేశాను . ఎలక్ట్రిసిటి బిల్సు పే చేయడానికి, వారు రు . 5 కమిషన్‌గా ఇస్తున్న మాట వాస్తవమా? ఆ మాదిరిగా చేస్తే ఎలక్ట్రిసిటి బోర్డుకు నష్టం వస్తుంది . రెండవది – ఇఆర్‌వొ కేంద్రంలో ఉచితంగా కట్టించుకుంటారు . వాటిని మూసి వుంచారు . ఇ . సేవ బాగానే వుంది . టెక్నాలజిని తప్పు పట్టడం లేదు . ఒరాకిల్ ఇంటెల్, బిల్‌గేట్స్ చెప్పవచ్చు – తప్పు అనడం లేదు . నా మైండు సెట్ పాజిటివ్‌గానే వుంది . ఇంటర్‌నేషనల్ హై టెక్ లెవెల్ మీకు వుండవచ్చు . దీనికి సమాధానం చెప్పాలి .

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడుః– మైసూరారెడ్డిగారు, Every department is having its own Counter. E.R.O. counter etc. are there. రకరకాలుగా వున్నాయి . ఈరోజు ఏమి ఆలోచించామంటె, ప్రతి డిపార్టుమెంటుకు వెళ్లి కట్టడం అంటె ఇబ్బంధిగా వుందని, ఫేజ్డ్ మేనిరులో చేస్తున్నాము . గ్రామాలలో గవర్నమెంటు ఆఫీసర్సు డేటా పెట్టి

చేయాలి . సర్వర్ ద్వారా అప్‌టుడేట్ చేస్తే ఇ . సేవా కేంద్రాలకు పోవడం, వారి కోసం బ్యాంకులు ఉన్నాయి . మెడికల్ కాలేజెస్ వున్నాయి . ఆల్ లైను పెట్టుకోవచ్చు . అది స్టార్టు అయింది .
ము. 1.30

ఆ విధంగా ఆలోచించి అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ....

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః నేను అడిగింది రు. 5 బిల్లుకు ఇస్తున్నారా అని.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః వినండి చెబుతాను. క్లారిఫై చేస్తాను. ఏదయితే గవర్నమెంట్‌లో డబ్బు పెట్టుకుని చేస్తున్నామో ఓవరాల్‌గా లెక్క వేస్తే ఇంకా ఎక్కువ కాస్ట్ అవుతుంది. శాలరీస్, మిగతావన్నీ చాలా అవుతుంది.ఈ విధానం పాప్యులరైజ్ చెయ్యడానికి ఇప్పుడు గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్‌కు పే చేస్తుంది. ఓవర్ ఎ పీరియెడ్ ఆఫ్ టైం, స్టాఫ్‌ను తగ్గిస్తాము. దాని వల్ల ఆటోమేటిక్‌గా కాస్ట్ తగ్గుతుంది. ఎఫెక్టివ్ సర్వీసెస్ వస్తాయి. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. 30,40 సర్వీసులు ఒక్కరికి ఇవ్వడం కంటే, ఒక్కక్కరూ ఒక్కొక్క సర్వీస్ ఇస్తే, ఎంత కాస్ట్ అవుతుంది అనేది ఆలోచించాలి.అందుకే చెబుతున్నాను. మాన్యువల్‌గా చేసే ప్రస్తుతం ఉన్న కౌంటర్స్‌ను మాత్రం క్లోజ్ చెయ్యాలని చెప్పాము. క్రమేణా ఒక పద్ధతి ప్రకారం పోతున్నాము. ఆ విధంగా పోయి, అన్ని సర్వీసులను ఒకే ఇ–సేవా ద్వారా ఇవ్వాలని, డబ్బు ఉన్న వారు బ్యాంక్ ద్వారా పోవాలని, ఇంకా డబ్బు ఉన్న ఆన్‌లైన్ ద్వారా ఇంటర్‌నెట్ ఉంటే పోవాలని ఆలోచిస్తున్నాము. దీని వల్ల చాలా బెనిఫిట్స్ ఉంటాయి. కరప్షన్ కూడా పోతుంది. స్పీడ్‌నెస్ ఉంటుంది. ఎక్కడికక్కడ ట్రాన్సాక్షన్స్ జరిగే అవకాశం ఉంటుంది. ఎకౌంటబిలిటీ ఉంటుంది. ఒక ప్రశ్న అడిగారు. పెన్షన్స్ ఎన్ని ఇచ్చారన్నారు. ''జన్మభూమి'' ఆన్‌లైన్‌లో పెడుతున్నాము. అందులో చూస్తే ఎప్పటికప్పుడు సమాచారం ఉంటుంది. ఏం జరుగుతోందనే మొత్తం సమాచారం ఉంటుంది. అప్లికేషన్స్ రిసీవ్డ్ 1,80,692 అయితే అంగీకరించినవి 76,850, రిజెక్ట్ చేసినవి 47,067 కాగా పెండింగ్ 57,045. ఈ రోజు ఇవన్నీ చూస్తే, ఇప్పుడు అన్నీ అడిగారు. ఇంటర్‌నెట్‌లో ఇప్పుడే అడిగాము. ఆన్‌లైన్ పెట్టుకుంటే పుస్తకాలు, ఫైల్స్ వెదకడం కాకుండా తెలుసుకోవచ్చు. 200 డిపార్ట్‌మెం ట్స్‌ను వెబ్‌సైట్‌లో పెట్టాము. ఎ.పి పోర్టల్‌లో పెట్టమని అంటున్నాము. మొత్తం అన్నీ చేశామనడం లేదు. ఇంకా ఇంప్రూవ్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఇంప్రూవ్ చేస్తే, చాలా క్లారిటీ వస్తుంది. ఎవరూ తప్పులు చెప్పడానికి ఉండదు. ఎవరూ ఎవరినీ మిస్‌లీడ్ చెయ్యలేరు.

అధ్యక్షా, ఒక్క విషయం. నేను 5 నిమిషాలు మాత్రం ఉండగలను యు.కె ఫైనాన్స్ మినిస్టర్ వచ్చారు. వారికి గం. 1.30కి లంచ్ ఇవ్వాలనుకున్నాము. మీ పర్మిషన్‌తో వెడతాను.అపార్థం చేసుకోకుండా ఉండాలని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి(పెద్దపల్లి)ః అధ్యక్షా, ప్రజలకు సేవలు అందివ్వడానికి కార్యక్రమాలను తీసుకుని సేవ చెయ్యడం కోసం ముందుకు పోతున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఆన్‌లైన్ సర్వీసెస్ కానీ, ఇ–సేవ కానీ, కంప్యూటరైజ్డ్ విధానంలో కానీ ఈ సేవలు సమాజంలోని కొన్ని వర్గాల వారికి మాత్రమే పరిమితమయినాయనేది ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇక్కడున్న శాసన సభ్యులకు ఎండకు ఎండి, వానకు తడిసి, చలికి వణికి, లైన్‌లో నిలబడి వోట్లు వేసిన వారు, ప్రజాస్వామ్యం ద్వారా ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న వారు ఎవరయితే గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారో, వారికి సరైన విధానంలో ప్రభుత్వం సేవలు ఇవ్వడానికి ఇంకా ముందుకు పోవలసిన అవసరం ఉంది. గత కార్పొరేషన్ ఎన్నికలలో బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ ప్రాంతాల లోని ధనిక వాడలలో గల వారి వోటింగ్ శాతం 13 శాతం, 25 శాతం కూడా దాటలేదు. ఈ విధమైన సేవలు అందుకుంటున్న వారికి ఈ ప్రభుత్వం మీద విశ్వాసం తగ్గింది. ప్రజాస్వామ్య విలువలను పురస్కరించుకుని, ప్రజలు ' ఈ ప్రభుత్వానికి, మా నాయకుడికి వోట్లు వేస్తే న్యాయం జరుగుతుంది' అని ఆశతో వోట్లు వేస్తున్న గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలు మరింతంగా అందించడానికి ఇంకా ముందుకు పోవాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఒక విషయం గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మల్టీపర్పస్ ఐడింటిటీ కార్డ్ డేటా మొత్తం 7 కోట్ల 60 లక్షల జనాభాది మొత్తం మొన్న కూడా అప్‌గ్రేడ్ చేశాము. ఎ.పి. ఆన్‌లైన్‌లో పెట్టబోతున్నాము. నేటివిటీ, డేట్ ఆఫ్ బర్త్, క్యాస్ట్, ఇన్‌కమ్ కూడా పెట్టాలని ఆలోచిస్తున్నాము. హైదరాబాదులోనే కాకుండా 117 మునిసిపాలిటీలలో రాబోయే మూడు నెలలలో వర్క్ ముమ్మరంగా జరుగుతుంది. అన్నీ ఇవ్వబోతున్నాము. ఈ డేటా వచ్చిన తరువాత పోర్టల్స్‌లోకి అప్‌గ్రేడ్ చేస్తున్నాము. అక్కడ ఇంటర్నెట్ యాక్సిస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టాలి. విలేజెస్‌లో కూడా అవకాశం ఉంది. మన ఎయిమ్ ఏమంటే సమాజంలో పేదలున్నారు, వారికి ఉపయోగించాలి. ఆఫీసుల చుట్టూ తిరిగే పని ఉండరాదు. చిన్న పని కావాలన్నా, ఒక సర్టిఫికేట్ కావాలన్నా రు. 500 అడుగుతారు. ఎన్నో సమస్యలుంటాయి. అందుకనే ఎగ్జామిన్ చేస్తున్నాము. కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో కమిటీ పెట్టి, ప్రొసీజర్స్ సింప్లిఫై చెయ్యడం, అనవసరమైన ఇన్‌స్పెక్షన్స్ క్యాన్సిల్ చేసి త్వరగా ట్రాన్సాక్షన్ చెయ్యడానికి ఉంటుంది. ఫైనల్‌గా అన్ని సర్వీసుల సమాచారం ఇంటర్‌నెట్‌లో పెట్టి, గ్రామీణ ప్రాంతాలలో అవసరమయితే, సి.ఎం.ఇ.పైకి ఎక్కువగా సబ్సిడీ ఇచ్చి, వారి ద్వారా ఇంటర్‌నెట్ పెట్టించి, యాక్సెస్ పెట్టి, పాప్యులరైజ్ అయ్యే వరకూ సబ్సిడీ ఇస్తాము. అనేక కార్యక్రమాలు ఆలోచిస్తున్నాము. అందరూ ఒప్పుకుంటే, దీని మీద నాలుగయిదు గంటలు డిస్కస్ చేస్తే బాగుంటుంది. నాకు చాలా ఐడియాస్ ఉన్నాయి. ఈ సెషన్‌లో కానీ లేదా సమయం లేదు కనుక మరొక సెషన్‌లో కానీ రెండు, మూడు గంటలు డిస్కస్ చేస్తే క్లారిటీ వస్తుంది. కొన్ని తెలియనివి ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల గురించి మీకు ఐడియాస్ ఉంటాయి. ఆ ఆలోచనలు ఇస్తే, ఇంకా ఇంప్రూవ్ చేస్తాము. అవసరమయితే ఇంకా వివరంగా మాట్లాడదాము. గౌరవ సభ్యులు చెప్పే ఆలోచనలు రూపకల్పన చెయ్యడానికి చూస్తాము. కార్యక్రమాలు పెట్టాము. ఆ ప్రకారం ముందుకు పోతున్నాము.

(ఇంటరప్షన్స్)

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ జి. రామకృష్ణా రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు విషయాలు చెప్పారు. వారు వెళ్లిపోయారు. సభ ఆర్డర్‌లో లేదు.

ఛైర్మన్ః మంత్రిగారు ఉన్నారు. చెప్పండి.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డిః ఒక విషయం మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన సభ్యులు మాట్లాడేది వినరు అనే మాట అర్థం అవుతోంది. సభను ఆర్డర్‌లో పెట్టాలి. రామేశ్వరం పోయినా శనేశ్వరం తప్పదన్నట్లు ఎట్లాగూ అధికారులు మేము చెప్పేది వినరు. కనీసం సభలో అయినా విని, సమస్యలు పరిష్కారం చేసుకుందామనుకుంటే, ఇక్కడ వీరు లేస్తే, అక్కడ వారు, అక్కడ వారు లేస్తే ఇక్కడ వీరు ఇదే పంచాయతీ. కనీసం శాసన సభ్యులన్నా, శాసన సభ అన్నా గౌరవం లేని పరిస్థితి ఉంది. మేము అడిగేదానికి చెప్పవలసిన మంత్రిగారు ముచ్చట పెడుతున్నారు. ఇదేం పద్ధతి? వినవలసిన ప్రతిపక్ష నాయకులు వారొక లొల్లిలో ఉన్నారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

ఈ పద్ధతిలో 'స్మార్ట్' ఉంటే, సామాన్యుల విషయాలు ఎట్లా ఉన్నాయి, గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు ఎట్లా ఉన్నాయి అనేది ఏ రకంగా తెలుస్తుంది? ఆ పరిస్థితుల గురించి చెప్పడానికి ఇది సమయం కాదు కానీ మనం స్మార్ట్ గవర్నమెంట్ గురించి మాట్లాడుతున్నాము. గ్రామీణ ప్రాంతాలలో ఎట్లా ఉంది అనేది ప్రభుత్వ దృష్టికి తెచ్చే బాధ్యత మా మీద ఉంది.

ను.1.40

శాసనసభను, శాసనసభ్యులను, ప్రభుత్వ విధానాలను దిగజారుస్తున్న కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. జన్మభూమి గ్రామ సభలకు మనం పోతున్నాం . మంత్రులు వెళ్లుతున్నారు. కలెక్టర్లు కూడ జన్మభూమి గ్రామ సభలకు వెళ్లుతున్నారు. మొన్నటి 16 వ విడత జన్మభూమి సందర్భంగా నా నియోజకవర్గంలోని కనుకుల గ్రామానికి మా జిల్లా మంత్రి దామోదర్‌రెడ్డిగారు వచ్చారు. ఆ గ్రామంలో మంచి నీటి సౌకర్యం లేక చాల ఇబ్బంది పడుతున్నాం అని ప్రజలు మంత్రిగారికి విజ్ఞప్తి చేసుకొంటే, తప్పకుండా ఆ సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. రెండు రోజుల తరువాత అదే మండలంలో ఇంకొక గ్రామానికి కలెక్టరు జన్మభూమి గ్రామసభకు వస్తే, అక్కడ ఉన్న సర్పంచ్, ప్రజలు తమ గ్రామానికి చెందిన ప్రధాన రోడ్డు మీద కల్వర్టు లేక చాల ఇబ్బంది పడుతున్నాం, కాబట్టి ఒక కల్వర్టు కావాలని కోరారు. ఈ రెండు ప్రామిస్‌ల్లో ఏ ప్రామిస్ నెరవేరిదంటే, కలెక్టరు ఇచ్చిన హామి ప్రకారం శాంక్షన్ అయింది. మంత్రిగారు ఇచ్చిన హామి అమలుకు నోచుకోలేదు. అంటే మంత్రులు, కలెక్టర్ల విధులు, అధికారంలో తేడా వల్ల ఇది జగింది. ఇది ప్రజాస్వామిక దేశం. ప్రజలచేత ఎన్నుకోబడి, ప్రజల కోసం పాడుపడుతున్న మన యొక్క హామిలు తప్పకుండా నెరవేరి తీరవలసందే. కాని మన దగ్గర డబ్బులు లేవు. మనం హామి ఇస్తే డబ్బులు ఎక్కడ నుండి తేవాలని కలెక్టర్లు అంటున్నారు. కలెక్టర్లు ఇస్తున్న హామిలు నెరవేరుతున్నాయంటే, వారికి శాంక్షన్ ఇచ్చే అధికారం ఉంది, డబ్బులు ఉన్నాయి. ఈ విధంగా అధికారమంతా కొంత మంది చేతుల్లో బందీ అయ్యే ప్రమాదం ఏర్పడింది.

రెండవది, నా నియోజకవర్గంలో ఓ కోర్టు భవనాన్ని ప్రారంభించారు. అక్కడ ఉన్న అడ్వకేట్లు అంతా వచ్చి, కోర్టు భవన ప్రారంభోత్సవానికి మీరు రావాలని చెప్పి, కార్డు ఇచ్చారు. ఆ కార్డులో నా పేరు లేకపోవడం చూసి, నా పేరు కూడ లేదు నేను ఎలా రావాలంటే, పొలిటిషియన్స్‌ను ఇందులో ఇన్‌వాల్వ్ చేయడం లేదని చెప్పారు. ఎం .ఎల్.ఏ. అంటే లెజిస్లేటరా లేక పొలిటిషియనా? మనం ఇక్కడ కూర్చుని, ప్రజల అవసరాలకు సంబంధించి శాసనాలు తయారుచేసి, చట్టాల్ని రూపొందించే వ్యక్తులమా, లేక రాజకీయ నాయకులమా అనే విషయాన్ని స్పష్టం చేయవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. శాసనాలను రూపకల్పన చేసే శాసనసభ్యులను పొలిటిషియన్స్‌గా చిత్రీకరించే విధానాన్ని అడ్డుకోవలసిన అవసరం ఉంది. అధికార్లు బాధ్యతాయుతంగా పనిచేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది.

శాసనసభ్యులుగా అధికారులకు లేఖలు వ్రాస్తున్నాం . కాని వాటికి రిప్లయ్స్ రావడం లేదు. ఇక్కడ కూర్చొన్న శాసనసభ్యులు 20, 25 సంవత్సరాలుగా ఎం .ఎల్.ఏ.లుగా ఉన్నవాళ్లు కూడ ఉన్నారు. నేను అయితే ఎం .ఎల్.ఏ. అయి మూడు సంవత్సరాలైంది. ఈ మూడు సంవత్సరాల్లో నేను ఎన్నోసార్లు కలెక్టరుకు, అధికారులకు లేఖలు వ్రాస్తే, ఏ ఒక్క దానికి రిప్లయ్ రాలేదు. ముఖ్యమంత్రికి, మంత్రులకు వ్రాస్తే 'మీ దరఖాస్తును పరిశీలన కొరకు పలానా శాఖకు పంపిస్తున్నాము '' అంటూ రిప్లయ్ ఇస్తున్నారు కాని, అధికారులకు వ్రాసిన వాటికి మాత్రం కనీసం జవాబు రావడం లేదు. మరి ఇది ఏ రకమైన స్మార్ట్ గవర్నమెంట్ అని ప్రశ్నిస్తున్నాను. బాధ్యతాయుతమైన పద్ధతిలో పనిచేయవలసిన అధికార యంత్రాంగాన్ని పని చేయించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

గ్రామీణ ప్రజా సమస్యల గురించి చర్చించి, పరిష్కరించుకోవడానికి అవకాశం ఉన్న వేదిక మండల పరిషత్‌లు. అటువంటి మండల ప్రజా పరిషత్ సమావేశాలకు ఎం .ఎల్.ఏ.లు, గౌరవ సభ్యులు పోయి కూర్చొంటే, ఎం.డి.ఓ., ఎం.ఆర్.ఓ.లు తప్ప ఇంకొక శాఖకు చెందిన అధికారులెవరూ ఏ మాత్రం సమావేశాలకు రావడం లేదు. ఎన్నోసార్లు చెప్పి చూశాను, దేనికి కూడ అటెండ్ కాలేదు. మూడు సంవత్సరాల నుండి ఉత్తరాలు వ్రాస్తున్నాను, అయ్యా, మండల పరిషత్ సమావేశాలు జరుగుతున్నాయి, కాబట్టి వివిధ శాఖల అధికారులు వస్తే, అక్కడ ఉన్న సమస్యల పరిష్కారం కొరకు చర్చిద్దాం, చర్యలు తీసుకొందాం, ప్రజా సమస్యల పరిష్కారానికి అదే వేదిక అవుతుందని చెపితే ఎవరూ రావడం లేదు. మరి ప్రభుత్వానికి జవాబుదారీ తనం ఎలా వస్తుంది ఈ

విధంగా అయితే. ప్రజలకు ఏ విధంగా మనం జవాబుదారీగా ఉంటాం ? నా నియోజకవర్గంలో ఈ మధ్యనే కొత్తగా 57 వ మండలంగా ఎలిగేడు మండలం ఏర్పడింది. అక్కడ ఎన్నికలు జరగలేదు. అక్కడ ఎన్నికైన సర్పంచులు ఉన్నారు, వారితోనూ, అధికారులతోనూ రెవ్యూ మీటింగ్ పెట్టి ఫలానా టైమ్‌కు రమ్మనమని నేను చెప్పాను. నేను ఆ టైమ్‌కల్లా అక్కడికి వెళ్లితే, ప్రక్క గ్రామంలో ఎక్కడో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి కలెక్టరు వస్తున్నదని చెప్పి, అధికారులంతా పరుగెత్తుకొనిపోయారు. ఇదేమి విచిత్రం ? ఒక కలెక్టరు వస్తే, పక్కన ఉన్న మండలానికి చెందిన అధికారులంతా అక్కడ హాజరై, ఆమె కనుసన్నల్లో మెలగవలసిన అవసరం ఏముంది? మనం ఎక్కడయితే ప్రజల అవసరాలకు సంబంధించి రెవ్యూలు జరుపుతున్నామో, ఎక్కడయితే రెవ్యూ మీటింగులు అవసరం ఉందో, అక్కడకు ఎవరూ రారు. కలెక్టరు సమావేశం పెడితే మాత్రం ఆబాలగోపాలం వచ్చి కూర్చొంటారు. అదే ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుల సమావేశాలకు అధికారులు రావడం లేదు. ఎవరైనా వస్తున్నారని చెపుకుంటే అది ఆత్మహత్యా సదృశ్యమే తప్ప మరొకటి కాదు. ఇలాంటి పరిస్థితులను సరిదిద్దవలసిన అవసరం ఉంది. విమర్శల ద్వారా పరిష్కారమవుతుంది అనుకొంటే తప్పు. ఉదాహరణకు చెపుతాను. మేము ఇద్దరు పార్లమెంట్ సభ్యుల నుండి 200 కు పెరిగి, ఈనాడు ఈ దేశంలో పరిపాలన చేస్తున్నాం . మీరందరూ అధికారంలోకి రావడానికి ఈ సభలో లొల్లి పెట్టుకుంటున్నారు. అధికారాన్ని నిలుపుకోవడానికి , అధికారంలోకి రావడానికి పంచాయితీ పెట్టుకొంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన ఈ అసెంబ్లీని దుర్వినియోగపరచడం సరైంది కాదు. ఇక్కడి నుండే మార్పు రావలసిన అవసరం ఉంది. ప్రజా సమస్యల పరిష్కారానికే ఈ శాసనసభను ఉపయోగించుకొంటూ ముందుకు పోవాలి కాని ఆ విధంగా ఇక్కడ జరగడం లేదు. దాని వల్ల ప్రజాస్వామ్యం మీద ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతున్నది. రాజకీయ ప్రయోజనాల కొరకు ఈ సభను వాడుకోవడం సరైంది కాదు. అనేక ప్రజా సమస్యలున్నాయి. పరిపాలనలో అనేక లోపాలున్నాయి. ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్. క్యాడర్‌ల్లోని కొంత మంది అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారు, వారిని ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా సి.బి.ఐ. కోరుతున్న విషయంలో ప్రభుత్వ విధానం పట్ల ప్రజల్లో ఒక అపనమ్మకం ఏర్పడుతున్నది. పారదర్శకత పేరుతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నది. సరైనటువంటి, నైతికమైనటువంటి, బాధ్యతాయుతమైనటువంటి, పారదర్శకమైనటువంటి పరిపాలనను ఇవ్వాలనే దృ కృథంలో ఈ ప్రభుత్వం ఉంది. దాని కొరకు ఇంకా మంచి ప్రయత్నం చేసి ముందుకు పోవాలని అనుకొంటున్నది. ఈ రోజున అధికార వికేంద్రీకరణ పేరుతో తాలుకాల నుండి, సమితులకు, సమితుల నుండి మండలాలకు వచ్చాం . మండలాల్ని ఎందుకు చేశామంటే, ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉండాలని, ప్రజలకు అనువైన పద్దతుల్లో ప్రభుత్వం ఉండాలని. కాని ఆ ఆశయం ఈనాడు నెరవేరడం లేదు. ఇన్‌కమ్ సర్టిఫికేటు కొరకు కాని, పహాణి నకలు కొరకు కాని మండల ఆఫీసుకు వెళ్లితే, 15 రోజుల తరువాత సంప్రదించమని నోటీసు బోర్డులో వ్రాస్తున్నారు. ఏ యే సర్టిఫికేటుకు ఎన్నేసి రోజులు పడుతుందో తెలిపే నోటీసు బోర్డులు ఇప్పటికీ ఎం.ఆర్.ఓ. ఆఫీసుల్లో కొనసాగుతూనే ఉన్నాయి. మరి ఏ రకంగా మనం అధికార వికేంద్రీకరణ చేయగల్గుతున్నాం ? అధికార వికేంద్రీకరణ అనే దానిని ఈనాడు నిర్వచించవలసిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, సమర్థవంతంగా పరిపాలిస్తూ, ప్రజా సౌకర్యాలను మరింత అందుబాటులోకి తీసుకొని రావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరుతున్నాను.

కొన్ని విషయాలను శాంపుల్‌గా మీ దృష్టికి తీసుకొని రావడం జరుగుతున్నది. గవర్నమెంట్ పనిచేయాలి. పనిచేసే దాంట్లో ఉన్న లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసిన అవసరం ఉంది . తీసుకొని వస్తే , వాటిని సవరించుకోవలసిన అవసరం ఉంది. ఏ అధికారికి ఫోన్ చేసినా, కలెక్టర్ కాన్ఫరెన్స్ అంటున్నారు, టెలి కాన్ఫరెన్స్ అంటున్నారు, వీడియో కాన్ఫరెన్స్ అంటున్నారు. ఎం.ఎల్.ఏ. ఎక్కడకుపోయినా అక్కడ అధికారులు అందుబాటులో ఉండటం లేదు. అసలు కాన్ఫరెన్స్‌లు ఉన్నాయా అనే అనుమానం కల్గుతుంది. కాన్ఫరెన్స్ ల పేరుతో తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారా అనే అనుమానం కూడ కల్గుతున్నది.

మ. 1.50

సెలలో ఏ తేదీన కలెక్టర్ల కాన్ఫరెన్స్ కానీ, మంత్రుల కాన్ఫరెన్స్ కానీ, సెక్రటరీల కాన్ఫరెన్స్ కానీ వుంటాయో ఆ తేదీలు చెబితే అప్పుడు వారి జోలికి పోకుండా మిగతా తేదీలలో ఆ అధికారుల దగ్గరకు వెళ్లి ప్రజల యొక్క సమస్యలను పరిష్కారం చేసుకునే అవకాశాలు వుంటాయి. కాన్ఫరెన్స్‌లు జరుగుతున్నాయా, లేదా అనేది మాకు అర్థం కావడం లేదు. కానీ ఎప్పుడు ఫోన్ చేసినా కాన్ఫరెన్స్‌ల పేరు తోటి ఎవ్వరు దొరకడం లేదు. కాన్ఫరెన్స్‌లు చేసుకోవాలి. దానిని మేము కాదనడం లేదు. ప్రజలకు అందుబాటులో వుండే పరిస్థితి లేదు కాబట్టి దయచేసి ఈ కాన్ఫరెన్స్‌లు ఏ తేదీలలో జరుగుతాయో ప్రభుత్వం ఎనౌన్స్ చేస్తే మిగతా తేదీలలో అధికారులు కాన్ఫరెన్స్ పేరు చెబితే వారిని నిలదీసే దానికి అవకాశం కలుగుతుంది కాబట్టి ఆ విషయాన్ని స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను. అనేక రకాలుగా ప్రభుత్వం మంచి కార్యక్రమాలతో ముందుకు పోతున్నది. ఇంకా సమర్థవంతంగా పని చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, 'ఇ- సేవ' మరియు 'స్మార్ట్' గవర్నెన్స్ సేవలను మేము స్వాగతిస్తాము. కాదనే ప్రశ్నే లేదు. ఇప్పుడే మిత్రుడు చెప్పారు కాబట్టి నేను ఎక్కువగా పోను. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఏ రోజైనా మీ దగ్గరకు వస్తే మీరు కాన్ఫరెన్స్‌లో వుంటారు. క్రింది అధికారులు కాన్ఫరెన్స్‌లో వుంటారు. మరి మీరు ఏ సేవ చేశారనే విషయాలు కనీసం ప్రజా ప్రతినిధులకు చెబితే రివ్యూ చేసుకోడానికి పనికి వస్తుంది. అలా రివ్యూ చేయకుండా మరల క్రొత్తవి చెబుతున్నారు. అది ఎలా గుడ్ గవర్నెన్స్ అవుతుందో మీరే అర్థం చేసుకోండి. సోమవారం నుంచి శుక్రవారం వరకు దొరకకుండా వుండే గవర్నెన్స్ తప్ప గుడ్ గవర్నెన్స్ కాదు. మీరు కనీసం అధికారికి సమయం ఇవ్వండి. మీరు సమయం తీసుకోండి. దానితో ఉపయోగం జరుగుతుంది.

ఇక పోతే విద్యుత్ బిల్లులు అలాగే అనేక రకాలైన పేమెంట్స్ అన్నీ 'ఇ-సేవ' ద్వారా కానీ ఇంకా ఏ సేవ ద్వారా కానీ తీసుకున్నా మాకు ఏలాంటి అభ్యంతరం లేదు. సైబర్ అఫెన్సెస్ పెరుగుతున్న విషయం ఎవ్వరు కాదనలేరు. వీటిని ఎలా అరికడతారో ఆలోచించండి? తొందర తొందరగా పనులవుతూ ప్రజలకు సౌలభ్యంగా వుంటున్నదని అంటున్నారు. దానికి ఒప్పుకుంటున్నాము. మీకు దండలు కూడా వేస్తాము. కానీ ఒక విషయం అర్థం చేసుకోండి. మన దగ్గర వున్న పరిస్థితి ఏమిటంటే శాఖా కార్యదర్శులపైన, కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్‌కు సంబంధించి మన సచివాలయం లోపల వున్న 36 ఫైల్స్‌లో 5 మాత్రమే ఇప్పటి వరకు పరిష్కారం చేశారు. ఎసిబి కేసులకు సంబంధించి 1345 వస్తే అందులో 42 మాత్రమే పరిష్కారమయ్యాయి. ఇప్పటి వరకు సెక్రటేరియట్‌లో వున్న పెండింగ్ ఫైల్స్ సుమారుగా 97,086 వరకు వున్నాయి. నా దగ్గర వున్న లెక్కలు తప్పు అయితే మీరే చెప్పండి. 97,086లో 10,000 ఫైల్స్ మాత్రమే పరిష్కారమయ్యాయి. అలాగే ముఖ్యమంత్రిగారు 1,009 ప్రకటనలు చేస్తే అందులో 370 మాత్రమే అమలు అయ్యాయనేది నా దగ్గర వున్న లెక్కలు. ఈ గుడ్ గవర్నెన్స్‌లో ఇవన్నీ పరిష్కారం కాకపోవడానికి ఆ ఫైల్స్ దొరకకపోవడమేనా కారణం? చిత్తశుద్ధి వుండాలి. మనసు వుంటే మార్గం వుంటుంది. మీరు వాళ్లతో ఎగ్జిక్యూట్ చేయించే దగ్గర తగిన విధంగా వ్యవహరించడం లేదు. దానితో ఇదంతా జరుగుతున్నది. మీరు తెచ్చేవన్నీ ఇ-సేవ ద్వారా అయినా ఏ సేవ ద్వారా అయిన తీసుకురండి. కానీ కొంత మంది కడుపు సేవకు ఉపయోగపడకుండా పేద ప్రజలకు ఉపయోగపడేటట్లు చూడండి. ఆన్‌లైన్‌లో పెడతామని అంటున్నారు. మండల్ హెడ్ క్వార్టర్స్‌లో కరెంటు మూడు గంటలు కూడా రాని చోట మీరు ఏ రకంగా తీసుకుంటారు?

(అంతరాయం)

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:- కడుపు సేవ ఏమిటి? ఏమి మాట్లాడుతున్నారో అర్థ అవుతున్నదా?

శ్రీ నోముల నర్సింహయ్య:- జనార్థనరెడ్డిగారు మీరు ఎందుకు తొందర పడతారు? మన కడుపు సేవకు అంటకుండా చూసుకోండి. పవర్ సప్లయ్ లేకుండా ఈ సైబర్ విధానం అంతా నడిచిపోతుందా? సైబర్ సిటీ అవుతుందా? అందుకని నేను అడిగేది మొట్టమొదటి దానికి ఎంత పవర్ కన్జంప్షన్ కావాలి? ఏ రకంగా పవర్ సప్లయ్ చేస్తే ఈ సేవలన్నిటిని ప్రజలు వాడుకోగలుగుతారనేది చూడండి. మీరు ఎంత తప్పు చేస్తున్నారో తెలియడం లేదు. అసలు పనికి రానివి చేస్తున్నారని అనడానికి నేను సిద్ధంగా లేను. మీరు చేసే దానిలో ప్రజలకు ఉపయోగపడాలంటే ప్రెయారిటీ నిర్ణయించి వారికి ఉపయోగానికి వచ్చేటట్లు చూడాలని అంటున్నాను. దానికి అరుపులు, పెడబొబ్బలు ఎందుకు మిత్రమా? గవర్నెన్స్‌లో మేము కూడా ఒక భాగమే. అన్ని విషయాలను ఆలోచించవలసిన బాధ్యత మన మీద వున్నది. ఇది మరచిపోయి ఏదిబడితే అది మాట్లాడవలసిన అవసరం, బురద జల్లుకోవలసిన అవసరం లేదు. ఇప్పుడు పరిస్థితి ఈ రకంగా వుంటే ఏదో గుడ్ గవర్నెన్స్ పెడితే వస్తుందనుకోవడం తప్పు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును మొత్తం కంప్యూటరైజ్ చేశారు. ఇక ఒక్క పైసా కూడా ఎవ్వరు తినరని అన్నారు. తీరా అక్కడకు పోయి చూస్తే అది కంప్యూటరైజ్ అయిన మాట నిజమే. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ కావాలన్నా మేస్తున్నారు. మేయకుండా వాడు సర్టిఫికేట్ ఇవ్వడం లేదు. రిజిస్ట్రేషన్ దగ్గర ఇవ్వడం లేదు. అది తప్పు కాదా? సులభమైన పరిపాలనే కానీ మేత దగ్గర మాత్రం ఆపు చేయలేము. అందుకని అటు వైపు నుంచి కూడా ఏ రకంగా మంచిగా చేయాలనేది కలెక్టివ్‌గా ఆలోచిద్దాము. ఖచ్చితంగా ప్రజలకు ఏ రకంగా ఉపయోగపడుతున్నది చూద్దామని, దాని దగ్గర మాత్రం మీరు ఈ సలహాల, సూచనలను తీసుకోవడానికి సిద్ధంగా లేరు. ఎలా అరికడతారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, మైసూరారెడ్డిగారు వృద్ధాప్యపు పింఛను నాలుగు నెలలకో, 5 నెలలకో లేదా 6 నెలలకో ఒకసారి ఇస్తున్నారని చెప్పారు. దాని పైన ఒక మెమోను 2002వ సంవత్సరంలో ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ప్రతి నెల మొదటి వారంలో ఆ గ్రామంలోనే జన్మభూమి కార్యక్రమానికి సంబంధం లేకుండా నెల,నెలా డిస్ట్రిబ్యూట్ చేసే కార్యక్రమానికి ఉత్తర్వులు ఇచ్చాము. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా జరగకపోతే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా వారికి పే చేసే ఏర్పాటు చేస్తాము. గుడ్ గవర్నెన్స్‌లో 'ఇ-సేవ' కావచ్చు, స్మార్ట్ సేవ కావచ్చు. వీటన్నిటిని వెల్‌కం చేస్తూ రామకృష్ణారెడ్డిగారు మరియు నోముల నర్శింహయ్యగారు మాట్లాడారు. ఇంకా ఇంప్రూవ్ చేయడానికి సూచనలు కూడా ఇచ్చారు. కంప్యూటర్ ఎయిడెడ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ' కార్డ్' గురించి కూడా చెప్పారు. అది మనం ఇంట్రడ్యూస్ చేశాము. ఎం.ఆర్.ఒ. ఆఫీసులో మల్టీ పర్పస్ హౌస్ హోల్డ్ సర్వీసెస్‌కు డేటా అంతా కంప్యూటరైజ్ చేసినా ఆ సర్టిఫికేట్స్ ఇవ్వడంలో కానీ, లేదా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో కానీ జరిగే అవకతవకలను పూర్తిగా అరికట్టలేకపోయామనే విషయాన్ని కూడా వారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఎలాంటి అవకతవకలు లేకుండా దానిని ఇంకా పకడ్బంధీగా చేయడానికి ఎలాంటి మార్గాలు అవలంభించవలయుననే విషయాన్ని కూడా చెప్పారు. మనం ఎం.ఆర్.ఓ. ఆఫీసులకు కానీ, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెర్ దగ్గరకు కానీ పోకుండానే ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఆన్‌లైన్‌లో పెట్టి ఆ ట్రాన్జాక్షన్ చేసుకునే విధంగా ప్రభుత్వం వచ్చే మూడు, నాలుగు నెలల్లో వీలు కల్పిస్తున్నది. ముఖ్యమంత్రిగారు కూడా పదే, పదే చెప్పినది " inter-face of people with Government Departments has to be reduced. ' మనం అక్కడకు వెడితే వాళ్లు ఆ విధంగా చేసే దానికి అవకాశం వున్నది కాబట్టి అక్కడకు వెళ్లే ప్రసక్తే లేకుండా చేసే ప్రక్రియలో భాగమే ఈ స్మార్ట్ గవర్నెన్స్. దీని విషయంలో మైసూరారెడ్డిగారు ఒక విషయం రెయిజ్ చేశారు. ఈ ఫైలింగ్ అంతా అక్కడ నొక్కి వేస్తేనే రిజల్ట్ వస్తుందని అన్నారు. అలా లేదు. కలెక్టర్ నుంచి సెక్రటేరియట్‌కు వచ్చినప్పుడు అక్కడ మరల క్రింది నుంచి పైకి వెళ్లే విధానం గాకుండా ఒక డిప్యూటి సెక్రటరి క్యాడర్ నుంచి అక్కడకు వచ్చింది కాబట్టి జాయింట్ సెక్రటరీ లేదా సెక్రటరీ , ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ విధంగా లెవల్ జంప్స్ పెట్టుకుని అల్టిమేట్‌గా ఆర్డర్స్ ఇవ్వవలసిన అధికారులు ఇవ్వాలి. అది డిలే గాకుండా ఎక్కడ ఫైల్ పెండింగ్‌లో వున్నదనే విషయం తెలుసుకునే విధంగా ఒక ఎకౌంటబులిటీతో జరిగే విధానాన్ని నవంబర్ మొదటి తారీఖున ఎలాట్ చేశాము. సెక్రటేరియట్‌లో టోటల్‌గా కంప్యూటరైజేషన్ రావడానికి ఇంకా మూడు లేదా నాలుగు నెలలు పడుతుంది. తరువాత డిస్ట్రిక్ట్స్‌లో రాబోతున్నది. దీని విషయంలో ఏదో తప్పు జరిగిందని లేదా జరగడం లేదని మాట్లాడడం మంచిది కాదు. ఎందుకంటే this is first of its kind in the country. మొట్టమొదటిసారి మనం పెట్టాము. మనలనుచూసి ఇప్పుడు జమ్మూ, కాశ్మీరు వాళ్లు

ఈ టెక్నాలజీని ఇవ్వమని అడిగారు. దాని గురించి రివ్యూ జరుగుతూ వున్నది. అదే విధంగా తమిళనాడు కూడా కావాలని అడుగుతున్నది. రెండున్నర సంవత్సరాలు ఒక తపస్సు మాదిరి చేయడం వలన వచ్చింది. అదే విధంగా మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ట్రయినింగ్ గురించి రూ. 1500లు బైట అవుతూ వుంటే ఇక్కడ రూ.4,000లు ఖర్చు పెడుతున్నారని అన్నారు. వాస్తవానికి రూ.1050 లు ట్రయినింగ్‌కు ఖర్చు పెడుతున్నాము.12 రోజులు ట్రయినింగ్ ఇస్తున్నాము. రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు గుర్తింపు ఇవ్వడం లేదని, అదే విధంగా కోర్టుకు సంబంధించిన బిల్డింగ్ ఓపనింగ్‌లో శాసన సభ్యుడి పేరు ఇవ్వకుండా, రాజకీయనాయకుడు అంటరాని వాడని, ఆయనను వేయకూడదని, సభలో వుండే శాసన సభ్యుడికి గౌరవం ఇవ్వని విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. దీనిని కూడా నేను నోట్ చేసుకున్నాను. తప్పకుండా నియోజక వర్గంలో జరిగే ఫంక్షన్స్‌లో శాసన సభ్యుడిని విస్మరించడం సబబు కాదనేది నా అభిప్రాయం. దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ఎగ్జామిన్ చేయిస్తాను. ఆ విధంగా జుడీషియరీకి సంబంధించిన విషయం కూడా చెప్పారు. లా మినిష్టర్‌గారితో, అదే విధంగా లా సెక్రటరీ గారితో మాట్లాడి ప్రభుత్వంలో ఇలాంటివి పునరావృత్తం గాకుండా చూడవలసిన పరిస్థితిని మీ యాంబిషన్‌లో తెలియపరుస్తాను.

మ. 2.00

వీడియో కాన్ఫరెన్సుల వల్ల జవాబుదారీతనం లేకుండా పోతోందని, అధికారులు సీట్లలో లేకుండా పోతున్నారని చెప్పారు. నిర్ణీత తేదీలలో వీడియో కాన్ఫరెన్స్‌లు పెడితే, ఆ సాకుతో ఆఫీసర్లు ఎక్కడికి పోతున్నారో తెలియని పరిస్థితి వుందని రామకృష్ణారెడ్డిగారు చెప్పారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో, యంఆర్‌వో ఆఫీసులో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో వుండాలని ప్రభుత్వం ఆదేశాలు యిచ్చిన విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను. సోమవారాల్లో కలెక్టర్ వచ్చినా, ఛీఫ్ సెక్రటరీ వచ్చినా వారు ఆఫీసు నుండి కదలడానికి వీలులేదు. ప్రజల విజ్ఞప్తులను స్వీకరించవలసిందిగా అధికారులకు చెప్పిన విషయం గుర్తు చేస్తున్నాను. అధికారులు మండేస్ ఎవైలబుల్‌గా వుంటున్నారు. దీనికి భిన్నంగా వున్నచోట్ల స్పెసిఫిక్‌గా నా దృష్టికి తీసుకువస్తే చేస్తాము. ఆర్‌డబ్ల్యుయస్ స్కీమ్ గురించి కూడా చెప్పారు. మంత్రిగారి హామీ నెరవేరలేదని, కలెక్టర్ గారి హామీ నెరవేరిందని చెప్పారు. ఈ విషయం నేను కనుక్కుంటాను. కలెక్టర్ మంజూరు చేసిన చోట పాపులేషన్ ఎంత వుందో, అక్కడ ఎంత వుందో , అక్కడ, యిక్కడ ఎవైలబిలిటీ ఆఫ్ వాటర్ ఎంతో చూస్తాము. ప్రజా ప్రతినిధులకు వుండే గౌరవం వారికి వుంటుంది. వీరి విషయంలో ఖచ్చితంగా ప్రొటొకాల్ పాటించవలసిందే. ఎంఎల్‌ఏ రెవ్యూ మీటింగ్ పెట్టినప్పుడు అధికారులు అక్కడికి రావాలి. సంబంధం లేని మండలాలకు అధికారులు పోయిన విషయం నేను నోట్ చేసుకున్నాను. అందరి అభిప్రాయం ఈ రోజు ప్రజలకు యిబ్బంది కలుగకుండా వుండాలనేది. అందుకు విరుద్ధంగా ప్రజలను ఎక్స్‌ప్లాయిట్ చేసే విధంగా, వారికి సమాచారం తెలియని విధంగా చేసే విధానం దుర్విధానం అవుతుంది.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి(వాయల్పాడు): బిల్‌గేట్స్ వచ్చినప్పుడు వేసిన యిన్విటేషన్‌లో ఐటి మంత్రిగారి పేరు లేదు. ప్రొటొకాల్ గురించి ఏమి మాట్లాడతారు?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, We should not be too greedy. ప్రొటొకాల్ ఉల్లంఘనకు సంబంధించి ప్రతి జిల్లాలో జరుగుతూ వుంటాయి. సామాన్యప్రజలను గురించి, వారు పడే యిబ్బందులను గురించి, వాటిని ఏమేరకు తీర్చగలమనే దానిని గురించి ఆలోచించవలసి వుంటుంది. ప్రజాస్వామ్యంలో అడ్మినిస్ట్రేషన్ సాకుతో అనేక కంబర్‌సం రూల్స్ పెట్టడం, వారికి అనుకూలంగా, వారికి యిష్టం వచ్చినట్లు రూల్స్ తెచ్చి బెదిరించడం , లైసెన్స్ రాజ్, యిన్‌స్పెక్షన్ రాజ్ లేకుండా చేయడం, మంచి పరిపాలన యివ్వడం కోసం చేస్తున్నాము. కంప్యూటర్ పెట్టినంతమాత్రాన తగ్గుతే వోవర్‌నైట్ కొని పెట్టవచ్చు. మన సిస్టం మనం మార్చుకొని యింప్రూవ్ చేసుకోవాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ చేసుకోవాలి. ఆ దిశలో ముందుకుపోవడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ ఏషియాకే హైటెక్‌గా మారిపోతోందని అన్నారు. అదేదో ఆర్టికల్‌ను కోట్ చేస్తూ వారు చెప్పారు. ఈ ఆర్టికల్స్ ఎక్కడెక్కడ ఎలా వస్తాయో అందరికీ తెలుసు. మనం ఎంతో కష్టపడి రాయించుకున్న ఆర్టికల్స్‌ను నమ్మి అవి అసెంబ్లీలో కోట్ చేయడం సబబు కాదు. ఒక విషయం గమనించవలసిందిగా ఐటి మంత్రిగారిని కోరుతున్నాను. ఐటి మంత్రిగారూ, గడచిన ఆరు, ఏడు సంవత్సరాల్లో ఈ రాష్ట్రం హైటెక్ క్యాపిటల్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియాగా ఎప్పుడు మారింది? మన దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఐటి ఎక్స్‌పోర్ట్‌లో మన రాష్ట్రం మూడవ స్థానం నుండి 5వ స్థానానికి దిగజారిన విషయం మీకు తెలియదా? దీన్ని రెక్టిఫై చేయడానికి ఎందుకు ప్రయత్నించరు? ఐటి ఎక్స్‌పోర్ట్ పెంచే ప్రయత్నం ఎందుకు చేయరు? అక్కడెక్కడి రిపోర్టులను గురించో కోట్ చేసే ముఖ్యమంత్రి ''ఇండియా టుడే'' సర్వేలో మన పరపతి రెండవ స్థానం నుండి 10వ స్థానానికి తగ్గినట్లుగా పేర్కొన్న విషయం ఎందుకు గమనించరు? ఎందుకు అటువంటివి కోట్ చేసి చెప్పరు? ఈనాడు జరిగిన చర్చకు యిచ్చిన జవాబును గమనిస్తే స్మార్ట్ గవర్నెన్స్ అనిపించుకోవడానికి అర్హత కలిగి వుందా? మేము స్మార్ట్ గవర్నెన్స్ గురించి నోటీసు యిచ్చాము. జవాబు '' ఇ గవర్నెన్స్'' గురించి వచ్చింది. రిటెన్‌జవాబులో నూటికి నూరు పాళ్లు '' ఇ సేవ'' '' ఇ గవర్నెన్స్'' గురించి యిచ్చారు. ఒక్క విషయం ఇప్పటికైనా గుర్తుంచుకోండి. '' ఇ సేవ'' '' ఇ గవర్నెన్స్'' వల్ల ఎంప్లాయ్‌మెంట్ తగ్గుతుంది. I am not against the technology at all. I reitereate it once again. ఏదయితే '' ఇ సేవ'' '' ఇ గవర్నెన్స్'' వల్ల ఎంప్లాయ్‌మెంట్ తగ్గుతుందో, దానికి ప్రత్యామ్నాయంగా ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేయడానికి స్మార్ట్ గవర్నెన్స్ ఏమయినా చేస్తుందా? కొత్తగా ఫ్యాక్టరీస్ వస్తున్నాయా లేక వున్న ఫ్యాక్టరీస్ మూతపడుతున్నాయా? ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్ పెరుగుతోందా? ఎగ్రికల్చర్ రంగంలో ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతోందా? సర్వీసెస్ సెక్టార్‌లో, ఇండస్ట్రీస్ సెక్టార్‌లో ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతోందా? ఇవన్నీ ఎందుకు గమనించరు? '' ఇ గవర్నెన్స్'' ''స్మార్ట్ గవర్నెన్స్''కాదు, ఇది 'అ,ఆ'ల గవర్నమెంట్. 'అ' అంటే అవినీతి, అసమర్థత, అనైతికత, 'ఆ' అంటే ఆశ్రిత పక్షపాతం . ఇదీ ఈ ప్రభుత్వం తీరు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఇది ఏ కొంచెం కూడా ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కాదని మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. ఇటువంటి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నందుకు మా తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ, కూర్చుంటున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు ఐటి ఎక్స్‌పోర్ట్స్ తగ్గుదల గురించి చెప్పారు. He has asked about the place of Andhra Pradesh in Information Technology. I will give you the information.

(Interruptions)

This is not correct. We are in the second place and ahead of Bangalore. That is what I am saying.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మేము ప్రొటెస్ట్ తెలియజేసిన తరువాత మంత్రిగారు అదే అంశం లేవనెత్తితే వారు మాట్లాడిన తరువాత మరలా మాకు అవకాశం యివ్వండి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:అధ్యక్షా, చిన్న యిన్ఫర్మేషన్. Hyderabad is destination for I.T. exports. ఐటి ఎక్స్‌పోర్ట్స్ పెరుగుతున్నాయి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: హైదరాబాద్ ఐటి ఎక్స్‌పోర్ట్స్‌లో థర్డ్ ప్లేస్ నుండి ఫిఫ్త్ ప్లేస్‌కు తగ్గింది కంపేరిటివ్‌గా మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే.

శ్రీ బి . గోపాల కృష్ణారెడ్డి: మనం సెకండ్ ప్లేస్‌లో వున్నాము.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంతకంటే సత్యదూరమైన విషయం లేదు. దీనిపై సపరేట్ చర్చ పెట్టుకుందాము. బెంగుళూర్ నంబర్ వన్. మనం నంబర్ ఫైవ్‌లో వున్నాము. తమిళనాడు, మహారాష్ట్ర మనల్ని మించి ముందుకుపోయాయి. నంబర్ టులో వున్నామనేది కరెక్ట్ కాదు.

## ప్రకటన

## ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

CHAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up by Assembly tomorrow i.e., 21st November, 2002 in the evening sitting and the amendments will be received upto 5 p.m., today.

1. Andhra Pradesh Tenancy Laws Amendment Bill, 2002
2. Andhra Pradesh Charitable and Hindu Religious Institutions Endowments Bill, 2002
3. The Indian Stamps (Andhra Pradesh Amendment) Bill, 2002
4. The Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2002.
5. Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal of Disqualification (Amendment) Bill, 2002.
6. Andhra Pradesh General Sales Tax Act (Second Amendment) Bill, 2002.
7. Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2002.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

**(Then the House adjourned at 2.10 p.m., to meet again at 8.30 a.m., on 21st November, 2002)**